RNI Reg-No. 69176/96

# నేటి మనదేశమ్

తెలుగు దినపత్రిక

Published from Hyderabad and Medchal Malkajgiri

CIRCULATED THROUGHOUT TELANGANA STATE

సంపుటి :31 సంచిక : 251 హైదరాబాద్ సంపాదకులు: కె.ఎస్.రంగశాయి: బుధవారం 15-04-2026 పేజీలు : 12 వెల: 1-00

## ఇంకా అజ్ఞాతంలో కేవలం నలుగురు మావోయిస్టులు

- గణపతి, సంతోష్, రత్నాబాయి, వార్త శేఖర్
- తెలంగాణ పోలీస్ శాఖ వెల్లడి

**హైదరాబాద్, ఏప్రిల్ 14 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** తెలంగాణాకి చెందిన నలుగురు మావోయిస్టులు మాత్రమే ఇంకా అజ్ఞాతంలో ఉన్నారని రాష్ట్ర పోలీస్ శాఖ వెల్లడించింది. కేంద్ర కమిటీ సభ్యులు ముప్పాళ్ల లక్ష్మణ రావు అలియస్ గణపతి, పసునూరి అలియాస్ నరహరి అలియాస్ సంతోష్, స్టేట్ కమిటీ సభ్యులు జడే రత్నాబాయి అలియాస్ సుజాత, వార్త శేఖర్ అలియాస్ మంగు ఉన్నారని పోలీస్ శాఖ వివరించింది.సాయుధ పోరాటం విరమించి.. జనజీవన స్రవంతిలో కలవాలంటూ ఇప్పటికే మావోయిస్టులకు డీజీపీ పిలుపు ఇచ్చిన సంగతి తెలిసిందే. తెలంగాణా ప్రభుత్వ లొంగుబాటుతోపాటు పునరావాస విధానం ద్వారా లభించే ప్రయోజనాలు పొందాలను మావోయిస్టులకు పోలీస్ శాఖ విజ్ఞప్తి చేసిన విషయం మిగతా 2లో..



## దేశానికి గాంధీ, అంబేద్కర్ రెండు కళ్లు

- బలమైన దేశంగా ఎదగడానికి బాబా సాహెబ్ కృషి
- తెలంగాణలో దళితులు అభ్యున్నతికి పెద్దపీట
- దళితబిడ్డలు ఉన్నత పదవుల్లో ఉంటే ఓర్వలేకపోతున్నారు
- ప్రస్తుత డీలిమిటేషన్‌తో తెలంగాణకు తీరని అన్యాయం
- అంబేద్కర్ జయంతి వేడుకల్లో సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 14 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** దేశానికి గాంధీ, అంబేద్కర్ రెండు కళ్లలాంటి వారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.స్వాతంత్య్ర పోరాటంలో మహాత్మా గాంధీ పాత్ర ఎంత ఉందో.. దేశాభివృద్ధిలో అంబేద్కర్ పాత్ర అంతే ఉందన్నారు. లోయర్ ట్యాంక్‌బండ్‌లో నిర్వహించిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సీఎం మాట్లాడుతూ.. ఆ ఇదకదరు మహానుభావులు దేశానికి రెండు కళ్లలాంటి వారని అన్నారు. రక్తం చిందకుండా యుద్ధం గెలవచ్చని గాంధీ నిరూపించారు. బలమైన దేశంగా భారత్ ఎదగడానికి అంబేద్కర్ కృషి చేశారు. ప్రజల కలలు మిగతా 2లో..

## అంబేడ్కర్‌కు మోడీ నివాళులు

దేశ నిర్మాణాంలో అంబేడ్కర్ కృషి అపూర్వమని వెల్లడి



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 14 (ఆర్ఎన్ఎ):** డాక్టర్ భీమ్ రావ్ రాంజీ అంబేడ్కర్ 135వ జయంతి సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ నివాళులు అర్పించారు. దేశ నిర్మాణంలో అంబేడ్కర్ కృషి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. న్యాయబద్ధమైన, ప్రగతిశీల సమాజాన్ని నిర్మించేందుకు బాబాసాహెబ్ జీవితం, కృషి తరతరాలకు స్ఫూర్తినిస్తున్నాయని ప్రశంసించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. 'డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు. దేశ నిర్మాణ దిశగా ఆయన చేసిన కృషి ఎంతో స్ఫూర్తిదాయకం. ఒక న్యాయబద్ధమైన, ప్రగతిశీల సమాజాన్ని నిర్మించేందుకు ఆయన జీవితం, కృషి తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉన్నాయి' అని ట్వీట్ చేశారు.మరోవైపు అంబేడ్కర్ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా పలువురు ప్రముఖులు నివాళులు అర్పించారు. ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్, తెలంగాణ సిఎం రేవంత్,మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సహా వివిధ రాష్ట్రా ప్రముఖ నేతలు నివాళులు అర్పించారు. దేశం కోసం ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. అలాగే అంబేడ్కర్ వాదులు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆయణ్ని గుర్తు చేసుకుంటున్నారు.

## సమ్మె యోచన విరమించండి

- మా తలుపులు తెరిచే ఉన్నాయి
- ఆర్టీసీ కార్మికులకు మంత్రి పొన్నం వినతి



**హైదరాబాద్, ఏప్రిల్ 14 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** ఆర్టీసీ పరిరక్షణ – ప్రజల ప్రయోజనాల దృష్ట్యా సమ్మె నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కార్మికులకు తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. చర్చల ద్వారా సమస్యలు పరిష్కరించుకుందామని సంస్థ కార్మికులకు మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. సమస్యలు చెప్పుకోవడానికి తమ తలుపులు తెరిచే ఉన్నాయి.. ఎవరైనా వచ్చి తమ సమస్యలు చెప్పుకోవచ్చునని ఆర్టీసీ కార్మికులకు మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. ఆర్టీసీ విలీనం, కార్మిక సంఘాల అంశాలు ప్రభుత్వ పరిధిలోనే ఉన్నాయని పేర్కొన్నారు. ఆర్టీసీ విలీనానికి సంబంధించి ఏర్పాటు చేసిన మిగతా 2లో..

## దేశంలో అతిపెద్ద ప్రజాస్వామ్య పార్టీ కాంగ్రెస్

రైతుల సంక్షేమానికి కృషి చేస్తున్న ప్రజాప్రభుత్వం.... రూ.22,500 కోట్లతో రాష్ట్రంలో ఇళ్ల నిర్మాణం

అభివృద్ధిని అడ్డుకుంటున్న ప్రతిపక్షాలు.... విపక్షాల తీరుపై మండిపడ్డ భట్టి విక్రమార్క



**ఖమ్మం, ఏప్రిల్ 14 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** దేశంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య రాజకీయ పార్టీ కాంగ్రెస్‌లో మనమంతా పని చేయటం అదృష్టమని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. ఈ దేశానికి కాంగ్రెస్ స్వాతంత్ర్యం తెచ్చిందని ఉద్ఘాటించారు. దేశంలో ఏ పార్టీకి ఇంతటి ఘన చరిత్ర లేదని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నూతన కమిటీ బాధ్యతల స్వీకార కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రామసాయం రఘురాంరెడ్డి, ఎమ్మెల్యేలు మట్టా రాగమయి దయానంద్, రాందాస్ నాయక్ హాజరయ్యారు. అలాగే, అంబేడ్కర్ 135వ జయంతి సందర్భంగా ఖమ్మం నగరంలోని జడ్పీ సర్కిల్‌లో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలవేసి భట్టి విక్రమార్క, మహేశ్ కుమార్ గౌడ్ తదితరులు నివాళులు అర్పించారు. అనంతరం ర్యాలీగా కాంగ్రెస్ కార్యాయలానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడారు. నేడు దేశాన్ని ఏలుతున్న బీజేపీ కూడా కాంగ్రెస్ తర్వాతే వచ్చిందని భట్టి విక్రమార్క ప్రస్తావించారు. దేశంలో ఎక్కడ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలను, సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మేలు చేస్తోంటే రైతులకు ఆ మేలు మిగతా 2లో..

## ఇకపై లోక్‌సభలో 850 స్థానాలు..?



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 14 (ఆర్ఎన్ఎ):** నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ బిల్లులకు రంగం సిద్ధమైంది. ఈ నెల 16న రెండు బిల్లులను కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనుంది. ఈ రెండింటి గురించి పార్లమెంటరీ వ్యవహారాలశాఖ ఎంపీలకు సమాచారం ఇచ్చింది. ఆ ప్రతులను వారికి పంపింది. నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించిన బిల్లు ప్రతిపాదనల ప్రకారం.. రాష్ట్రాల్లో 815 వరకు లోక్‌సభ స్థానాలు పెంచనున్నారు. కేంద్ర పాలిత ప్రాంతాల్లో 35 వరకు స్థానాలు పెరిగే అవకాశం ఉంది. దీంతో మొత్తం లోక్‌సభ స్థానాలు 543 నుంచి 850కి చేరొచ్చని తెలుస్తోంది. లోక్‌సభలో ఇందుకు సంబంధించిన బిల్లు ఆమోదం పొందిన తర్వాత కేంద్ర ప్రభుత్వం డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటుచేసి చకచకా సీట్ల పెంపు కార్యక్రమం పూర్తిచేసి 2029 ఎన్నికల్లో అమలు చేయనున్నట్లు తెలుస్తోంది. సీట్ల పెంపు దామాషా ప్రకారం ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు కూడా పెరుగుతాయని సమాచారం. జనగణన తర్వాత అందులో వచ్చిన లెక్కల మిగతా 2లో..

## పదేళ్ల దుర్మార్గ పాలనలో లక్షల దోపిడీ


- కవిత ప్రశ్నలకు సమాధానం చెప్పి తీరాలి
- కెటిఆర్ పాదయాత్రలు చేసినా ప్రజలు నమ్మరు
- కాంగ్రెస్ కమిటీ బాధ్యత స్వీకారంలో పిసిసి చీఫ్



**ఖమ్మం, ఏప్రిల్ 14 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో దుర్మార్గమైన పరిపాలన చేశారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ధ్వజమెత్తారు. కేటీఆర్ పాదయాత్ర చేస్తానంటున్నారని.. ఆయన పాదయాత్ర మిగతా 2లో..


## వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్లు

చట్టసభల్లో వారి ఉనికి చాటేందుకు అవకాశం: దేశ మహిళలకు లేఖలో ప్రధాని మోడీ వెల్లడి



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 14 (ఆర్ఎన్ఎ):** రానున్న సార్వత్రిక ఎన్నికల నాటికి మహిళల రిజర్వేషన్లు అమలవుతాయని, దీంతో మన రాజ్యాంగం మరింత బలోపేతం అవుతుందని ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడించారు. ఈ మేరకు ఆయన దేశ మహిళలకు ఓ లేఖ రాసి దాన్ని 'ఎక్స్' వేదికగా పంచుకున్నారు. ప్రస్తుతం పలు రంగాల్లో మహిళలు ముందంజలో ఉన్నారు. అదేవిధంగా చట్ట సభల్లోనూ వారి ఉనికిని చాటేందుకే ఈ రిజర్వేషన్ల పక్రియ మొదలుపెట్టాం. పార్లమెంట్‌లో ఏప్రిల్ 16 నుంచి జరగనున్న మూడు రోజుల సమావేశాల్లో 'నారీ శక్తి వందనం అధినియమ్' బిల్లులో సవరణలు ప్రవేశపెడతాం. దీనిపై ఏమాత్రం ఆలస్యం జరిగినా అది భారతదేశ మహిళలకు అన్యాయం చేసినట్టే. 2029 లోక్‌సభ ఎన్నికల సమయానికి మహిళల రిజర్వేషన్లు అమల్లోకి వస్తాయని అంటూ దేశ మహిళలకు రాసిన లేఖలో మోదీ పేర్కొన్నారు. భారతదేశ కుమార్తెలు వారి హక్కుల కోసం జీవితాంతం వేచి చూడటం సబబు కాదు. చట్టసభల్లో వారి గొంతుకను గట్టిగా వినిపించే సమయం వచ్చింది. దీంతో ప్రజాస్వామ్యం కూడా దృఢంగా మారనుంది. జరగబోయే పార్లమెంట్ సమావేశానికి, రాజ్యాంగ సవరణ ఆమోదం కోసం, దేశం నలుమూలలా ఉన్న కోట్లాది మంది మహిళల ఆశీస్సులు కోరుకుంటున్నాను. మీరంతా మీ స్థానిక ఎంపీలకు లేఖ రాసి పార్లమెంట్ సభల్లో పాల్గొనాలని వారిని కోరండి' అని మోదీ ఆ లేఖలో రాసుకొచ్చారు. 2023 పార్లమెంటు సమావేశాల్లో నారీ శక్తి వందనం అధినియమ్' రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టారు. చట్ట సభల్లో మహిళల రిజర్వేషన్లకు సంబంధించిన ఈ బిల్లులో సవరణలు జరుగుతున్నాయి. లోక్‌సభలో 1/3 వంతు సీట్లను మహిళలకు కేటాయించాలని నిర్ణయించారు. అంటే మొత్తం 816 లోక్‌సభ స్థానాల్లో మహిళలకు దాదాపు 273 సీట్లను కేటాయించేలా చట్టంలో సవరణలు చేయనున్నారు.

## తెలంగాణలో ఠారెత్తిస్తున్న ఎండలు



**హైదరాబాద్, ఏప్రిల్ 14 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** తెలంగాణలో ఎండలు మండుతున్నాయి. ఉదయం 9 గంటల నుంచే భానుడు భగభగమంటున్నాడు. రాష్ట్రంలో వివిధ చోట్ల 42 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఇవాళ ఉమ్మడి ఆదిలాబాద్, మహబూబ్‌నగర్‌తోపాటు నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, హైదరాబాద్ జిల్లాలకు వాతావరణశాఖ ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. ఇవాళ ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్.. బుధవారం ఉమ్మడి ఆదిలాబాద్‌తోపాటు నిజామాబాద్, ఖమ్మం జిల్లాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉంది. గురువారం నుంచి ఎండలు మరింత ఠారెత్తించే అవకాశమున్నట్లు వాతావరణశాఖ తెలిపింది.

**మొదటి పేజీ తరువాయిలు**

## ఇంకా అజ్ఞాతంలో కేవలం నలుగురు మావోయిస్టులు

విదితమే. మరోవైపు సోమవారం కాంకేర్ జిల్లాలో భద్రతా బలగాల కూంబింగ్ సందర్భంగా జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఎల్‌ఓసీ కమాండర్ రూపీ రెడ్డి అలియాస్ రంగబోయిన భాగ్య (46) మరణించారు. సిద్ధిపేట జిల్లా మిరుదొడ్డి మండలం ధర్మారం ఆమె స్వస్థలం. రెండు దశాబ్దాలుగా ఆమె అజ్ఞాతంలో ఉంటున్నారు. మూడు రాష్ట్రాల్లో మోస్ట్ వాంటెడ్‌గా రూపీ రెడ్డి ఉన్నారు. ఆమెపై రూ. 5 లక్షల రివార్డు ఉంది. ఆమె మృతదేహానికి ఇప్పటికే పోస్ట్‌మార్టం పూర్తయింది. మంగళవారం సాయంత్రం ఈ మృతదేహం ఆమె స్వగ్రామానికి చేరుకోనుంది. బుధవారం రూపీ మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

## దేశంలో అతిపెద్ద ప్రజాస్వామ్య పార్టీ కాంగ్రెస్

జరగకూడదని ప్రతిపక్షాలు కుట్రలు చేస్తున్నాయని ధ్వజమెత్తారు. రూ.22,500 కోట్లతో రాష్ట్రంలో ఇళ్ల నిర్మాణం చేపట్టామని వివరించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై ప్రతిపక్షాలు కుట్ర చేస్తున్నాయని ఆగ్రహించారు. పేదలకు ఇళ్లు దక్కకూడదనే లక్ష్యంతో ప్రతిపక్షాల నేతలు దుర్మార్గమైన మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తమ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ బలోపేతానికి అందరం ఐక్యంగా కృషిచేద్దామని భట్టి విక్రమార్క సూచించారు. మహిళలకు రూ.57 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చామని వెల్లడించారు. కాంగ్రెస్‌పై ప్రతిపక్షాల నేతలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. గత పదేళ్లు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పార్టీని కాపాడుకునేందుకు ప్రాణాలు పణంగా పెట్టి పోరాడారని ప్రశంసించారు. పార్టీ కోసం అంకితభావంతో పనిచేద్దామని సూచించారు. పార్టీకోసం కష్టపడిన వాళ్లకి తప్పకుండా గుర్తింపు దక్కుతుందని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

## సమ్మె యోచన విరమించండి

కమిటీ పని చేస్తుందని ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ గుర్తు చేశారు. తమ డిమాండ్ల నెరవేరని పక్షంలో ఏప్రిల్ 22వ తేదీ నుంచి సమ్మెలోకి వెళ్తున్నట్లు ఆర్టీసీ జేఏసీ సోమవారం ప్రకటించింది. 21వ తేదీ అర్ధరాత్రి నుంచి ఆర్టీసీ బస్సులు నిలిపి వేస్తామని స్పష్టం చేసింది. 22వ తేదీ తెల్లవారుజాము నుంచి సమ్మెలోకి వెళ్తామని పేర్కొంది. సోమవారం ఆర్టీసీ క్రాస్ రోడ్డులోని కార్మిక శాఖ కార్యాలయంలో ఆ శాఖ ఉన్నతాధికారులతో ఆర్టీసీ జేఏసీ నేతలు సమావేశమయ్యారు. అనంతరం ఆర్టీసీ జేఏసీ నేతలు మాట్లాడుతూ.. ఈ సమావేశంలో పాల్గొనేందుకు ఆర్టీసీ సంస్థ నుంచి అధికారులు రాలేదని స్పష్టం చేశారు. అయితే ఆర్టీసీ యాజమాన్యం నుంచి లేఖ మాత్రం వచ్చిందన్నారు. కార్మికుల సమస్యలు ప్రభుత్వం పరిధిలో ఉన్నాయని ఈ సందర్భంగా యాజమాన్యం స్పష్టం చేసిందని చెప్పారు. ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం, కార్మిక సంఘాలకు ఎన్నికలు సహా మరో 30 డిమాండ్లతో సమ్మెకు వెళ్తున్నట్లు ఆర్టీసీ జేఏసీ నేతలు ఈ సందర్భంగా ప్రకటించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం పైవిధంగా స్పందించారు.

## పదేళ్ల దుర్మార్గ పాలనలో లక్షల దోపిడీ



కాదని.. ఏం చేసినా రాష్ట్ర ప్రజలు బీఆర్ఎస్‌ని క్షమించరని హెచ్చరించారు. కేసీఆర్.. అప్పులు చేసి ఫాం హౌస్‌లో పడుకున్నారని ఎద్దేవా చేశారు. కేటీఆర్ పాదయాత్రకు ముందు మీ చెల్లి కవిత అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. ఈ మేరకు మాజీ మంత్రి కేటీఆర్‌పై మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గత పదేళ్ల కేసీఆర్ హయాంలో ఏం చేశారని.. ఆర్థిక మంత్రి మల్లు భట్టివిక్రమార్క లెక్కలతో సమాధానాలు అడుగుతుంటే కేసీఆర్ అండ్ కో సతమతమవు తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ నేత సంతోశ్‌రావు ఎలా సంతోషంగా ఉన్నారో.. మాజీ మంత్రి హరీశ్‌రావు ఆనందం ఏంటో మీ దోపిడీ ఎంతో.. మీ చెల్లెలు కవిత చెబుతోందని సెటైర్లు గుప్పించారు. పదేళ్లు దోపిడీకి అలవాటు పడి నేడు పదవులు కోల్పోయి ప్రజల ఆగ్రహానికి గురై నేడు విలవిలలాడుతున్నారని విమర్శించారు. కేటీఆర్ అండ్ కో పిచ్చిమాటలు మాట్లాడుతూ అనవసర ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహించారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నూతన కమిటీ బాధ్యతల స్వీకారం కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రామసాయం రఘురాంరెడ్డి, ఎమ్మెల్యేలు మట్టా రాగమయి దయానంద్, రాందాస్ నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రపంచంలోనే ఎక్కడ లేని విధంగా ఈ దేశంలో ప్రధాన పాత్ర పోషిస్తోందని చెప్పుకొచ్చారు. ఖమ్మం జిల్లా.. కాంగ్రెస్‌కి ఎప్పుడూ అండగా నిలిచిందని ఉద్ఘాటించారు. బ్లాక్ కాంగ్రెస్ కార్యకర్తగా ఉన్న పీవీ నరసింహ రావు దేశ ప్రధాని అయ్యారని ప్రస్తావించారు. ఇది ఒక్క కాంగ్రెస్‌కే సాధ్యమని తెలిపారు. గ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతం కావాలని మహేశ్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ కార్యకర్తల కష్టంతో నేడు తెలంగాణలో అధికారంలోకి వచ్చామని పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని సమూలంగా వారికి నచ్చినట్లుగా మార్చేందుకు మోదీ ప్రభుత్వం కుట్రలు చేస్తుంటే.. కాంగ్రెస్ అడ్డుకుందని తెలిపారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పోరాట ఫలితంగా కులగణన చేశారని ప్రస్తావించారు. కాంగ్రెస్‌లో సామాన్య కార్యకర్తలు కీలక పదవులు పొందారని అన్నారు. భట్టివిక్రమార్క చేసిన పాదయాత్ర చరిత్రలో నిలిచిపోయిందని ఉద్ఘాటించారు. ఖమ్మం గడ్డపై నిలబడి చెబుతున్నా.. వచ్చే ఎన్నిక కాదని.. ఆ తర్వాత వచ్చే ఎన్నికల్లో కూడా కాంగ్రెస్‌దే విజయమని ధీమా వ్యక్తం చేశారు. చేతనైతే తమ విజయాన్ని అడ్డుకోవాలని ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు. ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని తాము నెరవేరుస్తున్నామని తెలిపారు. ఖమ్మం నుంచే కాంగ్రెస్ విజయం ప్రారంభమైందని చెప్పుకొచ్చారు. పార్టీ కోసం పని చేసే ప్రతి ఒక్కరినీ గుర్తిస్తామని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# దేశానికి గాంధీ, అంబేడ్కర్ రెండు కళ్లు

(మొదటి పేజీ తరువాయి)



సాకారం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. అలాగే తెలంగాణ ఉద్యమంలో గద్దర్ పాత్రను ఎవరూ మర్చిపోలేరని సీఎం తెలిపారు. గత ప్రభుత్వ కేబినెట్‌లో దళితులకు ప్రాధాన్యం ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ కేబినెట్‌లో దళితులకు ప్రాధాన్యం ఇచ్చామ న్నారు. దళిత బిడ్డ బడ్జెట్ ప్రవేశపెడితే చూడలేకపోతున్నారంటూ విమర్శించారు. గతంలో భట్టి విక్రమార్కకు సీఎల్పీ నేత హోదాను తొలగించేలా కుట్రలు జరిగాయని సీఎం రేవంత్ ఆరోపించారు. ఎస్సీ నాయకుడు స్పీకర్‌గా, ఆర్థిక మంత్రిగా ఉండకూడదా అని ప్రశ్నించారు. గత పదేళ్లలో ఎనాడైనా డైట్ ఛార్జీలు పెంచారా అని నిలదీశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కడితే ఓర్వలేక పోతున్నారంటూ వ్యాఖ్యానించారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్ విధానంతో పిల్లల భవిష్యత్తు మారుతుందని తెలిపారు. ఇంటిగ్రేటెడ్, పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటుకు కృషి చేస్తున్నామని చెప్పారు. అధికారంలోకి వచ్చాక 67వేల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించామన్నారు. 67వేల ఉద్యోగాల్లో 87శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకే వచ్చాయని వెల్లడించారు. పదేళ్ల విధ్వంసం.. వందేళ్ల నష్టానికి దారి తీసిందని సీఎం వ్యాఖ్యానించారు. ఆనాడు చేసిన అప్పులు చెల్లిస్తూ.. తప్పులు సరిదిద్దుతూ పాలన కొనసాగిస్తున్నామని వివరించారు. మహిళా రిజర్వేషన్లు, సీట్ల పెంపుపై కేంద్రం గందరగోళం సృష్టిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా రిజర్వేషన్ల ముసుగులో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. 50 శాతం జనాభా ఆధారంగా.. మరో 50 శాతం జీఎస్‌డీపీ ఆధారంగా హైబ్రిడ్ మోడల్‌లో డీలిమిటేషన్ చేపట్టాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ హయాంలోనే మహిళా రిజర్వేషన్ బిల్లుకు రాజ్యసభలో ఆమోదం లభించిందని.. కానీ లోక్‌సభలో కొన్ని పార్టీలు అడ్డుకున్నాయని సీఎం రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు. సమాన అవకాశాలతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడపవచ్చని అంబేడ్కర్ మార్గదర్శనం చేశారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పేదలకు నాణ్యమైన విద్య కోసం గతంలో లేని విధంగా చర్యలు చేపట్టాం. తెలంగాణ పబ్లిక్ స్కూల్ విధానంతో పిల్లల భవిష్యత్ మారుతుంది. తెలంగాణ ఇంటిగ్రేటెడ్, పబ్లిక్ స్కూళ్ల ఏర్పాటుకు కృషి చేస్తున్నాం. గతంలో చేసిన అప్పులు, తప్పులను సరిదిద్దుకుంటూ ముందుకెళ్తున్నాం. పదేళ్ల విధ్వంసం.. వందేళ్ల నష్టానికి దారి తీసిందని సీఎం అన్నారు. కాంగ్రెస్ హయాంలోనే మహిళా రిజర్వేషన్ బిల్లు రాజ్యసభలో ఆమోదం పొందింది. ఈ బిల్లును లోక్‌సభలో కొన్ని పార్టీలు అడ్డుకున్నాయి. ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసే ప్రయత్నం చేస్తున్నారు. దక్షిణాదిన కుటుంబ నియంత్రణ వల్ల జనాభా తగ్గి సీట్లు కోల్పోయే పరిస్థితి. కేంద్రం ఆదేశాలు పాటించి జనాభా నియంత్రణ పాటిస్తే నష్టం చేస్తున్నారు. తెలంగాణకు తీరని నష్టంపై అభ్యంతరం లేవనెత్తాం అని సీఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

# ఇకపై లోక్‌సభలో 850 స్థానాలు..?

(మొదటి పేజీ తరువాయి)

ఆధారంగా దామాషా ప్రకారం సీట్ల పెంపునకు అనుమతిస్తే ఉత్తర, దక్షిణ భారతదేశాల మధ్య తేడా వచ్చే అవకాశం ఉందని తొలినుంచి దక్షిణాది రాజకీయపార్టీలు ఆందోళన వ్యక్తంచేస్తున్న నేపథ్యంలో.. అన్ని రాష్ట్రాల్లో సగటున లోక్‌సభ, అసెంబ్లీ సీట్లు 50% పెంచాలని నిర్ణయించినట్లు తెలిసింది. దీనివల్ల అన్ని రాష్ట్రాలకూ ఇప్పుడున్న రాజకీయ ప్రాతినిధ్యం యథాతథంగా కొనసాగే అవకాశం ఉంటుందని సమాచారం.

**సమావేశం కానున్న ఇండియా కూటమి..**

నియోజకవర్గాల పునర్విభజన బిల్లుపై బుధవారం ఇండియా కూటమి నేతలు భేటీకానున్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసంలో ఈ సమావేశం జరగనుంది. బిల్లులో ప్రతిపాదించిన అంశాలపై సమాచారం అందిన నేపథ్యంలో.. వాటిపై చర్చించనున్నారు.

# మహిళా బిల్లుతో డీలిమిటేషన్‌కు ముడిపెట్టవద్దు

**మహిళా బిల్లులను తక్షణమే అమలు చేయాలి... డీ లిమిటేషన్‌పై విస్తృత చర్చ జరపాలి**

**ప్రధాని మోడీకి సిఎం రేవంత్ బహిరంగ లేఖ**

**హైదరాబాద్, ఏప్రిల్ 14 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** మహిళా రిజర్వేషన్లు, నియోజకవర్గాల పునర్విభజన బిల్లులపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతున్న వేళ.. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. ప్రధాని మోదీకి బహిరంగ లేఖ రాశారు. మహిళా రిజర్వేషన్లతో డీలిమిటేషన్‌కు ముడిపెట్టవద్దన్నారు. లోక్‌సభ నియోజకవర్గాల పెంపుపై అఖిలపక్ష భేటీ నిర్వహించాలని కోరారు. జాతీయస్థాయిలో విస్తృత అభిప్రాయ సేకరణ తర్వాతే డీలిమిటేషన్ చేయాలని కోరారు. కీలక నిర్ణయాల్లో రాష్ట్రాలు, రాజకీయ పార్టీల అభిప్రాయాలు తీసుకోవాలి. డీలిమిటేషన్‌పై అన్ని రాష్ట్రాలు, రాజకీయపార్టీల ఏకాభిప్రాయం సాధించాలి. నియోజకవర్గాల పెంపులో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేయొద్దు. మహిళా రిజర్వేషన్లకు కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతిస్తుంది. తక్షణమే ఈ రిజర్వేషన్లు అమలు చేయాలి. జనాభా ప్రాతిపదికన మాత్రమే పెంచాలనుకుంటున్న 272 లోక్‌సభ సీట్లలో 50 శాతం అంటే..136 ప్రోరేటా(జనాభా ప్రాతిపదికన), మిగిలిన 50శాతం (136 సీట్లు) రాష్ట్రాల స్థూల ఆర్థికవృద్ధి రేటు ఆధారంగా పునర్విభజన చేయాలని రేవంత్‌రెడ్డి తన లేఖలో పేర్కొన్నారు. మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్ వేర్వేరు అంశాలని పేర్కొన్నారు. మహిళా రిజర్వేషన్ల అమలును ఆలస్యం చేయకూడదని అభిప్రాయపడ్డారు. సీఎం రేవంత్ తన లేఖలో మహిళా రిజర్వేషన్లకు దేశవ్యాప్తంగా విస్తృత మద్దతు ఉందని పేర్కొన్నారు. రాష్ట్రాల వారీగా అసెంబ్లీ స్థానాల్లో మహిళా కోటాను తక్షణమే అమలు చేస్తే, దేశమంతా స్వాగతిస్తుందని తెలిపారు. ఈ అంశాన్ని డీలిమిటేషన్‌తో అనుసంధానం చేయడం సరైంది కాదని అభిప్రాయపడ్డారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన విషయంలో సీఎం రేవంత్ రెడ్డి ఆందోళనలు వ్యక్తం చేశారు. డీలిమిటేషన్ చేపడితే.. దక్షిణాది రాష్ట్రాలతో పాటు చిన్న రాష్ట్రాలకు అన్యాయం జరిగే అవకాశం ఉందన్నారు. ఈ ప్రక్రియ తాత్కాలికంగా కొన్ని రాజకీయ పార్టీలకు, ముఖ్యంగా బీజేపీకి లాభం చేకూర్చవచ్చని.. కానీ దీర్ఘకాలంలో దేశానికి నష్టం కలిగించే ప్రమాదం ఉందని తెలిపారు. పార్టీ ప్రయోజనాల కంటే జాతీయ ప్రయోజనాలే ముఖ్యమని సీఎం స్పష్టం చేశారు. లోక్‌సభ డీలిమిటేషన్ విషయంలో కేవలం జనాభా నిష్పత్తి ఆధారిత విధానాన్ని కాకుండా.. ఇతర ప్రత్యామ్నాయ నమూనాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. అన్ని రాజకీయ పార్టీల అభిప్రాయాలను గౌరవిస్తూ జాతీయ స్థాయిలో ఏకాభిప్రాయం సాధించాల్సిన అవసరం ఉందని సీఎం రేవంత్ తన లేఖలో పేర్కొన్నారు. దేశ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సమగ్ర చర్చలు జరిపి నిర్ణయం తీసుకోవాలని ప్రధాని మోడీని కోరారు.

# ప్రజలను బంట్రోతుగా చూస్తున్నారా?

**లక్ష్మణ్ వలసపోయరాని విమర్శలా... ఇందిర,రాహుల్, ప్రియాంక ఎక్కడ పోయారు**

**ఉత్తరాది, దక్షిణాది అంటూ విభేదాలు సృష్టిస్తారా... రేవంత్ వ్యాఖ్యలపై మండిపడ్డ కిషన్ రెడ్డి**

**న్యూఢిల్లీ,ఏప్రిల్14(ఆర్ఎన్ఎ):** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఖండించారు. సీఎం రేవంత్ రెడ్డి బంట్రోతు పోస్ట్ దొరకదని అంటున్నారని.. ప్రజలను బంట్రోతులుగా చూస్తున్నారా అని ఆగ్రహించారు. ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల మధ్య విభజన తీసుకొచ్చే విధంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి తప్పుడు మాటలు మాట్లాడొద్దని, వాస్తవాలు మాట్లాడాలని సూచించారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు వ్యతిరేకంగా ఉన్నాయని అన్నారు. రేవంత్ రెడ్డి వితండవాదలు పక్కన పెట్టాలని కిషన్ రెడ్డి హితవు పలికారు. మంగళవారం ఢిల్లీలో మీడియాతో కిషన్‌రెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ వ్యతిరేకంగా పుట్టిన పార్టీ టీడీపీ అని తెలిపారు. తెలుగువారి ఆత్మగౌరవంగా టీడీపీ పుట్టిందని ప్రస్తావించారు. దక్షిణాది రాష్ట్రాల నుంచి ఇద్దరు ఉపరాష్ట్రపతులుగా ఉన్నారని ప్రస్తావించారు. వెంకయ్య నాయుడు ఉపరాష్ట్రపతిగా పని చేశారని, తాను ఒక్కడినే మేధావిని అనుకుని అద్దాల మేడలో కూర్చుని సీఎం రేవంత్ రెడ్డి రాళ్లు వేయడం మంచిది కాదని హితవు పలికారు. ఇందిరా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ ఎక్కడి నుంచి వచ్చారని ప్రశ్నించారు. దేశం మొత్తం ఒకటి కాదా అని ప్రశ్నించారు. లక్ష్మణ్ వలస పోయారని రేవంత్ రెడ్డి అంటున్నారని.. మరి ఇందిరాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకాగాంధీ ఎక్కడి నుంచి పోటీ చేశారని కిషన్ రెడ్డి నిలదీశారు. కాంగ్రెస్‌ను రాహుల్ గాంధీ బుద్ధితో నడిపిస్తే, రేవంత్ రెడ్డి డబ్బులతో నడిపిస్తున్నారని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్‌కి అధికారికంగా కోశాధికారిగా పని చేస్తున్నారని సెటైర్లు గుప్పించారు. డీలిమిటేషన్‌తో ఎన్ని సీట్లు పెరుగుతాయనేది పార్లమెంట్ సమావేశాల్లో తెలుస్తోందని చెప్పుకొచ్చారు. రేవంత్ రెడ్డి హైబ్రిడ్, జీడీపీ పరంగా సీట్లు పెరగాలని అంటున్నారని, ప్రపంచలో ఇది ఎక్కడ లేదని అన్నారు. అలాంటప్పుడు అసెంబ్లీ సీట్లు ఆదిలాబాద్, ఖమ్మంలో తగ్గిస్తారా.. అని ప్రశ్నల వర్షం కురిపించారు. హైదరాబాద్‌లో మాత్రమే సీట్లు పెంచుతారా..అనేది రేవంత్ రెడ్డి చెప్పాలని నిలదీశారు. 70 శాతం రెవెన్యూ హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల నుంచే వస్తోందని తెలిపారు. దేశంలో రాహుల్ గాంధీ తర్వాత అంతటి మేధావి రేవంత్ రెడ్డినేనని కిషన్ రెడ్డి ఎద్దేవా చేశారు.

## సమానహక్కులు కల్పించిన ఘనత బాబా సాహెబ్‌దే: జయంతి సభలో బిఆర్ఎస్ నేత పద్మాదేవేందర్

**మెదక్, ఏప్రిల్ 14 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డి అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మెదక్ జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు కల్పించిన ఘనత అంబేద్కర్‌కే దక్కుతుందని పేర్కొన్నారు. స్వేచ్ఛ, సమానత్వం కోసం ఆయన చేసిన పోరాటం అపారమని కొనియాడారు. దేశ స్వపరిపాలనకు ఆదర్శంగా నిలిచేలా రాజ్యాంగాన్ని రూపొందించిన దూరదృష్టి గల నాయకుడని తెలిపారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ద్వారానే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్యమైందని గుర్తుచేశారు. కేసీఆర్ నాయకత్వంలో అంబేద్కర్ స్ఫూర్తిని కొనసాగిస్తూ తెలంగాణ సచివాలయానికి ఆయన పేరు పెట్టడంతో పాటు, ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని రాష్ట్రంలో ఏర్పాటు చేసినట్లు చెప్పారు. భవిష్యత్తులో బీఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుందని, కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడతారని ఆశాభావం వ్యక్తం చేశారు. అంబేద్కర్ ఆశయాలతో నవ సమాజ నిర్మాణానికి కృషి కొనసాగిస్తామని తెలిపారు.

## రాష్ట్రంలో పెరుగుతున్న ఎండల తీవ్రత

**అప్రమత్తంగా ఉండాలని సీతక్క హెచ్చరిక**

**హైదరాబాద్, ఏప్రిల్ 14 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** రాష్ట్రంలో ఎండల తీవ్రత విపరీతంగా పెరుగుతోంది. ఉదయం 9 దాటితే బయటకు రావడం కష్టంగా మారింది. ఎండల్లో బయటకు రావొద్దని ప్రజలకు తెలంగాణ మంత్రి సీతక్క సూచించారు. రాష్ట్రంలో తీవ్ర ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మార్గనిర్దేశర చేశారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు బయటకు రావొద్దని పేర్కొన్నారు. ఉదయం 6 గంటల నుంచి 10 గంటల మధ్య పనులు పూర్తి చేసుకోవాలని తెలిపారు. బయటకు వస్తే టోపీ, తలపాగా తప్పనిసరిగా ధరించాలని దిశానిర్దేశం చేశారు. ఎండదెబ్బ ప్రమాదమని.. ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని మంత్రి సీతక్క తెలిపారు. అధికారులు గ్రామాలు, పట్టణాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. పంచాయతీ స్థాయిలో తాగునీటి సౌకర్యాలను కల్పించాలని అధికారులకు దిశానిర్దేశర చేశారు. అలాగే, ఉపాధి హామీ కార్మికులకు ప్రత్యేక సూచనలు చేశారు. పనిస్థలాల్లో తాగునీటి వసతి ఏర్పాటు తప్పనిసరని తెలిపారు. ఎండ ఎక్కువగా ఉన్న సమయంలో పని చేసే ప్రాంతాల్లో ఆయా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. కార్మికుల ఆరోగ్యం అత్యంత ముఖ్యమని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

## నిధుల దుర్వినియోగంపై కలెక్టర్ సీరియస్

**ముగ్గురు పంచాయితీ కార్యదర్శుల సస్పెన్షన్**

**నాగర్‌కర్నూల్, ఏప్రిల్ 14 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** నాగర్ కర్నూల్ జిల్లాలో ముగ్గురు పంచాయతీ కార్యదర్శులను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సస్పెండ్ చేశారు. ప్రభుత్వం జారీ చేసిన 15వ ఆర్థిక సంఘం గ్రాంట్లు, ఈ-గ్రామ్ స్వరాజ్ పోర్టల్ మార్గదర్శకాలను పాటించకుండా నిధుల దుర్వినియోగానికి పాల్పడుతూ, విధి నిర్వహణలో తీవ్రమైన నిర్లక్ష్యం ప్రదర్శించి, బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన ముగ్గురు పంచాయతీ కార్యదర్శులను సస్పెండ్ చేస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. వంగూరు మండలం పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామపంచాయతీకి చెందిన గ్రేడ్-ఎ÷ం పంచాయతీ కార్యదర్శి పి.కిషన్, కొల్లాపూర్ మండలం పరిధిలోని సింగోటం గ్రామపంచాయతీకి చెందిన గ్రేడ్-ఎఎఎ పంచాయతీ కార్యదర్శి పి. అర్జునయ్య, అలాగే కొల్లాపూర్ మండలం అంకిరావుపల్లి గ్రామపంచాయతీకి చెందిన గ్రేడ్-ఎఎఎ పంచాయతీ కార్యదర్శి ఆర్. ప్రేమచంద్‌లను విధుల నుండి సస్పెండ్ సస్పెండ్ చేశారు.


ట్రూహోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
(మునుపటి పేరు: శ్రీరామ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్)

Truhome FINANCE

రిజిష్టర్డ్ ఆఫీస్ : శ్రీనివాస టవర్, 1వ అంతస్తు, డోరు నెం.5, పాత నెం.11, 2వ లేను, సెనటోఫ రోడ్డు, ఆల్వార్ పేట,తేనంపేట చెన్నై-600018.
ప్రధాన కార్యాలయము: లెవెల్-3, వాకర్డ్ టవర్స్, ఈస్ట్ వింగ్ సి-2, జి బ్లాక్, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, బాంద్రా (ఈస్ట్), ముంబాయి-400 051, వెబ్‌సైట్: www.truhomefinance.in

లాంఛనప్రాయ స్వాధీనత నోటీస్

ఈ క్రింద పేర్కొన్న ట్రూహూమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇదివరలో శ్రీరామ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్) అధీకృత అధికారి గారు సెక్యూరిటీకరణ మరియు ఆర్థిక ఆస్తులు పునర్నిర్మాణం మరియు భద్రతా వడ్డీ చట్టం, 2002 (పేర్కొన్న చట్టం) మరియు సదరు చట్టంలో ఇవ్వబడిన సెక్షన్ 13(12)లోని అధికారాలతో నియమం 3 సెక్యూరిటీవడ్డీ (ఎన్ఫోర్స్మెంట్) చట్టం 2002లో పేర్కొన్న నియమాలను అనుసరించి, ఈ క్రింద పట్టికలో ఉదహరించిన రుణగ్రహీతలకు రుణంతిరిగి చెల్లించుట కొరకు డిమాండ్ నోటీసు జారీ చేసినారు. ఆ తరువాత రుణగ్రహీతలు రుణం చెల్లించుటలో విఫలమైనారు, కావున రుణ గ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు తెలియచేయునది ఏమనగా సదరు (చట్టం) లోని సెక్షన్ 13(4) రూలు 8 పేర్కొన్న చట్టం ప్రకారము ఈ దిగువ ట్రూహెూమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇదివరలో శ్రీరామ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్) సంతకందారు .
దిగువ వివరించిన తనఖా ఆస్తిని లాంఛనప్రాయంంగా స్వాధీన పరచుకున్నారు.
ఈ నోటీసు ద్వారా రుణగ్రహీతలకు, సాధారణ ప్రజలకు తెలియచేయునది ఏమనగా ట్రూహెూమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇదివరలో శ్రీరామ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్) కంపెనీ వారు స్వాధీన పరుచుకున్న దిగువ పేర్కొన్న స్థిర ఆస్తిని యేవిధమైన లావాదేవీలు చేసిన యెడల కంపెనీకి కట్టవలసిన బాకీ మరియు వడ్డీకి లోబడి ఉండును.
చట్టం యొక్క సెక్షన్ 13 సబ్-సెక్షన్ (8) ప్రకారం సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేయడానికి నిర్ణీత సమయాన్ని రుణగ్రహీతల దృష్టికి తీసుకురావటమైనది.

రుణగ్రహీత పేరు మరియు చిరునామా
1.శ్రీ జంగం శివరాజ్ గారు, S/O శ్రీ పర్వయ్య గారు
2.శ్రీమతి జంగం విద్యావతి గారు, W/O శ్రీ జంగం శివరాజ్ గారు
చిరునామా: డోర్ నం./ప్లాట్ నం. 17, సర్వే నం. 54, ఇందిరానగర్, కామారెడ్డి, నిజామాబాద్ జిల్లా, తెలంగాణ, భారతదేశం – 503111

డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం
డిమాండ్ నోటీస్ తేదీ: 16-01-2026
లోన్ అకౌంట్ నం. SHLHKMNG0000857 కు సంబంధించిన డిమాండ్ నోటీస్ మొత్తం: రూ. 20,90,378/- (ఇరవై లక్షల తొంబై వేల మూడు వందల డెబ్బై ఎనిమిది మాత్రమే) 31-01-2026 నాటికి బాకీగా ఉంది.
ప్రతీకాత్మక స్వాధీనం తేదీ: 10 ఏప్రిల్ 2026

తనఖా ఆస్తి వివరాలు
కొత్తగా నిర్మాణంలో ఉన్న సెమీ-ఫినిష్ ఆర్.సి.సి ఇల్లు, ఓపెన్ ప్లాట్ నం. 69 యొక్క ఉత్తర భాగంలో, సర్వే నం. 58/1, బిట్ "E", ఎల్.పి. నం. 89/1997 ప్రకారం, వార్డు నం. 1, బ్లాక్ నం. 5లో ఉన్నది. ఈ స్థలం కొలతలు: ఉత్తరం నుండి దక్షిణం వరకు: 20.0 అడుగులు తూర్పు నుండి పడమర వరకు: 50.0 అడుగులు మొత్తం విస్తీర్ణం: 1100.0 చదరపు అడుగులు (122.2 చదరపు గజాలు / 102.1 చదరపు మీటర్లు) ప్లింత్ ఏరియా (నిర్మాణ విస్తీర్ణం): 604.87 చదరపు అడుగులు సరిహద్దులు: ఉత్తరం: ఓపెన్ ప్లాట్ నం. 68 దక్షిణం: ఓపెన్ ప్లాట్ నం. 69 మిగిలిన భాగం తూర్పు: 33.0 అడుగుల వెడల్పు రహదారి పడమర: ఓపెన్ ప్లాట్ నం. 62 ఈ ఆస్తి కామారెడ్డి పట్టణం మరియు జిల్లా పరిధిలో, మున్సిపల్ కార్పొరేషన్ & మండల పరిధిలో, కామారెడ్డి రిజిస్ట్రేషన్ సబ్-డిస్ట్రిక్ట్, నిజామాబాద్ రిజిస్ట్రేషన్ జిల్లా పరిధిలో ఉంది.

రుణగ్రహీత పేరు మరియు చిరునామా
1.శ్రీ కొండ వెంకటేశ్వర్లు గారు, S/O శ్రీ కొండ రోశయ్య గారు
2.శ్రీమతి కొండ హేమలత గారు, W/O శ్రీ కొండ వెంకటేశ్వర్లు గారు
చిరునామా: డోర్ నం. 5-11-572/2, శ్రీనగర్ కాలనీ, రోడ్ నం. 3, పాత ఆర్‌టీఓ ఆఫీస్ సమీపంలో, హనుమకొండ, వరంగల్, తెలంగాణ, భారతదేశం – 506001

డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం
డిమాండ్ నోటీస్ తేదీ: 16-01-2026
లోన్ అకౌంట్ నం. SHLHWRNG0000895 కు సంబంధించిన డిమాండ్ నోటీస్ మొత్తం: రూ. 28,66,005/- (ఇరవై ఎనిమిది లక్షల అరవై ఆరు వేల ఐదు మాత్రమే) 31-01-2026 నాటికి బాకీగా ఉంది. ప్రతీకాత్మక స్వాధీనం తేదీ: 09 ఏప్రిల్ 2026

తనఖా ఆస్తి వివరాలు
గ్రౌండ్ ఫ్లోర్ మరియు ఫస్ట్ ఫ్లోర్‌లతో కూడిన నివాస ఆర్.సి.సి. ఇల్లు మరియు ఖాళీ ప్రదేశంతో కూడిన ఆస్తి, జి.డబ్ల్యూ.ఎం.సి. హౌస్ నం. 5-11-580 (ప్లాట్ నం. 20, సర్వే నం. 66/B, లష్కర్ సింగారం రెవెన్యూ గ్రామం)లో ఉంది. మొత్తం విస్తీర్ణం: 202.00 చదరపు గజాలు (169.00 చదరపు మీటర్లు) ఆర్.సి.సి. నిర్మాణ విస్తీర్ణం: 2700 చదరపు అడుగులు ఈ ఆస్తి ప్రేమ్‌నగర్ కాలనీ (శ్రీనగర్ కాలనీ), స్ట్రీట్ నం. 3, కె.యు.సి. రోడ్, హనుమకొండ నగరం మరియు జిల్లా పరిధిలో, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉంది. అలాగే, వరంగల్ రిజిస్ట్రేషన్ జిల్లా మరియు జాయింట్ సబ్-రిజిస్ట్రార్, వరంగల్ (ఆర్.ఓ.) పరిధిలో ఉంది. సరిహద్దులు:తూర్పు: ప్లాట్ నం. 21 (కె. సరోజ గారి) , పడమర: 33 అడుగుల వెడల్పు రహదారి , ఉత్తరం: కల్కిరెడ్డి శీలా రెడ్డి గారి ఇల్లు , దక్షిణం: 33 అడుగుల వెడల్పు రహదారి.

రుణగ్రహీత పేరు మరియు చిరునామా
1.శ్రీ అమరవాడి రమేష్ గారు, తండ్రి: శ్రీ అమరవాడి వీరమల్లూ గారు
2.శ్రీమతి రాజిత అమరవాడి గారు, సంరక్షకుడు: మనుగొండ రాజమల్లు గారు
చిరునామా: హౌస్ నం. 6-151/3, ఇనవోలు గ్రామం, తెలంగాణ స్టాట్యూ సమీపంలో, ఆనోలే, వరంగల్, తెలంగాణ, భారతదేశం – 506310

డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం
డిమాండ్ నోటీస్ తేదీ: 12-11-2025
లోన్ అకౌంట్ నం. SBTHWRNG0000958 కు సంబంధించిన డిమాండ్ నోటీస్ మొత్తం: రూ. 37,66,827/- (ముప్పై ఏడు లక్షల అరవై ఆరు వేల ఎనిమిది వందల ఇరవై ఏడు మాత్రమే) 31-11-2025 నాటికి బాకీగా ఉంది. లోన్ అకౌంట్ నం. STUHWRNG0001015 కు సంబంధించిన డిమాండ్ నోటీస్ మొత్తం: రూ. 33,60,198/- (ముప్పై మూడు లక్షల అరవై వేల ఒక వంద తొంబై ఎనిమిది మాత్రమే) 31-11-2025 నాటికి బాకీగా ఉంది.
ప్రతీకాత్మక స్వాధీనం తేదీ: 09 ఏప్రిల్ 2026

తనఖా ఆస్తి వివరాలు
ప్రస్తుత ఆర్.సి.సి. రూఫ్ ఇల్లు మరియు ఖాళీ ప్రదేశంతో కూడిన ఆస్తి, జి.పి. హౌస్ నం. 6-151/4గా ఉండి, సర్వే నం. 1178/A/1/1Aలో, ఇనవోలు గ్రామం & మండలం, హనుమకొండ నగరం మరియు జిల్లా పరిధిలో ఉంది. మొత్తం విస్తీర్ణం: 379.81 చదరపు గజాలు (317.56 చదరపు మీటర్లు) ప్లింత్ ఏరియా (నిర్మాణ విస్తీర్ణం): 1500.00 చదరపు అడుగులు సరిహద్దులు: తూర్పు: ఎం.డి. హుస్సేన్ గారి ఖాళీ స్థలం పడమర: ఇతరుల ఇల్లు ఉత్తరం: పి. ఉప్పలయ్య గారి ఖాళీ స్థలం దక్షిణం: 60 అడుగుల వెడల్పు రహదారి ఈ ఆస్తి వరంగల్ (ఫోర్ట్) సబ్-రిజిస్ట్రేషన్ కార్యాలయం పరిధిలో, వరంగల్ రిజిస్ట్రేషన్ జిల్లా పరిధిలో ఉంది.

స్థలం: నిజామాబాద్, హనుమకొండ, వరంగల్
తేది: 02-04-2026
సం/- అధికృత అధికారి – ట్రూహెూమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (మునుపటి పేరు శ్రిరామ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్)

## నేటి మనదేశం సంపాదకీయం

# యుద్ధోన్మాద మత్తు దిగితేనే....ప్రపంచశాంతి!

నోబెల్ శాంతి బహుమతి కావాలని కోరుకుంటున్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్..యుద్ధోన్మాదిగా మారాడు. ఆయనకు తోడుగా ఇజ్రాయల్ ప్రధాని బెంజ్‌మెన్ న ఎతన్యాహు తోడయ్యారు. వీరిద్దరు కలసి ప్రపంచాన్ని అల్లకల్లోలం చేస్తున్న తీరుతో ప్రపంచ దేశాలు దిక్కుతోచని స్థితిలో పడ్డాయి. ఓ రకంగా చెప్పాలంటే అమెరికా ఎంతగా నష్టపోయినా సరే ట్రంప్ మాత్రం యుద్ధాన్ని వీడేది లేదన్న రీతిలో వ్యవహరిస్తున్నారు. చర్చలు విఫలం అయితే దానికి ఎక్కువ బాధ్యత అమెరికాదే. ఎందుకంటే యుద్ధం మొదలు పెట్టిందే వారు. ఇప్పుడు దానికి అణుబూచి రంగు పులిమి ఇరాన్‌ను దెబ్బతీయాలని చూడడం సరికాదు. నిజానికి ప్రపంచదేశాలు ట్రంప్ తీరుపై గళమెత్తాలి. కానీ ఏ దేశం కూడా పెద్దగా పట్టించుకోవడం లేదు. భారత్ కూడా మాటకూడా మాట్లాడడం లేదు. ఎందుకంటే ఇప్పుడు యుద్ధం ముగించకుంటే చమురు మంటలు అన్ని దేశాలను దహించి వేస్తాయి. దీంతో సామాన్య ప్రజలు అల్లాడుతారు. అమెరికా–ఇరాన్ మధ్య శాంతి చర్చలు విఫలమవడంతో పశ్చిమాసియాలో పరిస్థితులు మళ్లీ నివురుగప్పిన నిప్పులా మారాయి. పాకిస్థాన్ వేదికగా జరిగిన ఈ చర్చలు దాదాపు కొలిక్కి వచ్చినట్లే కన్పించినా.. చివరి నిమిషంలో వీటికి బ్రేక్ పడింది. ఇందుకు కారణం అణు కార్యకలాపాల విషయంలో ఏకాభిప్రాయం కుదరకపోవడమేనని తాజాగా తెలిసింది. 20 ఏళ్ల పాటు యురేనియం శుద్ధి నిలిపివేయాలని అమెరికా ప్రతిపాదన పెట్టగా, అందుకు ఇరాన్ నిరాకరించినట్లు సమాచారం. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ అమెరికా మీడియా కథనాలు వెల్లడించాయి. యురేనియం శుద్ధిని ఐదేళ్ల పాటు మాత్రమే నిలిపివేస్తామని టెహ్రాన్ చెప్పినట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. ఇందుకు అగ్రరాజ్యం సమ్మతించకపోవడంతోనే చర్చలు ఆగిపోయినట్లు తెలిపాయి. వాస్తవానికి టెహ్రాన్ శాశ్వతంగా యురేనియం శుద్ధిని నిలిపివేయాలని ట్రంప్ యంత్రాంగం ముందునుంచీ డిమాండ్ చేసింది. కానీ చర్చల సమయంలో దాన్ని 20 ఏళ్లకు తగ్గించడం గమనార్హం. అయితే ఈ పీటముడి ఇలాగే ఉంటుందా...అమెరికా మళ్లీ యుద్ధానికి కాలుదువ్వుతుందా అన్న ఆందోళన ప్రపంచ దేశాలను కలచివేస్తోంది. 1979 ఇస్లామిక్ విప్లవం తర్వాత అమెరికా–ఇరాన్ మధ్య ఈ స్థాయిలో అత్యున్నత స్థాయి సమావేశం జరగడం మళ్లీ ఇప్పుడే. ఇస్లామాబాద్‌లో జరిగిన ఈ భేటీలో అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ ఘాలిబఫ్ సహా ఇరుదేశాలకు చెందిన పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. దాదాపు 20 గంటల పాటు ఈ చర్చలు సాగాయి. 80శాతం అంశాల్లో ఏకాభిప్రాయం కుదిరింది. ఒప్పందం దాదాపు కుదిరినట్లుగానే కన్పించింది. కానీ, కాసేపటికే అవి విఫలమయ్యాయని పాక్ ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. అయితే, ఈ చర్చలు పూర్తిగా నిలిచిపోలేదని, రెండోదశ ముఖాముఖి భేటీకి ఇరుదేశాలు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. అటు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కూడా ఇదే విషయాన్ని సూచనప్రాయంగా వెల్లడించారు. డీల్ కుదుర్చుకునేందుకు తాము సుముఖంగానే ఉన్నామని ఇరాన్ తమతో చెప్పినట్లు తెలిపారు. ఈ చర్చలు సాఫీగా సాగేలా పట్టువిడుపులు ఉండాల్సిందే. దెబ్బతిన్న ఇరాన్ పునరుద్ధరణకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి. ఎందుకంటే చమురు సంక్షోభంముదరకుండా చూసుకోవాలి. ఇప్పటికే బ్యారెట్ ధర 113 డాలర్లకు చేరింది. ఇది ఆయా దేశాలపై మోయలేని భారం చూపనుంది. అందుకే పశ్చిమాసియా ఉద్రిక్తతలతో ప్రపంచం ఇంధన సంక్షోభంలో చిక్కుకుపోయింది దాంతో రానున్న వారాల్లో చమురు ధరలు గరిష్ఠ స్థాయికి చేరే అవకాశం ఉందని అమెరికా ఇంధన శాఖ మంత్రి క్రిస్‌రైట్ కూడా హెచ్చరించారు. హ్మూజ్‌లో నౌకల రాకపోకలు మొదలైనా.. రవాణా మునుపటి స్థాయికి చేరేవరకు ఈ మోత ఉంటుందని హెచ్చరించారు. హ్మూజ్ లో నౌకల రాకపోకలు గణనీయస్థాయిలో పెరిగే వరకు ఇంధన ధరల అధికంగా ఉండొచ్చు. పెరుగుతూనే ఉండొచ్చు .కూడా ము÷ఎద్ధం ముగిస్తే తప్ప చమురు ధరలు తగ్గొచ్చని అందరూ అంచనా వేస్తున్నారు. ఇక నవంబర్‌లో జరగనున్న మిడ్‌టర్మ్ ఎన్నికల వరకు ఇంధన ధరలు ఎక్కువగానే ఉండొచ్చని ఇటీవల అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా సూచనప్రాయంగా వెల్లడించారు. ఇరాన్ యుద్ధం నేపథ్యంలో మార్చి నెలలో గల్ఫ్ దేశాల నుంచి చమురు ఉత్పత్తి భారీగా తగ్గిందని ఒపెక్ విడుదల చేసిన డేటా ప్రకారం వెల్లడవుతోంది. ఇరాక్‌లో దాదాపు 61శాతం మేర ఉత్పత్తి తగ్గింది. ఫిబ్రవరిలో రోజుకు 4.2 మిలియన్ బ్యారెళ్ల నుంచి మార్చిలో రోజుకు 1.6 మిలియన్ బ్యారెళ్లకు పడిపోయింది. కువైట్‌లో 53శాతం, యూఏఈలో 44 శాతం, సౌదీ అరేబియా 23 శాతం ఉత్పత్తి తగ్గిపోయింది. ఇక చమురు సరఫరాలో కీలకమైన పైప్‌లైన్ ఇరాన్ దాడుల్లో దెబ్బతినడంతో రోజూవారీ 7 మిలియన్ల బ్యారెళ్ల నుంచి 7 లక్షల బ్యారెళ్లకు పడిపోయిందని సౌదీ మీడియా వెల్లడించింది. మొత్తంగా ఒపెక్ దేశాలు చేసే ఉత్పత్తి 27 శాతం మేర కుంగింది. ఇదిలాఉంటే.. హ్మూజ్ జలసంధిని దిగ్బంధించాలన్న అగ్రరాజ్యం అమెరికా నిర్ణయాన్ని చైనా తీవ్రంగా తప్పుబట్టింది. జలసంధిలో తమ నౌకల కార్యకలాపాలు కొనసాగుతున్నాయని వెల్లడించింది. అందుకు తగ్గట్టే ట్రంప్ హెచ్చరికలను పట్టించుకోకుండా.. అమెరికా ఆంక్షలున్న చైనా ట్యాంకర్ హర్మూజ్‌ను దాటింది. మరిప్పుడు దీనిపై యూఎస్ నౌకాదళం ఎలా స్పందిస్తుందో తెలియాల్సి ఉంది. మొత్తంగా ఈ దోబూచులాట ఆగాలి. చమురు దేశాలు స్వేచ్ఛగా వాణిజ్యం చేసుకునే స్థితి రావాలి. అప్పుడే ప్రపంచంలో శాంతి వస్తుంది. ట్రంప్ కూడా మూర్ఖంగా ముందుకు వెళ్లకుండా ప్రపంచశాంతికి కట్టుబడి ఉండాలి.

# లౌకిక రాజ్యాంగానికి ముప్పు

### ప్రజాతంత్ర వాదులంతా కాపాడుకోవాలి... అంబేడ్కర్ జయంతి వేడుకల్లో సిపిఎం కార్యదర్శి

**విజయవాడ,ఏప్రిల్14(ఆర్ఎన్ఎ):** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ నాయకత్వంలో తయారైన లౌకిక రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని సిపిఐయం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. మతోన్మాదుల పాలనలో రాజ్యాంగం ఈ రోజు తీవ్రమైన ప్రమాదంలో పడిందని అన్నారు. రాజ్యాంగంలో ఉన్నటువంటి మౌలికమైన లౌకికవాదమే ప్రమాదంలో పడిందన్నారు. దాని పరిరక్షణ కోసం, కాపాడుకునేందుకు మొత్తం ప్రజాతంత్ర వాదులు సామాజిక వేత్తలు అందరూ ఐక్యమై ముందుకు రావాలని కోరారు. అంబేద్కర్ జయంతి సందర్భం గా మంగళవారం ఉదయం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ . మత సామరస్యం దెబ్బతింటోందని, మతం పేరుతో దళితుల్లో చీలికలు తీసుకొచ్చి హిందువులు క్రైస్తవులు అనే పేరుతో చీలికలు తెస్తున్నారని విమర్శించారు. ఈరోజు క్రైస్తవుల మీద దళిత క్రైస్తవుల మీద దాడులు జరగడం అన్యాయమన్నారు. మన రాష్ట్రం ఇంతవరకు శాంతి సామరస్యాలతో ఉందని, అయితే క్రైస్తవులకి ముస్లింలకి వ్యతిరేకంగానూ, మైనారిటీలని అణచివేసేందుకు కుట్రపూరిత చర్యలకు దిగుతున్నారని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వమే దీనికి ప్రోత్సాహం ఇవ్వడం బాధాకరమన్నారు. రాజ్యాంగం మీద ప్రమాణం చేసి మంత్రులు అధికారంలోకి వచ్చినటువంటి వాళ్ళు ఈ మత సామరస్యాన్ని కాపాడటానికి లౌకికవాదాన్ని కాపాడడానికి ప్రజాస్వామ్యాన్ని కాపాడడానికి ముందుకు రావాలి అని తెలిపారు. అలాగే కుల నిర్మూలన కోసం పట్టుదలతో పని చేయాలని పిలుపునిచ్చారు. కుల ఆస్తిత్వం ఉన్నంత కాలం కుల నిర్మూలన సాధ్యం కాదని బాబాసాహెబ్ అంబేద్కర్ కుండ బద్దలు కొట్టినట్టు చెప్పారన్నారు. ఈరోజు అనేక జిల్లాల్లో కులాంతర వివాహాలు చేస్తున్నవాళ్ళని సొంత కుటుంబీకులే హత్యలు చేస్తున్నారని, పరువు పేరుతో ఈ హత్యల నుండి కాపాడటానికి కులాంతర వివాహాలు చేసుకున్న వాళ్ళకి రక్షణ కల్పించడానికి ఒక ప్రత్యేక చట్టం కూడా చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. అలాగే దళిత క్రిస్టియన్ల మీద జరుగుతున్న దాడులను ఎదుర్కొనేందుకు దళిత క్రిస్టియన్ల అందరిని కూడా ఎస్సీలుగానే గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐయం రాష్ట్ర కమిటీ సభ్యులు ఆంధ్ర మాల్యాద్రి, జె. జయరాం, యు. వి. రామరాజు పాల్గొన్నారు.



# భారత ప్రజాస్వామ్య పటిష్టతకు అంబేడ్కర్ కృషి

### ఆయన రాజ్యాంగంతో ఐక్యంగా దేశం అభివృద్ధి... జయంతి వేడుకల్లో మాజీమంత్రి హరీష్ రావు



**సిద్దిపేట,ఏప్రిల్14(ఆర్ఎన్ఎ):** ప్రపంచంలోనే భారత్ అతి పెద్ద ప్రజాస్వామిక దేశంగా ఉందంటే డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రచించిన రాజ్యాంగ స్ఫూర్తి వల్లేనని ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అన్నారు. ప్రస్తుతం చాలా దేశాలు ముక్కలవుతున్నాయని, అంతర్గత యుద్ధాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. భారతదేశంలో 28 రాష్ట్రాలు ఉన్నా దేశం ఒక్కటిగా వర్ధిల్లుతుందన్నారు. అందుకు అంబేడ్కర్ రచించిన రాజ్యాంగమే కారణమన్నారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా సిద్దిపేట రూరల్ మండలం తడకపల్లిలో బాబాసాహెబ్ విగ్రహాన్ని హరీశ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ కొందరివాడు కాదని.. అందరి వాడని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరీశ్ రావు మాట్లాడుతూ..'చాలా దేశాలు విడిపోతున్నాయి. అంతర్యుద్ధాలతో సతమతమవుతున్నాయి. స్వాతంత్య్రం వచ్చి ఇన్నేళ్లయినా దేశం ఒక్కటిగానే ఉంది. అందుకు అంబేడ్కర్ మహానుభావుడే కారణం. అమెరికా లాంటి అభివృద్ధి చెందిన దేశాల్లో మహిళలకు ఓటు హక్కు రావడానికి చాలా దశాబ్దాలు పట్టింది. కానీ, మన రాజ్యాంగంలో మహిళలు, పురుషులు, కోటీశ్వరులు, పేదవారనే తేడా లేకుండా అంబేడ్కర్ అందరికీ ఓటు హక్కు కల్పించి ప్రజాస్వామ్య స్ఫూర్తికి నాంది పలికారని గుర్తు చేశారు. ఆయన చాలా పేద కుటుంబంలో జన్మించారు. యువత బాబాసాహెబ్‌ను చూసి స్ఫూర్తి పొందాలి. అణగారిన వర్గాల కోసం ఆయన కృషి చేశారు. దళితుల అభ్యున్నతి కోసం దళిత బంధు పథకాన్ని మాజీ సీఎం కేసీఆర్ తెచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ డిక్లరేషన్ పెట్టి రెండున్నర ఏళ్లయినా ఒక్క హామీ అమలు చేయలేదు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వక మధ్యలోనే చదువులు ఆగిపోతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎస్సీ కార్పొరేషన్‌ను డమ్మీ చేశారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక అంబేడ్కర్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకం ఆగిపోయింది. సెక్రటేరియట్‌కి అంబేడ్కర్ పేరు పెట్టాం. దేశంలో ఏ రాష్ట్రం అలా చేయలేదు. అంబేడ్కర్ ఆలోచనతోనే తెలంగాణ వచ్చింది. 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహాన్ని కేసీఆర్ పెట్టారని రేవంత్ రెడ్డి ఆ విగ్రహానికి కనీసం పూలమాల కూడా వేయడం లేదని అన్నారు.

# నోయిడా అల్లర్ల వెనక పాక్ హస్తం

- అల్లర్లకు పాల్పడ్డ 300 మంది కార్మికుల అరెస్టు
- యూపి కార్మిక శాఖ మంత్రి అనిల్ రాజ్‌భర్ వెల్లడి

**లక్నో,ఏప్రిల్14(ఆర్ఎన్ఎ):** నోయిడాలోని పలు ప్రాంతాల్లో హింసాత్మక ఘటనలకు పాల్పడిన 300 మంది కార్మికులను పోలీసులు అరెస్టు చేశారు. మరో 100 మందిని విచారణ నిమిత్తం అదుపులోకి తీసుకున్నారు. వేతనాల పెంపు, 8 గంటల పని కోసం సోమవారం కార్మికులు చేపట్టిన నిరసన హింసాత్మకంగా మారింది. నోయిడాలోని ఫేజ్–2, సెక్టార్ 60, సెక్టార్ 62, సెక్టార్ 84 సహా పలు ప్రాంతాల్లో కార్మికులు ఆందోళనకు దిగారు. పలు వాహనాలను తగులపెట్టి.. భద్రతా సిబ్బందిపై రాళ్లు రువ్వారు. జాతీయ రహదారి –9 సహా పలు రోడ్లను దిగ్బంధించారు. దీంతో నోయిడా– ఢిల్లీ సరిహద్దుల్లో తీవ్ర ట్రాఫిక్ సమస్య తలెత్తింది. నిరసనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు బాష్పవాయువులు సైతం ప్రయోగించారు. అయితే, కార్మికుల హింసాత్మక ఘటనలపై ఉత్తర ప్రదేశ్ కార్మిక శాఖ మంత్రి అనిల్ రాజ్‌భర్ స్పందించారు. దాడిని పక్కా ప్రణాళిక ప్రకారం చేసిన హింసగా అభివర్ణించారు. పాకిస్థాన్ ఉగ్రవాదులతో సంబంధాలున్నాయనే ఆరోపణలపై ఇటీవల నోయిడా, మీరట్‌లలో నలుగురు అనుమానితులు అరెస్టయిన విషయాన్ని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. నిన్నటి దాడికి పాకిస్థాన్‌తో సంబంధం ఉందేమోనని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. ఆ కోణంలో అధికారులు దర్యాప్తు చేస్తున్నారని పేర్కొన్నారు. అస్థిరతను సృష్టించే ఉద్దేశంతోనే ఈ ఘటన జరిగి ఉండొచ్చని ప్రాథమిక విచారణలో తేలిందని మంత్రి రాజ్‌భర్ చెప్పారు. రాష్ట్రంలో అస్థిరతను సృష్టించేందుకు దేశ వ్యతిరేక శక్తులు ప్రయత్నిస్తున్నాయని మంత్రి ఆరోపించారు. ముజఫర్‌నగర్‌లో ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కార్యక్రమానికి అంతరాయం కలిగించే కుట్రలో భాగంగానే ఈ అల్లర్లు జరిగి ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేశారు. కార్మికులు ప్రశాంతంగా ఉండాలని, రెచ్చగొట్టే చర్యలకు, తప్పుడు సమాచారానికి ప్రభావితం కాకూడదని విజ్ఞప్తి చేశారు. కార్మికుల సమస్యలు వినేందుకు ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన హామీ ఇచ్చారు. మరోవైపు ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఉన్నతాధికారులు నోయిడాకు చేరుకుని కార్మికులతో సంప్రదింపులు జరుపుతున్నారని మంత్రి రాజ్ భర్ తెలిపారు.

# అదుపుతప్పి కారు బోల్తా

### ఇద్దరు యువకుల దుర్మరణం

**కడప,ఏప్రిల్14(ఆర్ఎన్ఎ):** జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. కారు అదుపుతప్పి బోల్తా పడిన ఘటనలో ఇద్దరు యువకులు ప్రాణాలు కోల్పోయారు. సోమవారం ఈ సంఘటన చోటుచేసుకుంది. పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో తేలిన వివరాల మేరకు.. అట్లూరు గోపవరం మండలానికి చెందిన చెన్నకేశవులు, శివచందులు కారులో ప్రయాణిస్తున్నారు. బద్వేల్ పట్టణ శివారులోని మడకలవారిపల్లె దగ్గర కారు అదుపుతప్పి బోల్తా పడింది. దీంతో కారులో ప్రయాణిస్తున్న చెన్నకేశవులు, శివచందు తీవ్ర గాయాలపాలయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. స్థానికుల సాయంతో గాయపడ్డ ఇద్దరినీ దగ్గరలోని ఆస్పత్రికి తరలించారు. వారిని పరీక్షించిన వైద్యులు అప్పటికే చనిపోయినట్లు ధ్రువీకరించారు. పోలీసులు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# యూపిలో కార్మికుల కనీస వేతనంపై 3వేలు పెంపు

### కార్మికుల ఆందోళన నేపథ్యంలో ప్రభుత్వం నిర్ణయం

**లక్నో,ఏప్రిల్14(ఆర్ఎన్ఎ):** ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం మంగళవారం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో కార్మికుల కనీస వేతనాలను రూ.3వేలు వరకు పెంచుతున్నట్లు ప్రకటించింది. కనీస వేతనం పెంచాలంటూ నోయిడా , ఘజియాబాద్‌లోని కార్మికులు చేపట్టిన నిరసనలు హింసాత్మకంగా మారిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే రాష్ట్ర ప్రభుత్వం తాజాగా నిర్ణయం తీసుకుంది. నోయిడా, ఘజియాబాద్‌లలోని నైపుణ్యం లేని కార్మికుల నెలవారీ వేతనాలు రూ.11,313 నుంచి రూ.13,690కి పెంచింది. ఇవి ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వస్తాయని వెల్లడించింది. ఇతర రంగాల కార్మికులకు కూడా వేతనాలు పెంచుతున్నట్లు పేర్కొంది. అయితే, మున్సిపల్ కార్పొరేషన్లు, జిల్లాల్లో ఈ వేతన పెంపు వేరువేరుగా ఉంటుందని స్పష్టంచేసింది. ఇది తాత్కాలిక నిర్ణయం మాత్రమేనని.. వేతన మండలి సమగ్ర సమీక్ష తర్వాత దీనిపై పూర్తి నిర్ణయం తీసుకోనున్నట్లు వెల్లడించింది. నోయిడాలో మంగళవారం కూడా ఆందోళనలు చెలరేగాయి. తక్కువ వేతనాలకు వ్యతిరేకంగా ఆందోళనలు చేస్తున్న కార్మికులు, పోలీసుల మధ్య ఘర్షణ జరిగింది. ఈ క్రమంలో కొందరు రాళ్ల దాడికి పాల్పడ్డారు. రంగంలోకి దిగిన పోలీసులు నిరసనకారులను చెదరగొట్టి ఆ ప్రాంతాన్ని ఖాళీ చేయించారు. వేతనాలు పెంచాలంటూ సోమవారం నోయిడాలో వేల మంది కార్మికులు ఆందోళన చేపట్టారు.

కొంతసేపటికే అవి హింసాత్మకంగా మారాయి. పోలీసుల పైకి రాళ్లు రువ్వడంతో సహా కార్లు తగలబెట్టడం, రహదారులను దిగ్బంధించడం వంటివి చోటుచేసుకున్నాయి. పరిశ్రమలోని సీసీటీవీ దృశ్యాల ఆధారంగా హింసాత్మక ఘటలనకు పాల్పడిన 300 మందికి పైగా నిరసనకారులను పోలీసులు అరెస్టు చేశారు. మరో 100 మందిని విచారణ కోసం అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనలపై అధికారులు దర్యాప్తు ప్రారంభించారు. కాగా.. ఇక్కడ ఇటీవల పాకిస్థాన్ ఉగ్రవాదులతో సంబంధాలున్నాయనే ఆరోపణలతో కొందరు వ్యక్తుల అరెస్టులు జరిగాయి. ఈ క్రమంలో తాజా ఘర్షణల్లో పాక్ ప్రమేయం ఉందేమోనన్న కోణంలో కూడా దర్యాప్తు చేస్తున్నామని ఉత్తరప్రదేశ్ కార్మికశాఖ మంత్రి అనిల్ రాజ్‌భర్ పేర్కొన్నారు.

# అతిపెద్ద అంబేడ్కర్ విగ్రహం ఘనత కెసిఆర్‌దే

### గురుకులాల్లో రణ మృదంగం మోగుతోంది... అంబేడ్కర్ జయంతి వేడుకల్లో బిఆర్ఎస్ నేత కెటిఆర్

**హైదరాబాద్,ఏప్రిల్14(ఆర్ఎన్ఎ):** బీఆర్ఎస్ కార్యాలయంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ.. పోరాడితే పోయేదేమీ లేదన్న శ్రీశ్రీ చెప్పిన మాట నిజం అయిందని.. ప్రపంచంలోనే అతిపెద్ద అంబేడ్కర్ విగ్రహాన్ని కేసీఆర్ ఏర్పాటు చేశారని తెలిపారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహానికి సంకెళ్లు వేసి బందీ చేసిందని ఆరోపించారు. ఈసారి బందీ చేస్తే సంకెళు బద్దలు కొడతామని పిలుపు ఇచ్చిన వెంటనే విగ్రహాన్ని ఓపెన్ చేశారని వ్యాఖ్యానించారు. అంబేడ్కర్ తత్వం 'బోధించు, సమీకరించు, పోరాడు'తోనే కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని కేటీఆర్ పేర్కొన్నారు. గురుకులాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. గురుకులాల్లో మరణ మృదంగం మోగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అంబేడ్కర్‌ను రాజకీయ అవసరాలకు మాత్రమే వాడుకుంటోంది తప్ప.. ఎన్నడూ నిజమైన గౌరవం ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నంత కాలం అంబేడ్కర్‌కు భారతరత్న ఇవ్వలేదన్నారు. అంబేడ్కర్ అభయ హస్తం పథకాన్ని అమలు చేయకుండా ఆయనను అగౌరవపరుస్తున్నారని ఆరోపించారు. దళిత బంధు లాంటి పథకాలను తీసుకొచ్చిన కలేజా ఉన్న నాయకుడు కేసీఆర్ అని కేటీఆర్ కొనియాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ప్రభుత్వ కాంట్రాక్టుల్లో అవకాశాలు ఇస్తామని కాంగ్రెస్ మోసం చేసిందని మాజీ మంత్రి విమర్శించారు. లక్షన్నర కోట్ల కాంట్రాక్టుల్లో 72 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇచ్చారా అని ప్రశ్నించారు. మూసీ కాంట్రాక్టు ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇస్తారా అని నిలదీశారు. కాంగ్రెస్ మోసాలను రాష్ట్రంలోని ప్రతి దళిత, బీసీ, మైనార్టీ కుటుంబాలకు చేర్చి పోరాడాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. ఏప్రిల్ 20న జగిత్యాలలో జరిగే బహిరంగ సభకు కేసీఆర్ హాజరవుతాని ప్రకటించారు. కాంగ్రెస్ డిక్లరేషన్‌పై బహిరంగ సభలు నిర్వహించేలా ఎ÷–లాన్ చేసుకోవాలని సూచించారు. పార్లమెంట్ భవనానికి అంబేడ్కర్ పేరు పెట్టాలని బీజేపీని డిమాండ్ చేశామని.. అసెంబ్లీలో తీర్మానం కూడా చేశామని కేటీఆర్ తెలిపారు. బీజేపీ, కాంగ్రెస్ వాళ్లకు ఏ మాత్రం గౌరవం ఉన్నా స్పందించే వారన్నారు. కాంగ్రెస్, బీజేపీ దొందూ దొందే అని.. అంబేడ్కర్ అంటే గిట్టని వారే అని విమర్శించారు. అంబేడ్కర్‌ను కొందరి వాడుగా చిత్రీకరించే ప్రయత్నాలు జరుగుతున్నాయని.. మహాత్మా గాంధీ లాగే అంబేడ్కర్ అందరి వాడని స్పష్టం చేశారు. 'జై భీమ్, జై కేసీఆర్, జై తెలంగాణ' నినాదాలతో ముందుకు సాగుతామని కేటీఆర్ స్పష్టం చేశారు.



# ఎపి సీట్ల పెంపుతో ఉత్తరాదికే మేలు

### దక్షిణాది ప్రభావం తగ్గడం ఖాయం
### సిపిఎం ఎంపి జాన్ బ్రిట్టాస్

**న్యూఢిల్లీ,ఏప్రిల్14(ఆర్ఎన్ఎ):** మహిళా రిజర్వేషన్ చట్టానికి సవరణల కోసం కేంద్రం ఏర్పాటు చేయనున్న పార్లమెంటు ప్రత్యేక సమావేశాలపై సిపిఎం ఎంపి జాన్ బ్రిట్టాస్ స్పందించారు. ఈ సవరణలతో దక్షిణ భారత దేశం కంటే ఉత్తర భారత దేశానికి ఎక్కువ ప్రయోజనం కలుగుతుందని చెప్పారు. దక్షిణాది రాష్ట్రాలకు 63 నుంచి 65 లోకసభస్థానాలు పెరిగితే, ఉత్తరాది రాష్ట్రాలకు కనిష్ఠంగా 200కు పైగా సీట్లు పెరుగుతాయని, దీంతో జాతీయ రాజకీయాల్లో ఉత్తరాది రాష్ట్రాల ప్రభావం గణనీయంగా పెరుగుతుందని అన్నారు. దక్షిణాది రాష్ట్రాల ప్రభావం గణనీయంగా తగ్గుతుందని చెప్పారు. లోక్‌సభ సీట్లను 543 నుంచి 816 స్థానాలకు పెంచే లక్ష్యంతో రాజ్యాంగ సవరణ బిల్లును ప్రవేశపెట్టడానికి ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలను కేంద్రం ఏర్పాటు చేయనున్న సంగతి తెలిసిందే. ఈ విషయంలో ముందునుంచి తమిళనాడు, కేరళ, తెలంగాణ రాష్ట్రాలు నిరసిస్తున్నాయి. దక్షిణాదిపై కుట్రగా అభివర్ణిస్తున్నాయి.

# 'డిలేయ్‌డ్ ట్యానింగ్'.. అదేపనిగా సూర్యకాంతిలో ఉంటే మాత్రం ఇక అంతే!

మన మనుగడకు ఎండ ఎంతో అవసరం. కానీ అందులోని అల్ట్రా వయొలెట్ కిరణాలతో మాత్రం చర్మానికి హాని జరుగుతుంది, అలా ఇవి ఎప్పుడూ నివారించలేని ముప్పులా మనల్ని వెంటాడుతూనే ఉంటాయి. పైగా రాబోయేది వేసవి. ఈ సీజన్‌లో ఎండ తీవ్రత ఎక్కువయ్యేకొద్దీ అల్ట్రావయొలెట్ కిరణాల తాకిడి కూడా క్రమంగా పెరిగిపోతూ ఉంటుంది. వాటితో హాని ఎలా, ఎందుకు కలుగుతుందన్న విషయాలు తెలుసుకుందాం. అల్ట్రావయొలెట్ కిరణాలు సూర్యకాంతి నుంచి భూ వాతావరణంలోకి ప్రవేశిస్తాయి. వీటిని సంక్షిప్తంగా యూవీ అంటారు. ఇందులో యూవీఏ, యూవీబీ, యూవీసీ అని మూడు రకాలు ఉంటాయి. సూర్యకాంతి తీవ్రంగా ఉన్నప్పుడు భూమి వాతావరణంలో యూవీఏ, యూవీబీ రెండూ ప్రవేశిస్తాయి. అవి మన చర్మానికి తగిలినప్పుడు కేవలం 5 శాతం మాత్రమే వెనకకు వెళ్తాయి. కొన్ని చెదిరిపోతాయి. చాలా భాగం చర్మంలోకి ఇంకిపోతాయి. చర్మంలోని 'ఎపిడెర్మిస్' పొరలో ఉండే డీఎన్‌ఏ, ఆర్‌ఎన్‌ఏ, ట్రిప్టోఫాన్, టైరోజిన్, మెలనిన్‌లు ఆ కిరణాలను చర్మంలోకి ఇంకిపోయేలా చేస్తాయి. తర్వాత అవి చర్మంలోని మరో పొర 'డెర్మిస్'ను తాకుతాయి. ఈ క్రమంలో అల్ట్రావయొలెట్ కిరణాలు గ్రహించిన ప్రతి డీఎన్‌ఏలో ఎంతోకొంత మార్పు వస్తుంది. ఆ మార్పు తీవ్రమైనప్పుడు దుష్ప్రభావాలు కనిపిస్తాయి.

### దుష్ప్రభావాలివే...

మామూలుగానైతే ఇంట్లో ఉన్నవారిపై అల్ట్రావయొలెట్ కిరణాల దుష్ప్రభావం ఉండదనుకుంటాం. బయటితో పోలిస్తే ఇన్‌డోర్‌లో తక్కువే అయినా... వాటి దుష్ప్రభావాలు ఎంతోకొంత ఉండనే ఉంటాయి. ఆకాశంలో మబ్బులు ఉన్నప్పుడు 'యూవీ' కిరణాల తీవ్రత కాస్త తక్కువగా ఉంటుంది. ఇళ్లలోని ట్యూబ్‌లైట్స్, ఎలక్ట్రిక్ బల్బుల నుంచి కూడా దాదాపు 5 శాతం వరకు రేడియేషన్ ఉంటుంది. అన్నట్టు... భూమధ్యరేఖ, ఉష్ణమండల ప్రాంతాల్లో యూవీ కిరణాల ప్రభావం ఎక్కువ అనుకుంటాం కదా. అది వాస్తవం కాదు. నిజానికి మంచుతో ఉన్న ప్రాంతాల్లోనే ఎక్కువ. భూమధ్యరేఖ దగ్గర, అలాగే ఎత్తుకు పోయిన కొద్దీ, వేసవి ముదురుతున్న కొద్దీ, వాతావరణంలో మబ్బులు లేకుండా నీలం రంగు ఆకాశం ఉన్నప్పుడూ వాటి తీవ్రత పెరుగుతుంది.



### వేర్వేరు ప్రదేశాల్లో అల్ట్రా వయొలెట్ కిరణాల తీవ్రత...

✓మంచులో ... 85శాతం వరకూ, ✓ఇసుకలో ... 25శాతం, మిలమిల మెరుస్తున్న నీళ్లలో: 5 శాతం... అల్ట్రా వయొలెట్ కిరణాలకు ఎక్స్‌పోజ్ కావడం వల్ల మనకు... సన్ బర్న్స్ ✓సన్ ట్యానింగ్, చర్మం మందంగా మారడం, గోళ్లకు నష్టం కావడం, వాస్తవ వయసు కంటే పెద్దగా కనిపించడం వంటి అనర్థాలు ఏర్పడతాయి.

### చర్మానికి జరిగే అనర్థాలు

సన్‌బర్న్స్ గురించి చెప్పాలంటే... తొలుత అల్ట్రా వయొలెట్ కిరణాల ప్రభావం కణాల్లోని డీఎన్‌ఏ పై పడుతుంది. మొదట చర్మం వేడెక్కుతుంది. తర్వాత ఎర్రబారుతుంది. ఆరుబయటకు వెళ్లినప్పుడు ఆ ప్రభావం నేరుగా ఎండ పడే చోట... అంటే... ముఖంపై, చేతులపై త్వరగా కనిపిస్తుంది. తెల్లటి చర్మం ఉన్నవారిలో సన్‌బర్న్స్ త్వరగా కనిపిస్తాయి. మన దేశవాసుల్లో సన్‌బర్న్స్ కాస్త తక్కువే. ట్యానింగ్ విషయానికి వస్తే.. సూర్యకాంతి తగిలిన కొద్దిసేపట్లోనే చర్మం రంగుమారిపోతుంది. అది కొద్ది నిమిషాల నుంచి కొద్ది గంటల పాటు అలాగే ఉంటుంది. దీన్నే 'ఇమ్మీడియెట్ ట్యానింగ్' అంటారు. ఇలా మారిన రంగు తాత్కాలికంగానే ఉంటుంది. కానీ అదేపనిగా సూర్యకాంతిలో ఉండేవారిలో రంగు మారే ప్రక్రియ సుదీర్ఘకాలం కొనసాగుతుంది. అలా మారింది కాస్తా... చాలాకాలం ఉంటుంది. దీన్నే 'డిలేయ్‌డ్ ట్యానింగ్' అంటారు. అటు తర్వాత అలా చాలాకాలం పాటు సూర్యకాంతికి అదేపనిగా ఎక్స్‌పోజ్ అయినవారిలో చర్మం మందంగా మారుతుంది. ఇలా కావడాన్ని 'హైపర్‌ప్లేషియా' అంటారు. తెల్లగా ఉన్నవారిలో ఈ ప్రభావం సుస్పష్టంగా కనిపిస్తుంది. చర్మంతో పాటు గోళ్లకు నష్టం జరుగుతుంది. అల్ట్రావయొలెట్ కిరణాలతో గోళ్లకు జరిగే అనర్థాన్ని వైద్యపరిభాషలో దీన్ని 'ఒనైకోలైసిస్' అంటారు.

### అన్నీ నష్టాలేనా?

అల్ట్రా వయొలెట్ కిరణాల వల్ల అంతా అనర్థమేననీ, అవి పూర్తిగా ప్రమాదకరమేనని అనుకోడానికీ వీల్లేదు. కొన్ని విషయాలు/రంగాల్లో వాటితోనూ ఉపయోగాలు ఉంటాయి. ఉదాహరణకు...✓విటమిన్ డి ఉత్పత్తికి : అల్ట్రా వయొలెట్ కిరణాలకు ఎక్స్‌పోజ్ కాకపోతే అసలు విటమిన్-డి ఉత్పత్తే జరగదు. ఇది ఎముకల బలానికీ, వ్యాధినిరోధక వ్యవస్థ పటిష్టంగా ఉండటానికీ, అనేక జీవక్రియలకూ ఎంతగానో అవసరం. ఎముకల బలానికి అవసరమైన క్యాల్షియమ్ మెటబాలిజమ్, ఎముకల పెరుగుదలకూ, నాడీ వ్యవస్థ సరిగా పనిచేయడానికీ, ఇన్సులిన్ ఉత్పత్తికీ కొంతమేరకు అల్ట్రా వయొలెట్ కిరణాలు అవసరం. కొన్ని చికిత్సల్లో : సోరియాసిస్, విటిలిగో, ఎగ్జిమా వంటివాటి చికిత్సలకు.✓నవజాత శిశువులో : పుట్టుకామెర్లు (జాండీస్) తగ్గించడం కోసం కూడా ఉపయోగిస్తారు.

## డేటా వినియోగంపై బాబు ప్రత్యేక దృష్టి

### డేటా డ్రివెన్ డిసిషన్ మేకింగ్‌పై ఉన్నతస్థాయి సమీక్ష



**అమరావతి, ఏప్రిల్ 14 (ఆర్‌ఎన్‌ఎ):** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సచివాలయంలో రియల్ టైమ్ గవర్నెన్స్ (సమావేశం జరిగింది. వెలగపూడి సచివాలయంలోని ఆర్‌టిజిఎస్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన ఈ సమావేశంలో డేటా డ్రివెన్ డిసిషన్ మేకింగ్‌పై ఉన్నతస్థాయి చర్చ జరిగింది. పాలనలో డేటా వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించిన సీఎం, రియల్ టైమ్ గవర్నెన్స్ వ్యవస్థ పనితీరును సమీక్షించారు. ముఖ్య శాఖల కార్యదర్శులతో పాటు ÷నాన్స్, ఎ÷-లానింగ్, వెల్ఫేర్ శాఖల అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డేటా లేక్ నిర్మాణం, టెక్నాలజీ వినియోగం, డేటా అనలిటిక్స్ ద్వారా నిర్ణయాలు తీసుకునే విధానాలపై చర్చించారు. పాలనలో టెక్నాలజీ వినియోగాన్ని మరింత పెంచాల్సిన అవసరం ఉందని సీఎం అభిప్రాయపడ్డారు. వివిధ సంస్థల ప్రతినిధులతో పాటు డిజిటల్ కార్పొరేషన్, ట్రికోర్, వాసర్ ల్యాబ్స్ ప్రతినిధులు కూడా సమావేశంలో హాజరయ్యారు. అన్న క్యాంటీన్ ట్రస్ట్, గ్రామ-వార్డు సచివాలయాల అధికారులు కూడా పాల్గొన్నారు. డేటా అనలిటిక్స్ ఆధారంగా నిర్ణయాలు తీసుకునే దిశగా చర్యలు చేపట్టాలని సీఎం అధికారులకు సూచించారు. అలాగే సంబంధిత అన్ని శాఖలు పరస్పరం సమన్వయంతో పని చేయాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశర చేశారు.

## కేబినేట్ ఎజెండా లీక్‌పై చర్యలు

### వాట్సాప్, సోషల్ మీడియా ద్వారా పంపిణీకి బ్రేక్

**అమరావతి,ఏప్రిల్14(ఆర్‌ఎన్‌ఎ):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర మంత్రివర్గ సమావేశాల నిర్వహణలో పారదర్శకత, సమయపాలనను పెంచే దిశగా కీలక నిర్ణయాలు తీసుకుంది. కేబినెట్ ఎజెండా తయారీ, మెమోల సమర్పణకు సంబంధించి నూతన టైమ్‌లైన్స్‌ను విధిస్తూ ప్రభుత్వం తాజా ఉత్తర్వులు జారీ చేసింది. ఇకపై కేబినెట్ సమావేశం జరగడానికి ఒకరోజు ముందు ఉదయం 11 గంటల లోపు అన్ని శాఖల మంత్రులు/అధికారులు తమ ప్రతిపాదనలను సమర్పించాల్సి ఉంటుంది. నిర్ణీత గడువు దాటిన తర్వాత వచ్చే ఎటువంటి ప్రతిపాదనలను ఎజెండాలో చేర్చబోమని ప్రభుత్వం స్పష్టం చేసింది. శాఖల నుంచి వచ్చిన ప్రతిపాదనలను పరిశీలించిన అనంతరం, ముఖ్యమంత్రి ఆమోదంతో కేబినెట్ ఎజెండాను ÷నైలైజ్ చేస్తారు. అత్యంత అసాధారణమైన లేదా అత్యవసరమైన అంశాలను మాత్రమే ముఖ్యమంత్రి అనుమతితో 'టేబుల్ ఐటమ్స్' (÷జీశ్మీ÷ ఎబి।పబ) గా చివరి నిమిషంలో చర్చకు అనుమతిస్తారు. ప్రభుత్వ రహస్యాల భద్రత, పారదర్శకతను దృష్టిలో ఉంచుకుని, ఎజెండా పంపిణీ విధానంలో పెను మార్పులు చేశారు. ఇకపై కేబినెట్ ఎజెండాను వాట్సాప్ లేదా ఇతర సోషల్ మీడియా గ్రూపుల ద్వారా పంపిణీ చేయకూడదని ప్రభుత్వం నిర్ణయించింది. పూర్తి సమాచారాన్ని పోర్టల్ ద్వారా మాత్రమే మంత్రులకు, సంబంధిత అధికారులకు అందుబాటులో ఉంచుతారు. గతంలో ఎజెండా తయారీలో జరుగుతున్న జాప్యాన్ని నివారించేందుకు ఈ కఠిన నిబంధనలు అమలులోకి తెచ్చారు. దీనివల్ల మంత్రులకు కూడా చర్చించాల్సిన అంశాలపై ముందుగానే పూర్తి అవగాహన ఏర్పడే అవకాశం ఉంటుంది. పాలనలో వేగం పెంచడం, సాంకేతికతను జోడించడం ద్వారా నిర్ణయాల పక్రియను మరింత పటిష్టం చేయడమే ఈ మార్పుల వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశం. అన్ని శాఖల కార్యదర్శులు ఈ నూతన మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని ప్రభుత్వం మెమోలో ఆదేశించింది.

## ఇకపై నిధి పోర్టల్ ద్వార ఆపెన్షన్ల పంపిణీ

### ఎపి ప్రభుత్వం కీలక నిర్ణయం

**అమరావతి,ఏప్రిల్14(ఆర్‌ఎన్‌ఎ):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెన్షన్ల మంజూరు పక్రియలో పారదర్శకతను పెంచేందుకు, జాప్యాన్ని తగ్గించేందుకు మరో కీలక అడుగు వేసింది. ఇకపై రాష్ట్రంలోని అన్ని రకాల పెన్షన్ కేసులను నిధి పోర్టల్ ద్వారా మాత్రమే ప్రాసెస్ చేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఫిజికల్ అప్లికేషన్లకు స్వస్తి చెప్పి, మే 1 నుంచి ఈ కొత్త రూల్ అమలు చేయబోతోంది. ప్రస్తుతం కొనసాగుతున్న కాగితపు దరఖాస్తుల విధానానికి ప్రభుత్వం గడువు విధించింది. ఏప్రిల్ 30, 2026 వరకు అందిన ఫిజికల్ పెన్షన్ ప్రపోజల్స్‌ను మాత్రమే అధికారులు అంగీకరిస్తారు. మే 1, 2026 నుంచి ఎటువంటి పేపర్ అప్లికేషన్లను స్వీకరించబోమని ప్రభుత్వం చెప్పింది. ఆ తేదీ తర్వాత వచ్చే పెన్షన్ దరఖాస్తులన్నీ తప్పనిసరిగా నిధి పోర్టల్ ద్వారానే ఆన్‌లైన్‌లో సమర్పించాల్సి ఉంటుంది. వివిధ శాఖల్లో ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న ఫిజికల్ దరఖాస్తులన్నింటినీ ఏప్రిల్ 30లోపు సంబంధిత కార్యాలయాలకు సమర్పించాలని అధికారులను ప్రభుత్వం ఆదేశించింది. పెన్షన్ ప్రాసెసింగ్‌లో వేగం పెంచడమే లక్ష్యంగా తెచ్చిన ఈ డిజిటల్ విధానం వల్ల పలు ప్రయోజనాలు ఉన్నాయి. ÷ల్ ఏ స్టేజ్‌లో ఉందో అభ్యర్థులు ఆన్‌లైన్‌లోనే తెలుసుకోవచ్చు. కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా, డిజిటల్ పద్ధతిలో వేగంగా ఆమోదం పొందే అవకాశం ఉంటుంది. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా లబ్దిదారులకు సేవలు అందుతాయి. ఈ కొత్త విధానంపై అన్ని ప్రభుత్వ శాఖల అధిపతులకు, జిల్లా అధికారులకు ప్రభుత్వం కీలక సూచనలు చేసింది. ఉద్యోగులు పదవీ విరమణ పొందే ముందే వారి పెన్షన్ పేపర్లను నిధి పోర్టల్‌లో అప్‌లోడ్ చేసేలా చర్యలు

## పోచారం గారు ఆర్థిక పరిస్థితి అర్థం చేసుకోండి

### టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు

**నిజామాబాద్,ఏప్రిల్14(ఆర్‌ఎన్‌ఎ):** రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదని, ఇబ్బందులు ఉన్న విషయం పోచారం శ్రీనివాస్ రెడ్డికి తెలుసని అన్నారు. కొంచెం ఓపిక పట్టాలని, త్వరలోనే అన్నీ సర్దుకుంటాయని స్పష్టం చేశారు. కేటీఆర్ రెండు విషయాలు స్పష్టంగా ఒప్పుకున్నారని.. దోపిడీ దౌర్జన్యం చేశామని అంగీకరించారని మహేశ్ విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ఎవరైనా పాదయాత్ర చేయవచ్చని.. స్వాగతిస్తామని తెలిపారు. అయితే పాదయాత్రలో ప్రజలకు వాస్తవాలు చెప్పాలని సూచించారు. గత



10 ఏళ్లలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఆర్థిక విధ్వంసానికి పాల్పడిందని టీపీసీసీ చీఫ్ ఆరోపించారు. సింగరేణిలో విద్యుత్ కొనుగోళ్లలో బీఆర్‌ఎస్ అవినీతి చెరిపేస్తే చెదిరేది కాదని వ్యాఖ్యానించారు. బీజేపీ, బీఆర్‌ఎస్‌లు కలిసి భారతీయ జనతా రాష్ట్ర సమితిగా మార్చినా తమకు ఇబ్బంది లేదని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి తిరుగు లేదని ధీమా వ్యక్తం చేశారు. కవితకు తమకు ఏంటి సంబంధం అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో ఎవరు పార్టీ పెట్టుకున్నా స్వాగతిస్తామన్నారు. వారి కుటుంబ వాటాల పంచాయితీని తమపై అంటగట్టవద్దని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.

## ఇద్దరు కొత్త బౌలర్ల హవా

### ఓటమిలోనూ రాజస్థాన్ రికార్డు






**హైదరాబాద్,ఏప్రిల్1(ఆర్‌ఎన్‌ఎ):** ఐపీఎల్ 2026లో భాగంగా సోమవారం హైదరాబాద్ వేదికగా జరిగిన మ్యాచ్ వీక్షకులకు థ్రిల్ ఇచ్చింది. గతంలో ఎప్పుడూ ఇలాంటి థ్రిల్ పొంది ఉండరు. కొత్త కుర్రాడుప్రఫుల్ హింగే తొలి బంతికి వైభవ్ సూర్యవంశీని ఔట్ చేయడం ఒక ఎత్తయితే...అదే ఓవర్‌లో మొత్తం మూడు వికెట్లు తీయడం మరో సంచలనంగా చూడాలి. ఈ మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ సన్‌రైజర్స్ హైదరాబాద్ చేతిలో 57 పరుగుల తేడాతో ఘోర పరాజయాన్ని ఎదుర్కొంది. ప్రఫుల్ హింగే (4 వికెట్లు), సకిబ్ హుస్సేన్ (4 వికెట్లు) అనే ఇద్దరు అరంగేట్రం పేసర్లు రాజస్థాన్ జైత్రయాత్రకు బ్రేకులు వేశారు. ఈ మ్యాచ్‌లో ఘోర ఓటమిని చవిచూసినప్పటికీ రాజస్థాన్ రాయల్స్ ఓ రికార్డును క్రియేట్ చేసింది. ఐపీఎల్ చరిత్రలో మొదటి 5 వికెట్లు 20 పరుగుల లోపే కోల్పోయిన తర్వాత కూడా 150 పరుగుల మార్క్‌ను దాటిన తొలి జట్టుగా రాజస్థాన్ రికార్డు సృష్టించింది. సన్ రైజర్స్ నిర్దేశిరచిన 217 పరుగుల లక్ష్య ఛేదనలో 9 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి.. పీకల్లోతు కష్టాల్లో పడింది. దీంతో గతంలో బెంగళూరు జట్టు పేరిట ఉన్న అత్యల్ప స్కోర్ 49 పరుగుల రికార్డును బ్రేక్ చేస్తుందేమోనని అంతా భావించారు. అయితే ఆ చెత్త రికార్డు మూటగట్టుకోకుండా జడేజా, ఫెరియెరా ప్రతిఘటించారు. వారిద్దరి పోరాటంతో రాజస్థాన్ 159 పరుగుల వరకు చేరుకోగలిింది. ఈ లెక్కన రాయల్స్ ఓటమిలోనూ చరిత్ర సృష్టించింది. 20 పరుగుల లోపు ఐదు వికెట్లు కోల్పోయిన ఏ జట్టు 150 పరుగుల మార్కును ఇప్పటి వరకు అందుకోలేదు. ఘోరంగా ఓడినప్పటికీ రాజస్థాన్ 150 మార్క్‌ను అందుకున్న తొలి జట్టుగా నిలిచింది. ఇక మ్యాచ్ విషయానికి వస్తే.. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్.. ఇషాన్ కిషన్ (91) మెరుపు ఇన్నింగ్స్‌తో నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 216 పరుగులు చేసింది. క్లాసెన్ (40) ఓ మోస్తరుగా రాణించగా.. ఆఖర్లో నితీశ్ కుమార్ రెడ్డి (28),సలీల్ అరోరా (24 నాటౌట్) బ్యాట్ ఝులిపించారు. అనంతరం 217 పరుగుల లక్ష్య ఛేదనలో హింగే, సకిబ్ ధాటికి రాజస్థాన్ రాయల్స్ విలవిల్లాడిపోయింది. ఆ జట్టు అతికష్టం మీద 19 ఓవర్లలో 159 పరుగులు చేసి ఆలౌటైంది. అయితే ఈ ఇద్దరు బౌలర్లు ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షించారు.

## గంజాయి అమ్ముతున్న టెక్కీ పట్టివేత

**హైదరాబాద్,ఏప్రిల్14(ఆర్‌ఎన్‌ఎ):** డబ్బు సంపాదించేందుకు అక్రమ మార్గం ఎంచుకున్నాడో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి. మరో వ్యక్తితో కలిసి నగరంలో గంజాయి విక్రయాలు మొదలుపెట్టాడు. ఆ ఇద్దరిని పోలీసులు తాజాగా అరెస్ట్ చేశారు. హైదరాబాద్‌లోని గచ్చిబౌలి నానక్‌రామ్ గూడలో గంజాయి విక్రయిస్తున్న ముఠా గుట్టురట్టయింది. సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ప్రేమానంద్ మల్లిక్, క్యాబ్ డ్రైవర్ విశాల్‌ను శేర్లింగంపల్లి ఎస్‌ఓటి, గచ్చిబౌలి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఒడిశాకు చెందిన రాఘవేంద్ర అనే వ్యక్తి నుంచి గంజాయి కొనుగోలు చేసి నగరంలో విక్రయిస్తున్నారు. పక్కా సమాచారంతో రంగంలోకి దిగిన పోలీసులు ప్రేమానంద్ మల్లిక్, డ్రైవర్ విశాల్‌ను అరెస్ట్ చేశారు. నిందితుల వద్ద నుంచి 2.6 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నిందితులిద్దరినీ రిమాండ్‌కు తరలించారు. కాగా వీరికి గంజాయి అమ్మిన రాఘవేంద్ర, ఆకాశ్ పరారీలో ఉన్నారు.

## అంబేద్కర్ ఆశయాలే సమానత్వ సమాజానికి పునాది: ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**మల్కాజిగిరి, ఏప్రిల్14 (నేటి మనదేశమ్):** మల్కాజ్గిరి నియోజకవర్గంలో డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆల్వాల్, మల్కాజ్గిరి పరిధిలోని పలు ప్రాంతాల్లో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ , ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగాన్ని నిర్మించిన మహనీయుడు అంబేద్కర్ అని పేర్కొన్నారు. ఆయన రచించిన రాజ్యాంగం వల్లే సాధారణ ప్రజలకు సమాన హక్కులు లభించాయని, అనేక మంది ఉన్నత స్థానాలకు ఎదిగే అవకాశాలు కలిగాయని వివరించారు. "బోధించు, పోరాడు, సమీకరించు" అనే అంబేద్కర్ సందేశం ప్రతి తరానికి మార్గదర్శకమని తెలిపారు. దళిత వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరేలా చర్యలు తీసుకుంటున్నామని, ఎస్సీ, ఎస్టీ వర్గాల హక్కుల పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. దళిత విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు, ఉపకార వేతనాలు అందించడంతో పాటు కులాంతర వివాహాలకు రూ.2.50 లక్షల ప్రోత్సాహకాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. మల్కాజ్గిరి చరిత్రలో తొలిసారిగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవాలను నిర్వహించేందుకు ప్రత్యేకంగా కృషి చేసినట్లు గుర్తుచేశారు. ఈ సందర్భంగా దళిత రత్న అవార్డుల ప్రదానానికి కూడా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. వెంకటాపురం డివిజన్‌లోని ఇంద్రనగర్ లేబర్ అడ్డా, ఆల్వాల్ కొత్తబస్తీ వెంకట్రావుపేట్, ఓల్డ్ ఆల్వాల్ ప్రభుత్వ ఆసుపత్రి సమీపం, అంబేద్కర్ నగర్ (మచ్చ బొల్లారం), యాప్రాల్ బస్ స్టాప్, మౌలాలి కమాన్, ఆనంద్‌బాగ్ చౌరస్తా, మీర్జల్ గూడ చౌరస్తా, జేఎల్ఎస్ఎన్ నగర్, ఓల్డ్ నేరేడ్మెట్ అంబేద్కర్ భవన్ తదితర ప్రాంతాల్లో ఎమ్మెల్యే పర్యటించి నివాళులు అర్పించారు. అనంతరం పలు చోట్ల అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ కార్పొరేటర్లు జగదీష్ గౌడ్, చింతల శాంతి శ్రీనివాస్, మురుగేష్, ఆకుల నర్సింగరావు, మేకల సునీత, రాము యాదవ్, గున్నల సునీతతో పాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, దళిత సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు ఘనంగా నివాళులు...



**నేరేడ్ మెట్, ఏప్రిల్14 (నేటి మనదేశమ్):** సైనిక్పురి అంబేద్కర్ నగర్‌లో డా. బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మాజీ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొని అంబేద్కర్ సేవలను స్మరించుకున్నారు.

## మాజీ కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో బీజేఆర్ నగర్‌లో అంబేద్కర్ జయంతి వేడుకలు



**మల్కాజిగిరి, ఏప్రిల్14 (నేటి మనదేశమ్):** మల్కాజ్గిరి సర్కిల్ పరిధిలో ని ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ పరిధిలో బీజేఆర్ నగర్‌లో డా. బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా వేడుకలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. అంబేద్కర్ సమాజానికి అందించిన సేవలను స్మరించుకుంటూ కార్యక్రమం సాగింది. సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పాల్గొన్న వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సత్యమూర్తి, బాబు, సత్యనారాయణ, సంపత్‌రావు, ఆంటోనీ, బ్రహ్మయ్య, రామకృష్ణ, రాము, కిషోర్, శంకర్‌రావు, రాహుల్, అక్తర్, మౌహిన్, సలీం, రంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మౌలాలి సర్కిల్ లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు.....



**నేరేడ్ మెట్, ఏప్రిల్14 (నేటి మనదేశమ్):** మల్కాజ్గిరి, మౌలాలి సర్కిల్ పరిధిలో నేరేడ్ మెట్ పరిధిలో డా. బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు వివిధ ప్రాంతాల్లో నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు వినాయక నగర్, నేరేడ్ మెట్ ఎక్స్ రోడ్, సాయి నగర్ తదితర ప్రాంతాల్లో ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. జిల్లా మత్స్యశాఖ చైర్మన్ గడప దేవేందర్ ఈ కార్యక్రమంలో పాల్గొని అంబేద్కర్ సేవలను స్మరించుకున్నారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు వైఎస్ఆర్ ప్రసాద్ ఆధ్వర్యంలో నేరేడు మెట్ ఎక్స్ రోడ్ వద్ద అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై అన్నదానంలో పాల్గొన్నారు. అంబేద్కర్ ఆలోచనలు సమాజానికి మార్గదర్శకమని, సమానత్వం కోసం ఆయన చేసిన కృషి ఎనలేనిది అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ ప్రసాద్, రాఘవన్, బాలరాజు యాదవ్, అనిల్, మధు, యూసుఫ్ ఆండ్రస్, శ్రీనివాస్ యాదవ్, పిట్ల శ్రీనివాస్, పిట్ల నాగరాజు, కృష్ణ, ఇందిరా ప్రియదర్శిని, మహిళా నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు

# డా.అంబేద్కర్ దేశానికి అందించిన రాజ్యాంగం ప్రపంచంలోనే గొప్పది - జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

### జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో డా.బి.ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవాలు

**జగిత్యాల, ఏప్రిల్ 14(నేటి మన దేశమ్ ప్రతినిధి)::** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశానికి అందించిన రాజ్యాంగం ప్రపంచంలోనే గొప్పదని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారంజిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ హాజరయ్యారు. ఈ సంధర్భంగా అంబేద్కర్ విగ్రహానికి గజమాల వేసి అనంతరం ఏర్పాటు చేసిన వేదిక వద్ద గల అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన గావించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశానికి అందించిన రాజ్యాంగం ప్రపంచంలోనే గొప్పదని అన్నారు...సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం అనే మూల విలువలను రాజ్యాంగం ద్వారా దేశ ప్రజలకు అందించారని తెలిపారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆలోచనలను ఆచరణలో పెట్టాలని సూచించారు. యువత విద్యను సాధనంగా తీసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. సామాజిక న్యాయం సాధించడంలో ప్రతి పౌరుడి పాత్ర కీలకమని తెలిపారు. రాజ్యాంగం ద్వారానే ఏర్పడిన ప్రభుత్వాలు అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందరికీ చేరేలా చర్యలు తీసుకుంటున్నాయని చెప్పారు. ప్రజలందరూ కలిసి మెలిసి ఉండి రాజ్యాంగ విలువలకు కట్టుబడి రాజ్యాంగం అందించిన అవకాశాలను ఉపయోగించుకొని వ్యక్తిగతంగా



ఎదిగి జగిత్యాల జిల్లాను అన్ని రంగాల్లో ముందు వరుసలో ఉంచాలని కోరారు. ఆనంతరం జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూడాక్టర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ రూపకర్త గా, సామాజిక న్యాయం కోసం పోరాడిన మహానుభావుడిగా చిరస్థాయిగా నిలిచారని అన్నారు. ఆయన చూపించిన మార్గం సమానత్వం, విద్య, స్వాభిమానం అనే విలువలపై ఆధారపడి ఉందన్నారు.. ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజంలో వెనుకబడిన వర్గాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. అంతేకాకుండా, విద్య ద్వారా మాత్రమే సామాజిక, ఆర్థిక పురోగతి సాధ్యమని, యువత అంబేద్కర్ బాటలో నడిచి ఉన్నత లక్ష్యాలను సాధించాలని కోరారు. ఆర్థిక అసమానతలను తొలగించాలంటే విద్య ద్వారానే సాధ్యమని మనందరం మన పిల్లల తోపాటు చదువుకోలేని వారికి చదువు విలువ తెలిపి చదివుకునేలా చేయాలని తెలిపారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారానే మహిళా రిజర్వేషన్లు, వెనుకబడిన వారికి రిజర్వేషన్లు కల్పించడం జరిగిందని అన్నారు. ప్రపంచ స్థాయిలోనే అంబేద్కర్ గొప్ప వ్యక్తి అని కొనియాడారు. అంబేద్కర్ స్మృతి వరం అంబేద్కర్ స్టడీ సర్కిల్, అంబేద్కర్ స్మృతి వనం, అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు ఏర్పాట్లు చేస్తామని తెలిపారు.

**భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్** బిఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగ ఆర్టికల్స్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రతి ఆర్టికల్ దేశ ప్రజల హక్కులు, బాధ్యతలు, సామాజిక న్యాయం సమానత్వాన్ని పరిరక్షించేందుకు కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ముఖ్యంగా మౌలిక హక్కులు, దిశానిర్దేశక సూత్రాలు పరిపాలనా వ్యవస్థకు సంబంధించిన ఆర్టికల్స్ గురించి సవివరంగా తెలుసుకోవాలని అన్నారు. అంబేద్కర్ దూరదృష్టి వల్లే భారతదేశం ఒక ప్రజాస్వామ్య, సమానత్వం ఆధారిత దేశంగా ఎదిగిందని కొనియాడారు. ఆయన చూపిన మార్గంలో నడవాలని, రాజ్యాంగ విలువలను ఆచరణలో పెట్టాలని అందరిని కోరారు. అంతకుముందు అంబేద్కర్ జీవిత చరిత్ర మహనీయుల గొప్పతనం గురించి వివిధ కుల సంఘాల ప్రతినిధులు ఉపన్యసించారు. అంతకుముందు 'కళాజాత' కళాకారుల బృందం చే అంబేద్కర్ మహనీయుని గొప్పతనం గురించి పాటలు పాడి అందరిని అలరించారు. అనంతరం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లు బి.ఎస్.లత, బి.రాజ గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్, జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి రాజ్ కుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ కిషోర్, డీఎఫ్వో సురేష్, డీపీఆర్వో నరేష్, జిల్లా స్థాయి అధికారులు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, కౌన్సిలర్లు, స్థానిక ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్ లు, వివిధ శాఖల అధికారులు, కుల సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయం కోసం అంబేద్కర్ పోరాటం చిరస్మరణీయం

### - బీసీ సాధికారిత సంఘం నేత పొలాస నరేందర్
### - అంబేద్కర్ కు బీసీ సాధికారిత సంఘం ఘన నివాళులు



**వేములవాడ, ఏప్రిల్ 14: నేటి మన దేశమ్ ప్రతినిధి** భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డా. బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా బీసీ సాధికారిత సంఘం నేతలు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సంఘం ఉత్తర తెలంగాణ ఇంచార్జీ పొలాస నరేందర్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆర్థిక, సామాజిక, రాజకీయ, విద్యా రంగాల్లో రిజర్వేషన్ల ద్వారా దేశంలోని అణగారిన వర్గాల ఐక్యత, అభివృద్ధికి విశేష కృషి చేశారని అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడే రెండో రాజధాని అవసరాన్ని గుర్తించి హైదరాబాద్‌ను అనుకూల ప్రాంతంగా సూచించారని గుర్తుచేశారు. అంబేద్కర్ మరికొంతకాలం జీవించి ఉన్నా, లేదా ప్రధానిగా బాధ్యతలు చేపట్టినా చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు అమలయ్యేవని అభిప్రాయపడ్డారు. ప్రపంచ స్థాయి విద్యను అభ్యసించి అనేక పట్టాలు సాధించిన అంబేద్కర్, భారత రాజ్యాంగ రూపకల్పనలో కీలక పాత్ర పోషించారని, స్వతంత్ర భారత తొలి న్యాయ మంత్రిగా సేవలందించారని పేర్కొన్నారు. బుద్ధుడు, కబీర్, మహాత్మా జ్యోతిబా పూలేలను గురువులుగా భావించిన అంబేద్కర్, వారి ఆలోచనలతో సమాజంలో సమానత్వం కోసం పోరాడారని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల అభ్యున్నతికి, అంటరానితనం నిర్మూలనకు ఆయన చేసిన కృషి అపారమని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కూడా రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ద్వారా సాధ్యమైందని, అంబేద్కర్ ఆలోచనల ఫలితమేనని తెలిపారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా బలహీన వర్గాల సంక్షేమానికి కట్టుబడి పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సాధికారిత సంఘం పట్టణ ప్రధాన కార్యదర్శి ఇల్లందుల వెంకటేష్, జిల్లా అధికార ప్రతినిధి పిన్నింటి హన్మాండ్లు, జిల్లా ఉపాధ్యక్షుడు బిల్ల కృష్ణ, జిల్లా నేతలు ముద్రకోల లింబాద్రి, ముద్రకోల గణేష్, కత్రోజు జ్ఞానేశ్వర్, కత్రోజు కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ హైవేపై వంతెన నిర్మాణ పనుల దృష్ట్యా ట్రాఫిక్ మళ్లింపుల పై ప్రత్యేక చర్యలు

### జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



**జగిత్యాల, ఏప్రిల్ 14(నేటి మన దేశమ్ ప్రతినిధి)::** నిజామాబాద్ హైవేపై వంతెన నిర్మాణ పనుల దృష్ట్యా ట్రాఫిక్ మళ్లింపుల పై ప్రత్యేక చర్యలు తీసుకోన్నట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. జగిత్యాల పట్టణంలోని నిజామాబాద్ హైవేపై మంచినీళ్ల బావి వద్ద వంతెన నిర్మాణ పనులు జరుగుతున్న ఈ నేపథ్యంలో ట్రాఫిక్ రద్దీ, ప్రమాదాలను నివారించేందుకు జిల్లా పోలీసులు ప్రత్యేక ట్రాఫిక్ మళ్లింపు చర్యలు తీసుకోవడం జరిగిందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. ఈ క్రమంలో జిల్లా ఎస్పీ పనులు జరుగుతున్న ప్రాంతాన్ని ప్రత్యక్షంగా సందర్శించారు. పనుల సమయంలో వాహన రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడంతోపాటు, ట్రాఫిక్ సజావుగా నడిచేలా చూడాలని అధికారులను ఆదేశించారు. వంతెన నిర్మాణం జరుగుతున్న ప్రాంతం ముఖ్య రహదారిపై ఉండటంతో రోజువారీ వాహన రాకపోకలు అధికంగా ఉంటాయి కావున ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పోలీస్ శాఖ వారు తెలిపిన ప్రత్యామ్నాయ మార్గాలను ప్రజలు, వాహన దారులు అనుసరించి పోలీసులకు సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. నిర్మాణ పనులు జరుగుతున్న ప్రాంతాల్లో తాత్కాలిక మార్పులు ఉండటంతో డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వంతెన నిర్మాణ పనులు జరుగుతున్న ప్రాంతంలో హెచ్చరిక బోర్డులు, బ్యారికేడ్లు, రాత్రి సమయంలో రిఫ్లెక్టివ్ సిగ్నల్స్ ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ అన్నారు.



## అంబేద్కర్ ఆశయ సాధన ప్రతి ఒక్కరూ పాటు పడాలి

### - ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



**రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 14: నేటి మన దేశమ్ ప్రతినిధి** అంబేద్కర్ ఆశయ సాధన ప్రతి ఒక్కరూ పాటు పడాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ ఆద్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి వద్ద ఉన్న బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలిలో రవాణా శాఖ ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్ లో భాగంగా రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేశారు. రవాణా శాఖ రూపొందించిన పోస్టర్లను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే, కలెక్టర్, ఎస్పీ అతిథులు ఆవిష్కరించారు. కులాంతర వివాహం చేసుకున్న 8 మంది జంటలకు రూ.2 లక్షల 50 వేల ప్రోత్సాహక బాండ్లను అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ మహనీయుల ఆలోచన విధానంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తుందని తెలిపారు. బిఆర్ అంబేద్కర్ దేశానికి స్వాతంత్ర్యశీ వచ్చాక భారత దేశానికి గొప్ప రాజ్యాంగానికి అందించారని గుర్తు చేశారు. వివిధ కులాల, మతాల ప్రాంతాల సమూహాల ఆలోచన కు అనుగుణంగా రాజ్యాంగాన్ని రచించారని కొనియాడారు. బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల సభలో మాట్లాడిన వారి మాటలు పరిగణలోకి తీసుకొని వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రాజకీయాలకు అతీతంగా బాబు జగ్జీవన్ రామ్ విగ్రహా నిర్మాణం చేసుకుందామని చెప్పారు. వేములవాడలో 26 లక్షలతో అంబేద్కర్ చౌరస్తా ను ఆధునీకరించడం జరిగిందని గుర్తు చేశారు. బీఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగ నిర్మాణాన్ని స్ఫూర్తిగా తీసుకొని ఆఫ్రికా, దక్షిణ అమెరికా దేశాలు వారి దేశాల రాజ్యాంగాన్ని రచించాయని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ కొనియాడారు. గత నెలలో ఐడీఓసీ లో జగ్జీవన్ రామ్, అంబేద్కర్ జయంతి వేడుకల సన్నాహక సమావేశం నిర్వహించామని, అన్ని శాఖల జిల్లా అధికారులు జయంతి వేడుకలకు హాజరయ్యారని తెలిపారు. అంబేద్కర్ విశ్వ నాయకుడని పేర్కొన్నారు. ఆయన అందరి వారు అని తెలిపారు. రోగాలు, యుద్ధాలు ఇతర కారణాలతో ఎక్కువ మరణాలు నమోదు కావడం లేదని, దేశంలో గత ఏడాది 4,80,000 ప్రమాదాలు జరిగాయని, దానిలో 1,70,000 మంది ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. ఎక్కువ మంది ద్విచక్ర వాహనదారులు ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. ఎస్సీ, ఇతర రెసిడెన్షియల్ విద్యాలయాల్లో మధ్యాహ్న భోజనం తనిఖీ, హాస్టళ్ల పర్యవేక్షణకు మండల, జిల్లా స్థాయి అధికారులను నియమించామని, వారు విద్యార్థులతో కలిసి భోజనం చేసి.. ఏర్పాట్లు పరిశీలిస్తున్నారని వివరించారు. ఎస్సీ హాస్టల్లోని విద్యార్థులకు ప్రత్యేక తరగతులు ఇటీవల నిర్వహించామని, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా వివిధ రకాల వాహనాలు అందుబాటులో ఉన్నాయని పూర్తి వివరాలకు ఈడీ ఎస్సీ కార్పొరేషన్ అధికారుల్ని సంప్రదించాలని సూచించారు. అందరికీ పోలీస్ శాఖ తరపున పూర్తి సహకారం అందిస్తామని ఎస్పీ మహేష్ బి గితే తెలిపారు. బీ ఆర్ అంబేద్కర్ ఆశయం మేరకు పిల్లలకు మంచి విద్యను అందించాలని, ఐక్యత ఇతర అంశాలను బోధించాలని సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అరైవ్ అలైవ్ లో భాగంగా జనవరి నుంచి రాష్ట్రవ్యాప్తంగా అలాగే జిల్లాలో రోడ్ సేఫ్టీ, ట్రాఫిక్ అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వివరించారు. వాకథన్ కార్యక్రమం, డ్రైవర్లకు కంటి పరీక్షలు ఇతర కార్యక్రమాలు చేపట్టామని వెల్లడించారు. ఈ వారంలో పోలీస్ శాఖ తరపున వివిధ కార్యక్రమాలు చేస్తామని వివరించారు. గ్రామ రోడ్ సేఫ్టీ కమిటీలు ఏర్పాటు చేయించామని పేర్కొన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్లు స్వరూపారెడ్డి, రాజు, ఆర్డీఓ వెంకటేశ్వర్లు, డీఎస్పీ నాగేంద్రచారి, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్ రెడ్డి, ఏఎస్ డబ్ల్యూఓ విజయలక్ష్మి, వివిధ శాఖల జిల్లా అధికారులు, వివిధ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ భవన్‌లో నివాళులు:ప్రముఖ సంఘ సేవకులు షేర్ల అనిల్ కుమార్



**నేరేడ్ మెట్, ఏప్రిల్14 (నేటి మనదేశమ్):** మేడ్చల్-- మల్కాజ్గిరి జిల్లా నేరేడు మెట్ అంబేద్కర్ భవన్‌లో డా. బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రముఖ సంఘ సేవకుడు షేర్ల అనిల్ కుమార్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సమాజానికి అందించిన సేవలను స్మరించుకుంటూ ఆయన చూపిన మార్గం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. కార్యక్రమంలో స్థానికులు, సేవా కార్యకర్తలు పాల్గొని అంబేద్కర్‌కు ఘనంగా నివాళులు అర్పించారు.

## అత్యాశకు పోతే అయిదు లక్షలు వచ్చింది



రాను రాను రీ రిలీజులు చాలా రిస్కీ వ్యవహారాలుగా మారిపోతున్నాయి. ఏది వర్కౌట్ అవుతుందో ఏది పోతుందో ముందే పసిగట్టడంలో డిస్ట్రిబ్యూటర్లు విఫలమవుతున్నారు. అలాంటిదే ఒకటి మలయాళంలో జరిగింది. ఫ్యామిలీ క్రైమ్ థ్రిల్లర్ అనే కొత్త జానర్ ని పరిచయం చేసి కోట్ల వసూళ్లు ఎలా కొల్లగొట్టవచ్చో నిరూపించిన బ్లాక్ బస్టర్ గా దృశ్యం ఎంత చరిత్ర సృష్టించిందో తెలిసిందే. 2013లో రిలీజైన ఈ క్లాసిక్ ని తెలుగులో వెంకటేష్, హిందీలో అజయ్ దేవగన్ రీమేక్ చేసుకున్న సంగతి తెలిసిందే. కొంత గ్యాప్ తర్వాత దృశ్యం 2 కరోనా పరిస్థితుల వల్ల 2021లో నేరుగా ఓటిటిలో రిలీజయ్యింది. తెలుగులో కూడా డిజిటల్ బాట పట్టింది. త్వరలో దృశ్యం 3 రిలీజ్ కు రెడీ అవుతున్న నేపథ్యంలో రెండో భాగాన్ని థియేటర్ రిలీజ్ చేసి కాసింత డబ్బులు చేసుకుందామని ప్లాన్ చేసుకున్న మలయాళ నిర్మాతలకు షాక్ కొట్టింది. ఏప్రిల్ 10 విడుదల చేస్తే అయిదు లక్షల కంటే తక్కువ వసూళ్లు వచ్చాయని మల్లువుడ్ టాక్. అంటే పబ్లిసిటీ ఖర్చులు, డిస్ట్రిబ్యూషన్ వ్యయం కూడా వెనక్కు రాలేదు. అయినా క్రైమ్ థ్రిల్లర్స్ లో సెలెబ్రేట్ చేసుకునే అంశాలు తక్కువగా ఉంటాయి. సస్పెన్స్ తెలిసిపోయి ఉంటుంది కాబట్టి మరోసారి దాన్ని ఎంజాయ్ చేయలేరు. అందులోనూ పాటలు, ఫైట్లు లేని దృశ్యం లాంటివి మళ్ళీ థియేటర్లో చూడాలని జనాలు కోరుకోరు. అందుకే వెంకటేష్ అభిమానులు అప్పట్లో ఒత్తిడి చేసినా సురేష్ బాబు చలించకుండా దృశ్యం 2ని డైరెక్ట్ ఓటిటికి ఇచ్చారు. నారప్ప కూడా డిజిటల్ స్ట్రీమింగ్ అయ్యాక లిమిటెడ్ థియేటర్లలో రిలీజ్ చేశారు. దీని సంగతలా ఉంచితే ఇరాన్ లో యుద్ధ వాతావరణం దృష్ట్యా దృశ్యం 3 విడుదల వాయిదా పడింది. మేలో ప్లాన్ చేస్తున్నారు. హిందీ వెర్షన్ వేరే కథతో రూపొందుతుండగా తెలుగులో చేసేందుకు వెంకటేష్ అంత సుముఖత చూపించలేదని ఇన్ సైడ్ టాక్. ఆదర్శ కుటుంబం, అనిల్ రావిపూడి సినిమాలతో బిజీగా ఉన్న వెంకీ డిసెంబర్ దాకా దొరికేలా లేరు. ఆలోగా దృశ్యం 3 మలయాళం, హిందీ తాలూకా ట్విస్టులు అన్నీ ఓపెన్ అయిపోతాయి. సో తెలుగులో తీస్తారో లేదో చూడాలి.

## నానిని టార్గెట్ చేయడం రైటేనా



సెలబ్రిటీలు ఏదైనా విషయం గురించి స్పందిస్తే చాలు దాన్ని చిలవలు పలవలు చేయడానికో టీమ్ సోషల్ మీడియాలో రెడీగా ఉంటుంది. తాజాగా డెకాయిట్ ప్రమోషన్లలో భాగంగా అడివి శేష్ న్యాచురల్ స్టార్ నానితో కలిసి ఒక వీడియో ఇంటర్వ్యూ చేశాడు. తాను నిర్మించిన హిట్ 2 హీరో, హిట్ 3లో క్యామియో చేసిన శేష్ అంటే నానికి ప్రత్యేకమైన బంధం ఉండటంలో ఆశ్చర్యం లేదు. అందుకే ప్యారడైజ్ లో బిజీగా ఉన్నప్పటికీ అడివి శేష్ కోసం సమయం కేటాయించాడు. ఇందులో భాగంగా నాని అన్నమాటలు జనాలకు రకరకాల అర్థాల్లో వెళ్లిపోయాయి. డెకాయిట్ చూశాక ఒక ప్రేక్షకుడిగా తాను గౌరవింపబడ్డ ఫీలింగ్ కలిగిందని, ఈ మధ్య కొందరు మేకర్స్ ఆడియన్స్ ని తక్కువగా చూస్తూ మీకిదే ఎక్కువనే తరహాలో ప్రవర్తిస్తున్నారని చిన్న చురక వేశాడు. ఆయన అన్నది ఫలానా నిర్మాతనేనని కొందరు ట్వీట్లు చేయడం మొదలుపెట్టారు. అయితే అదే ప్రొడ్యూసర్ తో నాని ఒక కల్ట్ క్లాసిక్ చేసిన విషయాన్ని వాళ్ళు తెలిగ్గా మర్చిపోతున్నారు. అంతే కాదు మేజర్, గూఢచారి కంటే డెకాయిట్ చాలా బాగుందని నాని పెద్ద స్టేట్ మెంట్ ఇచ్చాడు. ఇది నిజమా కాదానేది పక్కనపెడితే స్నేహ ధర్మం, అందులోనూ సాటి హీరో ఎంతో కష్టపడి ఇంత పెద్ద సినిమా చేసినప్పుడు పొగడ్తల మీటర్ కాస్త పైనే ఉంటుంది. అంతెందుకు ఇది అందరూ చేసే పనే. బైకర్ మీద ఇంతకన్నా గొప్పగా వారం రోజులకు పైగానే ఎందరో పొగడ్తల వర్షం కురిపించారు. కానీ ఇంకా బ్రేక్ ఈవెన్ చేరుకోవడానికి కష్టపడుతోంది. సో నాని అన్నాడని లేక అనలేదని డెకాయిట్ కలెక్షన్లు పెరగడం తరగడం ఉండదు. జనాలు చాలా తెలివైన వాళ్ళు. గుడ్డిగా థియేటర్లకు వెళ్లే పరిస్థితిలో లేరు. కాకపోతే అడివి శేష్ ఏర్పరుచుకున్న నమ్మకం డెకాయిట్ కొచ్చిన మిక్స్ టాక్ తట్టుకునేలా చేసి మంచి ఓపెనింగ్స్ తెచ్చింది. థియేటర్ లెక్కల్లో సూపర్ హిట్ అవుతుందా లేదానేది ఇంకో అయిదారు రోజులు ఆగితే క్లారిటీ వస్తుంది. ఏది ఏమైనా నానిని కొందరు లక్ష్యంగా పెట్టుకోవడం మాత్రం ఊహించని వింత.

## కుస్తీ యోధుడిగా చరణ్... పెద్ద కథే



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ కొత్త సినిమా 'పెద్ది'కి సంబంధించి ప్రతి ప్రోమో ఆకట్టుకుంది. చివరగా ఈ చిత్రం నుంచి రిలీజ్ చేసిన గ్లింప్స్ అందరూ అవాక్కయ్యేలా చేసింది. ఈ చిత్రంలో చరణ్ క్రికెటర్‌గా మాత్రమే కనిపించబోతున్నాడని అనుకుంటూ ఉంటే.. ఒక్కసారిగా కుస్తీ యోధుడి అవతారం ఎత్తి పెద్ద షాకిచ్చాడు. కుస్తీ యోధుడు అంటే కొన్ని రోజులు జిమ్‌లో కష్టపడి కాస్త కండలు పెంచి కనిపించడం కాదు. నెలల తరబడి శ్రమించి, నిజమైన రెజ్లర్ ఎలా ఉంటాడో అలాగే తయారయ్యాడు చరణ్. ఇంకా చెప్పాలంటే రియల్ రెజ్లర్లను మించిన బాడీతో కనిపించాడు అన్నా కూడా అతిశయోక్తి కాదు. ఐతే ఇందుకోసం జాతీయ స్థాయి రెజ్లింగ్ కోచ్‌ను పెట్టుకున్నాడట చరణ్. ఆ కోచ్.. బాలీవుడ్లో రెజ్లింగ్ నేపథ్యంలో వచ్చిన సుల్తాన్, దంగల్ చిత్రాలకు కూడా పని చేశాడట. రెజ్లర్ పాత్రకు సంబంధించిన మేకోవర్ కోసం ఆ కోచ్‌తో కలిసి ఐదు నెలల పాటు కష్టపడినట్లు చరణ్ ఒక ఇంటర్వ్యూలో వెల్లడించాడు. ఆ కోచ్ తనను బాగానే కష్టపెట్టాడని.. ఒక దశలో ఆ కష్టం తట్టుకోలేక "సర్జీ నేనేమీ రెజ్లింగ్ నేషనల్స్ కోసం వెళ్లట్లేదు" అని అన్నట్లు చరణ్ తెలిపాడు. ఐతే అంత శ్రమించడం మంచి ఫలితాన్నే ఇచ్చిందని, సినిమాలో ఈ ఎపిసోడ్ స్పెషల్‌గా ఉంటుందని చరణ్ అన్నాడు. ఇక తన కుటుంబం, పిల్లల గురించి కూడా చరణ్ ఈ ఇంటర్వ్యూలో మాట్లాడాడు. తాను ముగ్గురు పిల్లల తండ్రిని అని, వారి విషయంలో బాధ్యతతో వ్యవహరిస్తానని చరణ్ వ్యాఖ్యానించాడు. తన పిల్లలు రిచ్ కిడ్స్‌గా పెరగాలని అనుకోవట్లేదని.. వారికి కష్టం విలువ తెలియాలని.. అందుకోసం వారితో నేను కఠినమైన తండ్రిగానే వ్యవహరిస్తానని చరణ్ స్పష్టం చేశాడు. తన పిల్లలు ధైర్యంతో, సాహసవంతులుగా పెరగాలని కోరుకుంటున్నట్లు చరణ్ తెలిపాడు. తన ప్రపంచం కుటుంబం, పెంపుడు జంతువులే అని చరణ్ పేర్కొన్నాడు.




## మన నిర్మాతలకు గట్స్ ఎక్కువ బ్రో



ఎరుకేమో.. ఇండియాలోనే బిగ్గెస్ట్ ఫిలిం ఇండస్ట్రీల్లో ఒకటిగా పేరు. భారీ బడ్జెట్లు, రికార్డు బిజినెస్‌లు, కళ్లు చెదిరే పారితోషకాలు.. చివరికి చూస్తేనేమో వసూళ్లు అంతంతమాత్రం. సక్సెస్ రేట్ అంతకంతకూ తగ్గిపోతూ.. పది చిత్రాల్లో ఏడెనిమిది సినిమాలకు పెట్టిన డబ్బులు వెనక్కి రావడం కష్టమైపోతోంది. చాలా సినిమాలకు బడ్జెట్లు హద్దులు దాటిపోయి డెఫిషిట్లో రిలీజవుతున్న పరిస్థితి. అయినా సరే.. నిర్మాతలేమీ తగ్గట్లేదు. హీరోల మార్కెట్ పరిమితులు చూడకుండా.. భారీగా ఖర్చు పెట్టేస్తున్నారు. దర్శకుల భారీ విజన్‌కు దృశ్యరూపం ఇవ్వడానికి రాజీ లేని ప్రయత్నం చేస్తున్నారు. టాలీవుడ్లో లేటెస్ట్‌గా వచ్చిన 'భరతవర్ష' సినిమా టీజర్ చూస్తే.. మన హీరోల మీద నిర్మాతల నమ్మకం ఎలాంటిదో అర్థమవుతుంది. ఈ చిత్ర కథానాయకుడు గోపీచంద్ చివరగా ఎప్పుడు హిట్టు కొట్టాడో తన అభిమానులకు కూడా గుర్తుండకపోవచ్చు. ఎప్పుడో 2014లో వచ్చిన 'లౌక్యం' తర్వాత అతడికి నిఖార్సయిన హిట్ లేదు. ఆ తర్వాత జిల్, గౌతమ్ నంద, సీటీమార్ లాంటి విషయం ఉన్న సినిమాలు చేసినా.. అవి అంతిమంగా అతడికి ఆశించిన విజయాలు అందించలేదు. చివరి చిత్రం 'విశ్వం'తోనూ అతను నిరాశపరిచాడు. ఇలా పుష్కర కాలంగా హిట్టు లేని హీరో మీద నిర్మాత శ్రీనివాస చిట్టూరి భారీ బడ్జెట్ పెట్టి 'భరత వర్ష' తీస్తున్నాడు. ఇది 'ఘాజీ' దర్శకుడు సంకల్ప్ రెడ్డి రూపొందిస్తున్న చిత్రం. 'ఘాజి' తర్వాత అతను 'అంతరిక్షం' సినిమాతో షాక్ తిన్నాడు. ఈసారి గోపీచంద్‌తో ఒక భారీ ఈవెంట్ ఫిలిం ప్లాన్ చేశాడు సంకల్ప్. శతాబ్దాల కిందటి కథతో ఇది తెరకెక్కుతోంది. అప్పటి వ్షతావరణాన్ని తెరపైకి తీసుకురావడమే సవాలంటే.. అందులో యుద్ధాలకు తోడు భారీ ఎపిసోడ్లు చాలానే ఉండబోతాయని టీజర్ చూస్తే అర్థమవుతోంది. ఈ రోజుల్లో ఇలాంటి సినిమా తీయాలంటే వంద కోట్లకు తక్కువ బడ్జెట్ కాదు. 'భరత వర్ష' బడ్జెట్ ఎంత అన్నది చెప్పలేదు కానీ.. గోపీచంద్ కెరీర్లోనే హైయెస్ట్ అని అర్థమవుతోంది. ఇన్ని ఫ్లాపుల తర్వాత కూడా గోపీని నమ్మి ఇంత భారీ సినిమా తీస్తున్న నిర్మాత గట్స్‌కు హ్యాట్సాఫ్ చెప్పాలి. ఇక సంకల్ప్ సైతం ఈసారి భారీ విజన్‌తోనే రెడీ అయినట్లున్నాడు. టైటిల్ గ్లింప్స్‌లో విజువల్స్ సహా అన్నీ గొప్పగా అనిపించాయి. అన్నీ కుదిరితే.. 'భరత వర్ష' టాలీవుడ్లో ఒక సెన్సేషన్ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.



# బిజినెస్ న్యూస్




## గోల్డ్ ఈటీఎఫ్‌ల్లోకి నిధుల ప్రవాహం.. ఏడాదిలో 6 రెట్లు జంప్




గతేడాదితో పోలిస్తే పసిడి ధర అమాంతం పెరగడంతో దీంట్లో పెట్టుబడి పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నారు. పెద్ద మొత్తం పెట్టి భౌతిక బంగారం కొనలేని వారు.. చిన్న మొత్తంతో గోల్డ్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్ల (గోల్డ్ ఈటీఎఫ్‌లు) కొనుగోలుకు మొగ్గు చూపుతున్న వారి సంఖ్య భారీగా పెరుగుతోంది. ఈ క్రమంలోనే మార్చితో ముగిసిన త్రైమాసికంలో గోల్డ్ ఈటీఎఫ్‌ల్లోకి రూ.31,561 కోట్ల విలువైన పెట్టుబడులు తరలివచ్చాయి. గతేడాది ఇదే త్రైమాసికంతో పోలిస్తే ఈ మొత్తం ఆరు రెట్లు పెరగడం గమనార్హం. అంతకుముందు త్రైమాసికంలో రూ.23,132 కోట్లతో పోల్చినా గోల్డ్ ఈటీఎఫ్‌ల్లోకి 36 శాతం మేర పెట్టుబడులు పెరగడం గమనార్హం. ఈ ఏడాది జనవరి నెలలో అత్యధికంగా రూ.24,040 కోట్లు గోల్డ్ ఈటీఎఫ్‌ల్లోకి రాగా.. ఫిబ్రవరిలో రూ.5,255 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. మార్చి నెలలో ఈ మొత్తం తగ్గి రూ.2,266 కోట్లు మాత్రమే పెట్టుబడులు వచ్చినట్లు అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ (యాంఫీ) డేటా వెల్లడించింది. ఈ ఏడాది ఆరంభంలో బంగారంలో బలమైన వృద్ధి తర్వాత ధరలు నార్మల్ అవడం, కొత్త కేటాయింపుల్లో కొంత తగ్గుదల వంటి కారణాలు మార్చిలో ప్రతిఫలించినట్లు అనలిస్టులు పేర్కొం టున్నారు. రిస్కను తట్టుకునే పెట్టుబడి సాధనంగా బంగారానికి పేరుండటం, పోర్ట్‌ఫోలియో రీబ్యాలెన్సింగ్, బంగారం ధరలు అసాధారణంగా పెరగడం వంటి కారణాలతో మిగిలిన నెలలతో పోలిస్తే జనవరిలో పెద్ద మొత్తంలో నిధులు రావడానికి కారణమ య్యాయని మార్నింగ్ స్టార్ ఇన్వెస్ట్‌మెంట్ రీసెర్చ్ ఇండియాలో సీనియర్ అనలిస్ట్ నేహల్ మేశ్రమ్ వెల్లడించారు. మార్కెట్ ఒడుదొడుకులు ఉన్నా మార్చిలో గోల్డ్ ఈటీఎఫ్‌ల్లోకి నిధుల ప్రవాహం కొనసాగడం సానుకూలాంశం అన్నారు. గోల్డ్ ఫండ్స్ నిర్వహణలోని ఆస్తుల విలువ మొత్తం గతేడాది రూ.58,888 కోట్లుగా ఉండగా.. ఏడాదిలో మూడు రెట్లు పెరిగి రూ.1.71 లక్షల కోట్లకు పెరిగింది.

## స్లిమ్ డిజైన్, బిగ్ బ్యాటరీతో రియల్‌మీ నార్జో 100 లైట్




చైనాకు చెందిన మొబైల్ తయారీ సంస్థ రియల్‌మీ నార్జో సిరీస్‌లో కొత్త ఫోన్ తీసుకొచ్చింది. నార్జో 100 లైనప్‌లో తొలి ఫోన్ నార్జో 100 లైట్ 5జీని మంగళవారం లాంచ్ చేసింది. 7000 ఎంఏహెచ్ బ్యాటరీతో స్లిమ్ డిజైన్‌లో, బడ్జెట్ ధరలో ఈ ఫోన్‌ను విడుదల చేసింది. సింగిల్ ఛార్జ్‌తో 10 గంటల పాటు వీడియో ప్లేబ్యాక్, 70 గంటల మ్యూజిక్ వినొచ్చని కంపెనీ చెబుతోంది. రియల్‌మీ నార్జో 100 లైట్ 6.8 అంగుళాల ఎల్‌సీడీ స్క్రీన్‌తో వస్తోంది. 144 రిఫ్రెష్ రేట్, 900 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్‌తో డిస్‌ప్లే పనిచేస్తుంది. ఆండ్రాయిడ్ 16తో పనిచేసే రియల్‌మీ యూఐ 7.0తో పని చేస్తుంది. ఐపీ 64 రేటింగ్ కలిగిఉంది. మీడియాటెక్ డైమెన్‌సిటీ 6300 ప్రాసెసర్‌ను అమర్చారు. రియల్‌మీ ఎయిర్‌ఫ్లో వేపర్ ఛాంబర్ కూలింగ్ సిస్టమ్ అమర్చారు. కెమెరా విషయానికొస్తే.. ఇందులో 13 ఎంపీ ప్రధాన కెమెరాతో పాటు సెకండరీ కెమెరా కూడా ఇచ్చారు. ముందువైపు 5 ఎంపీ కెమెరా ఉంది. వాటర్‌డ్రాప్ స్టయిల్‌నాచ్ ఇచ్చారు. ఇందులోని 7000 ఎంఏహెచ్ బ్యాటరీ 15వా వైర్డ్ ఛార్జింగ్‌కు సపోర్ట్ చేస్తుంది. 8.45 ఎంఎం మందం కలిగిన ఈ ఫోన్ బరువు 212 గ్రాములు. ఈ ఫోన్ మూడు వేరియంట్లలో లభిస్తుంది. 4జీబీం 64జీబీ వేరియంట్ ధర రూ.13,499, 4జీబీం 128జీబీ వేరియంట్ ధర రూ.14,499, 6జీబీం 128జీబీ వేరియంట్ ధర రూ.16,499గా నిర్ణయించారు. ఏప్రిల్ 21 నుంచి అమెజాన్, రియల్‌మీ వెబ్‌సైట్లలో కొనుగోలు చేయొచ్చు.

## మెటాకు మరో సీఈఓ.. జుకర్‌బర్గ్‌కు పోటీగా వచ్చేదెవరో తెలుసా..?



మెటాకు మరో సీఈఓ రానున్నారు. జుకర్‌బర్గ్‌కు పోటీగా ఈ టెక్ సంస్థ (మెటా)ను నడపనున్నారు. ఇంత సడన్‌గా మెటా ఈ మార్పునకు ఎందుకు సిద్ధమవుతోందని అనిపిస్తోంది కదా. ఇక్కడే అసలు ట్విస్ట్ ఉంది. మెటాకు మార్క్ జుకర్‌బర్గ్ (మెటా సీఈఓ) సీఈఓగా ఉన్నారు. శరవేగంగా అన్ని రంగాలకు విస్తరిస్తోన్న కృత్రిమ మేధ విస్తృత వినియోగంపై ఆయన ఆధ్వర్యంలోని సంస్థ ప్రధానంగా దృష్టిసారించింది. సెలబ్రిటీ ఇన్‌స్పైర్డ్ చాట్‌బాట్లపై ప్రయోగాలు చేసింది. అయితే ఇప్పుడు రియల్ టైమ్ కమ్యూనికేషన్ కోసం ఫొటోరియలిస్టిక్, 3డీ ఏఐ క్యారక్టర్స్ అభివృద్ధి చేసే పనిలో పడిందని అంతరాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఇందులో భాగంగా జుకర్‌బర్గ్ హావభావాలు, గొంతు, ఆయన ఇచ్చే ప్రకటనలను అనుకరించేలా ఏఐ జుకర్‌బర్గ్‌ను రూపొందించే పనిలో పడిందట. దాంతో పని ప్రదేశంలో ఆయన లేకపోయినా ఉద్యోగులకు ఆ లోటు తెలియకుండా ఉండేందుకే ఈ ఆలోచన చేస్తున్నారని తెలుస్తోంది. తన ఏఐ వర్షన్‌కు శిక్షణ, టెస్టింగ్ అంతా జుకర్‌బర్గే ఇస్తున్నారట. అందుకోసం వారానికి 5 నుంచి 10 గంటలు కేటాయిస్తున్నారని మీడియా కథనాలు వెల్లడించాయి. ఇదిగాక ఆయన 'సీఈఓ ఏజెంట్' ప్రాజెక్ట్ పైనా పని చేస్తున్నారు. సమాచారాన్ని వేగంగా సేకరించి, తనకు సపోర్ట్‌గా ఉండేందుకు ఈ ప్రాజెక్ట్‌ను తీర్చిదిద్దుతున్నారు. మెటా ఏఐ వైపు వేగంగా అడుగులు వేస్తోంది. ఇప్పటికే భారీస్థాయిలో పెట్టుబడులు పెట్టింది. ఓపెన్ ఏఐ, గూగుల్ వంటి పోటీ సంస్థలను దాటుకొని, పర్సనల్ సూపర్‌ఇంటెలిజెన్స్‌ను అందిస్తామని ప్రకటించింది. అలాగే ఓపెన్ సోర్స్ ఏజెంటిక్ సాఫ్ట్‌వేర్, కస్టమ్ బిల్ట్ ఆటోమేషన్ ఏజెంట్స్ వంటి ఏఐ టూల్స్‌ను వాడేలా ఉద్యోగులను మెటా ప్రోత్సహిస్తోంది. ప్రొడక్ట్ మేనేజర్ల ఏఐ నైపుణ్యాలను పరీక్షిస్తోంది. దాంతో ఉద్యోగ కోతలు ఉండొచ్చనే భయం వారిలో నెలకొంది. శిక్షణ, నైపుణ్యాల అభివృద్ధి కోసమే తాము టెస్టింగ్ చేస్తున్నామని, తొలగింపుల కోసం కాదని సంస్థ చెప్తోంది. కానీ.. ఇటీవల రియాల్టీ ల్యాబ్స్, సేల్స్, రిక్రూటింగ్, ఫేస్‌బుక్ విభాగాల నుంచి 700 మందికి పైగా ఉద్యోగులకు మెటా (మెటా) ఉద్వాసన పలికినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే.

## ఏఐకి శిక్షణ ఇస్తే.. గంటకు రూ.14వేలు




ఏఐలో సరికొత్త టూల్స్ అందించేందుకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న కంపెనీలన్నీ పోటీ పడుతున్నాయి. ఆ టూల్స్‌ను ట్రైన్ చేయడం.. ఇప్పుడు సరికొత్త జాబ్ మార్కెట్‌ను సృష్టిస్తోంది. వేగంగా అభివృద్ధి చెందుతోన్న ఈ రంగంలోకి లింక్డిన అడుగు పెట్టాలనుకుంటోంది. అందులోభాగంగా 'ఏఐ లేబర్ మార్కెట్ ప్లేస్'ను పరీక్షిస్తోంది. దీని వేదికగా నిపుణులు.. ఏఐ టూల్స్‌ను మెరుగుపర్చి డబ్బు సంపాదించుకోవడానికి వీలు కలగనుంది. ప్రస్తుతం ఈ మార్కెట్ ప్లేస్ అభివృద్ధి ప్రక్రియ ప్రారంభదశలోనే ఉంది. ఇది గనుక వాడుకలోకి వస్తే.. కోడింగ్, ఫైనాన్స్, నర్సింగ్ సహా పలు రంగాలకు చెందిన వృత్తి నిపుణులు ఏఐ చాట్‌బాట్‌లతో కనెక్ట్ అవుతారు. వాటి సమాధానాలు, కచ్చితత్వాన్ని వారు సమీక్షిస్తారు. ఇందుకుగానూ నిపుణులు తమ స్కిల్స్‌ను బట్టి గంటకు రూ.3,300 నుంచి రూ.14,000 సంపాదించే అవకాశం ఉందని లింక్డిన్‌లోని లిస్టింగ్స్ బట్టి తెలుస్తోంది. భాషా నిపుణులకు ఈ వేదిక ఆదాయవనరుగా మారనుంది. ఏఐ సిస్టమ్స్‌లో లోపాలను గుర్తించే రెడ్ టీమ్ టెస్టర్లు గంటకు 40 నుంచి 50 డాలర్లు సంపాదించవచ్చని పేర్కొంది. ఈ ఏఐ ప్లాట్‌ఫామ్‌లను సృష్టించే రంగంలో ఇప్పటికే తీవ్ర పోటీ ఉంది. మెర్కర్, సర్జ్ ఏఐ వంటి సంస్థల్లోకి భారీ పెట్టుబడులు వచ్చాయి. ఈ ఏఐ ట్రైనింగ్ ఇండస్ట్రీ ప్రస్తుతం ఫ్రీలాన్స్ కంట్రిబ్యూటర్లపై ఆధారపడుతోంది. డేటా గోప్యత, భద్రతాపరమైన సవాళ్లను ఎదుర్కొంటోంది. ఈ క్రమంలో ప్రముఖ సంస్థ మైక్రోసాఫ్ట్ నేతృత్వంలోని లింక్డిన్ ఈ రంగంలోకి ఎంటర్ అవుతోంది.

# డా బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు



**సిద్ధిపేట, ఏప్రిల్ 14 నేటి మనదేశమ్ ప్రతినిధి :** సిద్దిపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో భారతరత్న డా బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు, జిల్లా కలెక్టర్ కె. హైమావతి, సీపీ సాధన రష్మీ పెరుమాళ్, ఏసీఎల్బీ అబ్దుల్ రహమాన్, డీఆర్ఓ నాగరాజమ్మ, ఆర్డీఓ సదానందం తదితరులు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సభ వేదికపై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.ప్రజలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా మూడవ వారంలో అరైవ్ – అలైవ్ లో భాగంగా రహదారి భద్రత పై ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గొప్ప నాయకుడిగా ఎదగడం ఒక్కరోజులో సాధ్యం కాదని, ఎన్నో కష్టాలను అధిగమిస్తూ క్రమశిక్షణతో ముందుకు సాగాల్సి ఉంటుందని పేర్కొన్నారు. బంగారం, ఇనుములతో నగలు, వస్తువులు తయారు చేయడంలో ఎంత కఠిన శ్రమ అవసరమో, అదే విధంగా మనం ఉత్తమ వ్యక్తులుగా ఎదగడానికి కృషి చేయాలని సూచించారు. అంబేద్కర్ సామాజికంగా, ఆర్థికంగా ఎన్నో అవమానాలను ఎదుర్కొన్నప్పటికీ, తన సంకల్పంతో ఉన్నత స్థాయికి ఎదిగి కోట్లాది మందికి స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. భారత రాజ్యాంగంలో పౌరులకు ఉన్నతమైన హక్కులను కల్పించి, అన్ని వర్గాల ప్రజలకు సమాన ఓటు హక్కు అందించి ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసిన మహనీయుడు అని పేర్కొన్నారు. అంబేద్కర్ కేవలం ఒక వర్గానికి చెందిన వ్యక్తి కాదని, సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధి కోసం కృషి చేసిన మహోన్నత నాయకుడని అన్నారు. ఆయన సేవలను గుర్తించి భారత ప్రభుత్వం "భారతరత్న" పురస్కారం అందజేసిందని తెలిపారు. అంబేద్కర్ అనేక చట్టాలను రూపొందించడంలో కీలక పాత్ర పోషించడంతో పాటు ఆర్థిక రంగంలో కూడా విశేష కృషి చేసి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్థాపనలో ఆలోచనాత్మక మార్గదర్శకుడిగా నిలిచారని తెలిపారు. సమాన వేతన విధానానికి పునాది వేసిన మేధావి అని కొనియాడారు. సీపీ సాధన రష్మీ పెరుమాళ్ మాట్లాడుతూ, అంబేద్కర్ చూపిన మార్గాన్ని అనుసరించి సమసమాజ నిర్మాణానికి కృషి చేయాలని అన్నారు. ఆయన జీవితంలో ఉన్న మంచి విలువలను స్వీకరించి ప్రతి ఒక్కరూ సమాజ సేవలో ముందుండాలని సూచించారు.ఏసీఎల్బీ అబ్దుల్ రహమాన్ మాట్లాడుతూ, అంబేద్కర్ జీవితంలో నుంచి ఓర్పు, పట్టుదల, బాధ్యత వంటి గుణాలను అలవరచుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు పి. రాములు, సాకీ ఆనంద్, కె. రవీందర్, బయ్యారం ఇస్తారి, లింగంపల్లి శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, సంఘ నాయకులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**అంబేద్కర్ చూపిన దారిలోనే దేశ భవిష్యత్ నిర్మాణం**

**ఆశయాల అమలే నిజమైన ఘన నివాళి**

**జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్**



**ములుగు, ఏప్రిల్ :14 (నేటిమనదేశమ్ ప్రతినిధి)** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఆశయాల కృషికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, ఆయన చూపిన దారిలోనే ప్రజాస్వామ్య భవిష్యత్తు నిర్మాణమైనదని, మహోన్నత వ్యక్తుల ఆశయాలను అమలు చేయడమే, నిజమైన ఘన నివాళి అని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. మంగళవారం భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాల సందర్భంగా ములుగు జిల్లా కేంద్రంలో బస్టాండ్ కూడలి వద్ద ఉన్న డా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం బస్ స్టాండ్ కూడలి అంబేద్కర్ విగ్రహం నుంచి కలెక్టరేట్ సమావేశ మందిరం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.అనంతరం షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాల కార్యక్రమాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై సభాస్థలి సమావేశం మందిరంలో ఏర్పాటుచేసిన భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల ఘటించి, జ్యోతి ప్రజ్వనలతో ఉత్సవాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు, రాజ్యాంగ నిర్మాణానికి చేసిన కృషి మరువలేనివని, అంబేద్కర్ ఘన కీర్తి ప్రపంచ నలుమూలల వ్యాప్తి చెందడంతో పాటు ప్రపంచానికే మార్గదర్శిగా నిలిచారని కొనియాడారు. డాక్టర్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు, సామాజిక న్యాయం కోసం చేసిన అసాధారణ కృషి చిరస్మరణీయమైనవని, సమానత్వం, స్వాతంత్ర్యం, సౌభ్రాతృత్వం అనే రాజ్యాంగ విలువలను ప్రతి పౌరుడూ జీవితంలో ఆచరించాలని పిలుపునిచ్చారు.చదువు, సమీకరించు, పోరాడు అనే నినాదాలతో యువత ముందుకు రావాలని, జ్ఞానం లేని పోరాటం దిశ లేని ప్రయాణం వంటిదని అంబేద్కర్ విశ్వసించేవారని వారి బాటలోనే యువత జ్ఞానాన్ని సంపాదించుకోవాలని సూచించారు. అంబేద్కర్ ఆలోచనలు, ఆయన చూపిన మార్గం యువతకు శాశ్వత ఆదర్శంగా నిలుస్తున్నాయని, విద్య మాత్రమే సామాజిక మార్పు సాధ్యం చేస్తుందని, అన్ని వర్గాల ప్రజ అభివృద్ధికి ఆయన చేసిన సేవలు ఎప్పటికీ మరచిపోలేనివి కొనియాడారు.ఈ సందర్భంగా మున్సిపాలిటీ చైర్ పర్సన్, వైస్ చైర్పర్సన్ మాట్లాడుతూ 135వ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవడం సంతోషకరమైన విషయమని మహానుభావుడు చూపించిన మార్గంలోనే కుల, మత వర్ణ వర్గ ప్రాంత భేదాలు లేకుండా అందరూ కలిసి సమాజ అభివృద్ధిలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, మున్సిపల్ చైర్పర్సన్ చింతనిప్పుల చంద్రకళ, వైస్ చైర్పర్సన్ ఆసియా షాహిన్ , ఆర్డీవో వెంకటేష్, డీఎస్పీ కిషోర్, డి ఆర్ డి ఏ, ఎ పి డి శ్రీనివాస్, ఏపిఎం శ్రీనివాస్ వివిధ దళిత సంఘాల నాయకులు, మున్సిపాలిటీ కౌన్సిలర్లు, ఆర్పీలు, ఆర్ పి ల యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు మాధవి, రమణి, మహిళా సంఘాల ప్రతినిధులు , అంగన్ వాడి టీచర్లు, క్లస్టర్ కోఆర్డినేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర డీజీపీ బి.శివధర్ రెడ్డి కి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర లు పూల మొక్క అందించి స్వాగతం పలికారు



**కామారెడ్డి,ఏప్రిల్ 14.(నేటి మనదేశమ్ ప్రతినిధి)**తెలంగాణ రాష్ట్ర డీజీపీ బి. శివధర్ రెడ్డి మంగళవారం జిల్లా ఎస్పీ కార్యాలయానికి చేరుకున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర లు పూల మొక్క అందించి స్వాగతం పలికారు.అనంతరం డీజీపీ పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. తర్వాత వారు డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

# సమాజంలో అన్ని వర్గాలకు సమాన హక్కులు కల్పించిన మహోన్నత వ్యక్తి డా.బాబా సాహెబ్

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**



**జగిత్యాల,ఏప్రిల్ 14(నేటి మన దేశమ్ ప్రతినిధి):**:సామాజిక వివక్షను జయించి, అత్యున్నత విద్యను సాధించిన గొప్ప మేధావిగా ,భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగంగా ఉండడానికి కీలక పాత్ర పోషించిన వ్యక్తి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు.బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆయన చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం కల్పిస్తూ భారత దేశ అభివృద్ధికి,అభ్యున్నతికి పాటుపడిన వ్యక్తిగా అభివర్ణించారు. భారతీయ సమాజంలో కూడా దళితులు, పేదలు, మహిళల కు సమాజంలో సమాన గౌరవం కల్పించే దిశగా రాజ్యాంగ కల్పన చేసిన వ్యక్తి గా అభివర్ణించారు. భారత రాజ్యాంగ నిర్మాతగా మాత్రమే కాకుండా, సామాజిక సమానత్వం, స్వాతంత్ర్యం, విద్య, శ్రామిక హక్కుల కోసం పోరాడిన గొప్ప వ్యక్తి అని ఆయన భావాలు సమాజ అభివృద్ధికి దిక్సూచిగా నిలుస్తాయిని ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయాలను అనుసరిస్తూ సమానత్వంతో కూడిన సమాజ నిర్మాణానికి కృషి చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో డీఎస్పీ వెంకటరమణ,ఎస్బీ ఇన్స్పెక్టర్ ఆరీఫ్ అలీ ఖాన్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కిరణ్ కుమార్ ,సైదులు, ఎస్.ఐ లు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్దాం ఎమ్మెల్యే పాయల్ శంకర్



**అదిలాబాద్ ఏప్రిల్ 14 (నేటి మన దేశమ్ ప్రతినిధి.** ప్రపంచంలోనే భారతదేశానికి గొప్ప రాజ్యాంగాన్ని ఇచ్చిన మహనీయుడు బి.ఆర్ అంబేద్కర్ అన్నారు.ఎమ్మెల్యే పాయల్ శంకర్,ఆదిలాబాద్‌లోని అంబేద్కర్ చౌక్ వద్ద అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ,భారతదేశం ప్రపంచంలో అగ్రస్థానానికి ఎదగడానికి కారణం బాబా సాహెబ్ డాక్టర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగమేనని పేర్కొన్నారు.రాజ్యాంగం లేకుండా మన భవిష్యత్తును ఊహించలేమని అన్నారు.అంబేద్కర్ కి నిజమైన నివాళి అనేది,ఆయన ఇచ్చిన రిజర్వేషన్లను మించి ఎస్సీ ,ఎస్టీ,ఇతర వెనుకబడిన వర్గాలు అభివృద్ధి సాధించినప్పుడు మాత్రమే సాధ్యమవుతుందని తెలిపారు.అదేవిధంగా,కలెక్టర్ ని ఉద్దేశించి, ఎస్సీ ,ఎస్టీ వర్గాలకు కేవలం సబ్ ప్లాన్ నిధులకే పరిమితం కాకుండా,ప్రభుత్వంలోని అన్ని అభివృద్ధి నిధుల్లో సముచిత భాగస్వామ్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్,ఎస్పీ ప్రజాప్రతినిధులు,నాయకులు పాల్గొన్నారు.

# భారత జాతికి దొరికిన ఆణిముత్యం బాబాసాహెబ్ అంబేద్కర్

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు**



**కోరుట్ల,ఏప్రిల్ 14(నేటి మన దేశమ్ ప్రతినిధి):**:దేశానికి దొరికిన రత్నం మన భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని కోరుట్ల,మెట్ పల్లి తోపాటు వివిధ మండలాల గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులతో కలిసి జువ్వాడి కృష్ణారావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహాలకు కోరుట్ల,మెట్ పల్లి మున్సిపల్ చైర్ చైర్మన్లు తిరుమల వసంత–గంగాధర్, మైలారపు లింబాద్రి లతో కలిసి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చిన కొత్తలో దేశ పరిపా లన ఏ విధంగా ఉండాలి దేశంలో ఉన్న ప్రజలందరి కోసం ఐక్యమత్యంతో దేశాభివృద్ధి,ప్రజల అభివృద్ధి కొరకు పరిపాలన ఏవిధంగా ముందుకు తీసుకెళ్లాలని అన్ని వర్గాలకు అవకాశాలు కల్పించే విధంగా డాక్టర్ బాబాసాహెబ్ భీమ్ రావు రాంజీ అంబేద్కర్ అధ్యక్షతన భారత రాజ్యాంగాన్ని రచించారని భారత రాజ్యాంగం మించిన రాజ్యాంగం ప్రపంచంలోనే లేదన్న విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. ఈ రాజ్యాంగ రచనకు కృషి చేసిన డాక్టర్ అంబేద్కర్ ను మనందరం స్మరించు కోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మెట్ పల్లి మున్సిపల్ కమిషనర్లు,పలువురు అధికారులు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తిరుమల గంగాధర్,నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి, జెట్టి లక్ష్మణ్, బలిజ రాజారెడ్డి,నత్తి రాము,గంగారెడ్డి, ఎదలాపురం రమేష్,మద్దెల స్వామి కుంచపు రాములు, చిట్యాల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్




**కామారెడ్డి,ఫిబ్రవరి 14.(నేటి మనదేశమ్ ప్రతినిధి)**కామారెడ్డి జిల్లా అడ్వకేట్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు బత్తుల నారాయణ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని కామారెడ్డి జిల్లా కేంద్రంలో కోర్టు ప్రాంగణంలో అధ్యక్షులు బత్తుల నారాయణ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా అధ్యక్షులు నారాయణ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి యువతకు స్ఫూర్తిదాయకుడు, మేధావి అని ఆయన తీసుకొచ్చిన ఆర్టికల్ ద్వారానే మన తెలంగాణ స్వరాష్ట్రాన్ని సాధించుకుందామని అన్నారు.భారత రాజ్యాంగ నిర్మాత జాతిపిత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరివాడు ఆని అధ్యక్షులు అన్నారు. న్యాయవాదులు మాట్లాడుతూ అంబేద్కర్ మన దేశానికి దిక్సూచి అని అన్నారు . మన దేశంలోనే కాకుండా ప్రపంచమంతా కూడా గుర్తించిన మేధావి కేవలము డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. మన జాతిపిత అంబేద్కర్ ఏ కులానికో, ఈ వర్గానికో, ఏ మతానికో చెందిన వ్యక్తి కాదని ఈయన అందరివాడు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రాజు, సీనియర్ సివిల్ జడ్జి కోర్ట్ ప్రభుత్వ న్యాయవాది, ఏజీపీ జడల రజనీకాంత్, జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏజీపీ షబానా బేగం, వెంకట్ రామ్ రెడ్డి, సిద్ధిరాములు, వెంకట్రాం రెడ్డి, జోగుల గంగాధర్, లక్ష్మణరావు, శ్రీకాంత్ గౌడ్, విట్టల్ రావు యాదగిరి, సింజిత్ గౌడ్ , తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.


# సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



**జగిత్యాల ఏప్రిల్ 14(నేటి మన దేశమ్ ప్రతినిధి):**తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజెన్స్, పెన్షనర్స్, టిబిసీ జేఏసి సంఘాల ఆధ్వర్యంలో డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ 135 వ జయంతి వేడుకల జిల్లా సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ సమావేశ మందిరంలో ఆ సంఘాల అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. బుధవారం అంబేద్కర్ విగ్రహం కు, కార్యాలయం లో ఏర్పాటు చేసిన అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసిన అనంతరం 12మంది నిరుపేద లకు గొడుగులు, పా ద రక్షలు హరి అశోక్ కుమార్ అందజేశారు. ఈ కార్యక్రమం లో హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల హక్కులకు భంగం కలుగకుండా అంబేద్కర్ రచించిన రాజ్యాంగం రక్షణ కవచంలా ఉన్నదన్నారు.అంబేద్కర్ ఫోటో భారత కరెన్సీ నోట్లపై ముద్రించాలని అన్ని పార్టీల రాజకీయాలకతీతంగా కేంద్రం పై ఒత్తిడి తేవాలని, తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ లో తీర్మానం చేయించి కేంద్రప్రభుత్వం కు పంపాలని కోరారు.ఈ కార్యక్రమం లో సీనియర్ సిటిజెన్స్, పెన్షనర్స్, టీ భీసీ జేఏ సీ అధ్యక్షులు హరి అశోక్ కుమార్, జిల్లా కార్యదర్శి గౌరి శెట్టి విశ్వ నాతం,ఉపాధ్యక్షులు బొల్లం విజయ్ పెన్షనర్ల జిల్లా కార్యదర్శి పి.హన్మంత్ రెడ్డి, ఉపాధ్యక్షులు వెల్ముల ప్రకాష్,మైనారిటీ నేత ఎం. డి. యాకూబ్, టీ భీసీ జేఏ సీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగం భాస్కర్,జిల్లా అధ్యక్షులు కొండా లక్ష్మన్ జిల్లా రైతు జేఏ సీ అధ్యక్షులు పుప్పాల కిషోర్ కుమార్,, డివిజన్ అధ్యక్షులు పుప్పాల నర్సింగరావు, యువజన అధ్యక్షులు కూసరి అనిల్ కుమార్, నియోజకవర్గం అధ్యక్షులు పంబాల రాం కుమార్, మహిళా జిల్లా నేతలు కస్తూరి శ్రీమంజరి, గంగము జలజ, సింగం పద్మ,కరుణ,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు

**జూబ్లీహిల్స్ ఏప్రిల్ 14 (నేటి మనదేశమ్ ప్రతినిధి)** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతి సందర్భంగా మంగరళవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గం వెంగళరావు నగర్ డివిజన్, ఎస్పీఆర్ హిల్స్ రెండు బొమ్మల దగ్గర, ఏజి కాలనీ కూడలిలో, ఎర్రగడ్డ డివిజన్లో, రహమత్ నగర్ చౌరస్తాలో ప్రాంతంలోనీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించిన జూబ్లీహిల్స్ మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డి, వెంగళరావు నగర్ మాజీ కార్పొరేటర్ దేదీప్య విజయ్ తో ఘన నివాళ్లు అర్పిచారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ.. భారత రాజ్యాంగంలో పౌరులకు ఉన్నతమైన హక్కులను కల్పించి, అన్ని వర్గాల ప్రజలకు సమాన ఓటు హక్కు అందించి ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని పేర్కొన్నారు.



# అంబేద్కర్ ఆలోచనలు సమాజానికి మార్గదర్శకాలు

**కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. సునీత రాణి**
**ప్రభుత్వ ఆసుపత్రిలో డా.బిఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవాలు**



**కోరుట్ల,ఏప్రిల్ 14(నేటి మనదేశమ్ ప్రతినిధి):**:అంబేద్కర్ ఆలోచనలు సమాజానికి మార్గదర్శకాలు అని కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.సునీత రాణి అన్నారు.మంగళవారం రాజ్యాంగ రచయిత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతిని పురస్కరించుకుని స్థానిక ఏరియా ఆసుపత్రిలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.సునీత రాణి, రెసిడెన్షియల్ మెడికల్ ఆఫీసర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ గొప్పతనాన్ని వివరిస్తూ భారత రాజ్యాంగ రచనలో ఆయన పోషించిన పాత్రను గుర్తు చేశారు. ప్రపంచం గర్వించదగ్గ మేధావి అంబేద్కర్ అని కొనియాడారు. ప్రతి ఒక్కరు అంబేద్కర్ ను మార్గదర్శకంగా తీసుకొని మెరుగైన భారతదేశం నిర్మాణానికి తోడ్పాటు అందించాలని తెలిపారు. సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు కల్పించడం,న్యాయం అందరికీ చేరేలా కృషి చేసిన మహానుభావుడు అంబేద్కర్ అని అన్నారు.అంబేద్కర్ సిద్ధాంతాలను యువత ఆచరణలో పెట్టాలని, విద్య ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమవుతుందని అన్నారు. సామాజిక సమానత్వం, సోదరభావం పెంపొందించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్, శ్రీనివాస్, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ మాన్విత, ఫార్మసీ ఆఫీసర్ ఉదయ్ ప్రసాద్, నర్సింగ్ స్టాఫ్ లలిత,సరళ,కరుణ,మరియం,నాయిమ్,ల్యాబ్ టెక్నీషియన్ సాజీద్ అలీ, వెంకట రమణాచారి,మల్లికార్జున్, హరికృష్ణ,సిబ్బంది రబ్బాని, సంతోష్,రామకృష్ణ,మనోజ్, మర్రి సంతోష్,రాజు,సల్మాన్,నగేష్,విక్రమ్,నాగరాజు,శంకర్, తదితరులు పాల్గొన్నారు..

# సామాజిక న్యాయానికి అంబేద్కర్ చూపిన మార్గం ఆదర్శనీయం :

**మంత్రి దామోదర్ రాజనర్సింహా**



**సంగారెడ్డి, జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14:(నేటి మనదేశమ్)**భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా మంగళవారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సామాజిక న్యాయం, సమానత్వం, హక్కుల పరిరక్షణ కోసం చూపిన మార్గం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని తెలిపారు. భారత రాజ్యాంగ రూపకర్తగా దేశ నిర్మాణంలో ఆయన చేసిన అపార సేవలను మంత్రి స్మరించుకున్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి అమలు చేస్తోందని, సమాన అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, విద్యా,ఉపాధి అవకాశాలు అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తితోనే కొనసాగుతున్నాయని మంత్రి తెలిపారు. యువత అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తితో సమాజ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, మున్సిపల్ చైర్పర్సన్ కూన వనిత సంతోష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, అడిషనల్ కలెక్టర్ పాండు, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి అఖిలేష్ రెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ కుల సంఘాల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ అమరవీరుడు సద్ది రాంరెడ్డి 16వ వర్ధంతి



**దుబ్బాక ఏప్రిల్ 14 నేటి మనదేశమ్ :** తెలంగాణ అమరవీరుల సద్దిరామ్ రెడ్డి 16వ వర్ధంతి స్థానిక పెద్దగుండవెల్లి గ్రామంలో బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా గుండెల రాజు మాట్లాడుతూ, ఏబీవీపీ విద్యార్థి ఉద్యమంలో చాలా చురుగ్గా పాల్గొనని, విద్యార్థి సమస్యల పట్ల ఆయన చేసిన పోరాటం ఉద్యమం చిరస్మరణీయమనియన్నారూపాయలు, విద్యార్థి ఉద్యమాల ద్వారానే తెలంగాణ సాధ్యమవుతుందని తెలంగాణ అవసరమని ఏబీవీపీ విద్యార్థి ఉద్యమాలలో తెలంగాణ కోసం విద్యార్థులను జాగృతం చేసి ఉద్యమబాట నడిపించిన గొప్ప వ్యక్తి సద్ది రామన్న అని, ఆయన ఆశయ సాధనలో ముందుకు నడవాలని, జాతీయ పునర్నిర్మాణం.దేశభక్తి తో యువత ముందుకు సాగాలని వారు పిలుపునిచ్చారు. భరతమాత ముద్దుబిడ్డ ఘన నివాళి యువత గొప్ప ఆదర్శాలతో గొప్ప వ్యక్తులను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు. ఆయన నేర్పిన సిద్ధాంతాన్ని కట్టుబడి ముందుకు సాగుతామని నమ్మిన సిద్ధాంతం కోసం పని చేస్తామని వారు ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో బజరంగ్ దళ్ కార్యకర్తలు పాల్గొన్నారు

# భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ : నవీన్ యాదవ్



**జూబ్లీహిల్స్ ఏప్రిల్ 14 (నేటి మనదేశమ్ ప్రతినిధి)** సమానత్వం, సామాజిక న్యాయం, రాజ్యాంగ పరిరక్షణ కోసం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి.నవీన్ యాదవ్ అన్నారు. మంగళవారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ఎల్లారెడ్డి గూడ, యూసఫ్ గూడా బస్తీ, రహమత్ నగర్, వెంగళరావు నగర్, ఏజీ కాలనీ, కార్మిక నగర్ రెండు బొమ్మల వద్ద మరియు ఎర్రగడ్డ డివిజన్ పరిధిలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ మేరకు అయన మాట్లాడుతూ.. మానత్వం, సామాజిక న్యాయం, రాజ్యాంగ పరిరక్షణ కోసం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన చూపిన మార్గంలో నడవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మరియు అంబేద్కర్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# అలియాబాద్ మున్సిపాలిటీలో అంబేద్కర్ జయంతి వేడుకలు





**శామీర్‌పేట, ఏప్రిల్ 14 (నేటి మనదేశమ్ ప్రతినిధి)** అలియాబాద్ మున్సి పాలిటీ కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర అధ్యక్షతన చేపట్టిన అంబేద్కర్ జయంతి వేడుకలలో మున్సిపల్ చైర్‌పర్సన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిల్ సభ్యులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి స్మరించుకున్నారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి అందించిన రాజ్యాంగం సామాజిక న్యాయం, సమానత్వం, ప్రజాస్వామ్య విలువలకు పునాది అని పేర్కొన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడుతూ, ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టడం ద్వారానే సమాజంలో సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. అంబేద్కర్ ఆశయాలను కొనసాగించేందుకు కట్టుబడి పనిచేయాలని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు

**అంబేద్కర్ చూపిన మార్గం అందరికీ ఆదర్శం:**
**టిజిఐఐసి చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి**
**జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**



**సంగారెడ్డిజిల్లా ప్రతినిధి , ఏప్రిల్ 14:-(నేటి మనదేశమ్)** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా జిల్లాలో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ వనిత సంతోష్, అదనపు కలెక్టర్ పాండు తదితరులు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పాత బస్టాండ్ చౌరస్తాలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన జయంతి ఉత్సవ కార్యక్రమంలో పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.ఈ సందర్భంగా టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ, డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ దూరదృష్టి వల్లే భారతదేశం ప్రజాస్వామ్య దేశంగా అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు కల్పించేందుకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. విద్య ద్వారానే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని, విద్యార్థులు కృషి చేసి జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు. యువత అంబేద్కర్ చూపిన మార్గంలో నడుచుకుని రాజ్యాంగ విలువలను ఆచరణలో పెట్టాలని, సమ సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ, డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ రూపకర్తగా, సామాజిక న్యాయం కోసం పోరాడిన మహానుభావుడిగా చిరస్మరణీయుడని అన్నారు. భారత రాజ్యాంగం గొప్పదని, యువత చదువుపై దృష్టి సారిస్తూ సమాజంలో మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు. ధైర్యం, నమ్మకం తో ముందుకు సాగితే వారి భవిష్యత్తు మాత్రమే కాక దేశ ప్రగతికి కూడా తోడ్పడుతుందని తెలిపారు. అంబేద్కర్ ఆశయాలు సమానత్వం, విద్య, స్వాభిమానం అనే విలువలపై ఆధారపడి ఉన్నాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆ ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.కార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, సాంస్కృతిక సారథి కళాకారుల పాటలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంజయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ వనిత సంతోష్, అదనపు కలెక్టర్ పాండు, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అభివృద్ధి అధికారి అఖిలేష్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు,వివిధ కుల సంఘాల ప్రతినిధులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, యువత, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.





ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ సెషన్ జడ్జ్ బాల భాస్కర్ గారు జూనియర్ సివిల్ జడ్జి శ్రీకాంత్‌మరియు సెకండ్ జూనియర్ సివిల్ జడ్జి వీరన్న గారు... నూతన కోర్టు భవనాల సముదాయానికి నిర్మాణ కార్యక్రమంలో పాల్గొన్నారు

# డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

**కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**
**సమానత్వం, స్వేచ్ఛ విలువలు రాజ్యాంగం ద్వారానే దేశ ప్రజలకు అందాయి**
**కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు**
**మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో డా. బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు**





**కోరుట్ల,ఏప్రిల్ 14 (నేటి మనదేశమ్ ప్రతినిధి)::** ప్రపంచ మేధావి, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దామని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ అన్నారు.మంగళవారం కోరుట్ల మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత - గంగాధర్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వై అనుప్ రావు లు విచ్చేశారు. ముందుగాకొత్త బస్టాండ్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి పలువురు నివాళులర్పించారు.ఆనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దామన్నారు. అంబేద్కర్ అందించిన రాజ్యాంగం ద్వారా అందిపుచ్చిన అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్ కార్యాలయానికి విచ్చేస్తున్న ప్రజలను కింద కూర్చోబెట్టి మాట్లాడుతున్నాడని సంబోధించడం, అలాగే ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ తహసిల్దార్ కృష్ణ చైతన్య కార్యక్రమానికి కాస్త ఆలస్యంగా రావడంతో అంబేద్కర్ సంఘాల నేతలు ఆయనను స్టేజ్ పైకి ఆహ్వానిస్తుండగా ఎమ్మెల్యే ఆలస్యంగా రావడం ఎమ్మెల్యే తప్పుపట్టారు. ఆయన అక్కడే నిలబడాలని చెప్పారు..ఆనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ దేశానికి అందించిన రాజ్యాంగం ప్రపంచంలోనే అతి గొప్పదని సమానత్వం స్వేచ్ఛ విలువలు రాజ్యాంగం ద్వారానే దేశ ప్రజలకు అందించారని తెలిపారు. అనగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన ఎనలేని కృషి చేశారని గుర్తు చేశారు.సమాజంలో ప్రతి ఒక్కరు అంబేద్కర్ ఆలోచనలను ఆచరణలో పెట్టాలని సూచించారు. యువత విద్యను సాధనంగా తీసుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. సామాజిక న్యాయం సాధించడంలో ప్రతి పౌరుడు కీలకపాత్ర పోషించాలని తెలిపారు. రాజ్యాంగం ద్వారా చేర్చబడ్డ ప్రభుత్వ పథకాలు అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందరికీ చేరేలా కృషి చేస్తామన్నారు. ప్రజలందరూ కలిసిమెలిసి ఉండి రాజ్యాంగ విలువలకు కట్టుబడి రాజ్యాంగం అందించిన అవకాశాలను వినియోగించుకుని వ్యక్తిగతంగా ఎదగాలన్నారు .కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అన్ని వర్గాల అభివృద్ధి సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుందని అందులో భాగంగానే అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు చేయడమే కాకుండా రేషన్ దుకాణాల ద్వారా దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తున్నామన్నారు. ఇల్లు లేని వారందరికీ కూడా ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు అందజేయడం జరిగిందని, ప్రొసిడింగ్ పత్రాలు తీసుకున్న ప్రతి ఒక్కరు కూడా ఇందిరమ్మ ఇంటి గృహ నిర్మాణాలు త్వరగా చేపట్టాలని కోరారు. ఇంటి నిర్మాణాలు ఏ విధంగా జరిగితే ఆ విధంగా ఆ ఇంటి యజమాని ఖాతాలో డబ్బులు జమవుతాయని కావున ప్రతి ఒక్కరూ ఇంటి నిర్మాణాలు త్వరగా చేపట్టుకోవాలని సూచించారు. అనంతరం జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకల సందర్భంగా అధికారులను ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అవమానించడం రాజ్యాంగ విరుద్ధం అన్నారు. రాజ్యాంగం గురించి మాట్లాడడమే కాదు.. అధికారులను గౌరవించడం కూడా నేర్చుకోవాలని హితవు పలికారు. ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ తహసిల్దార్ ను అలా ఎండలో నిలబడాలని మాట్లాడడం ఎంతవరకు సమంజసం అన్నారు. అధికారులను ఎలా గౌరవించాలో కూడా తెలియని వ్యక్తులు నేటి సమాజంలో ఉండడం చాలా బాధాకరం అన్నారు. ఇప్పటికైనా అధికారుల పట్ల మర్యాదగా నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత -గంగాధర్, వైస్ చైర్మన్ షాషేద్ ఉల్ అహద్, కమిషనర్ రవీందర్, తహసిల్దార్ కృష్ణ చైతన్య ,పలువురు కౌన్సిలర్లు, వివిధ హోదాల ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు, అంబేద్కర్ సంఘాల యువజన సంఘాల నేతలు, తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్ ఆశయాలు యువతకు స్ఫూర్తి కావాలి: జిల్లా కలెక్టర్ అంకిత్.

**సమానత్వానికి పునాది భారత రాజ్యాంగం: ఎస్పీ రోహిత్ రాజు**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 14, (నేటి మనదేశమ్),** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ ప్రధాన కూడలిలో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ముఖ్య అతిథులుగా పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ప్రజలు స్వయంగా పరిపాలించుకునే విధంగా రాజ్యాంగం అవసరమైందని, దేశ వ్యాప్తంగా అనేక మంది మేధావులలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మాత్రమే ఆ బాధ్యతను సమర్థంగా నిర్వర్తించగల వ్యక్తిగా గుర్తించబడినట్లు తెలిపారు. భారత రాజ్యాంగం రూపకల్పనలో ఆయన చేసిన కృషి అపూర్వమని, విద్య, ఆర్థిక, నీటిపారుదల తదితర రంగాలలో ఆయన చూపిన దూరదృష్టి దేశాభివృద్ధికి పునాది అయిందన్నారు. భారత రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరుడికి సమాన హక్కులు లభించాయని, "ఒక వ్యక్తి -- ఒక ఓటు" అనే సూత్రాన్ని స్థిరపరిచిన గొప్ప నాయకుడు అంబేద్కర్ అని అన్నారు . కుల, మత భేదాలకు అతీతంగా సమానత్వ భావనను నెలకొల్పిన ఆయన ఆశయాలను యువత స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు . జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ , విభిన్న కులాలు, మతాలు, భాషలు, సంస్కృతులు కలిగిన దేశం అయినప్పటికీ భారతదేశం ఐక్యంగా నిలబడటానికి ప్రధాన కారణం రాజ్యాంగమని అన్నారు. ప్రపంచంలోని ఇతర దేశాలతో పోలిస్తే భారత రాజ్యాంగం చాలా తక్కువ సవరణలతోనే సమర్థవంతంగా కొనసాగుతుండటం అంబేద్కర్ దూరదృష్టికి నిదర్శనమన్నారు. సమాజంలో మానవతా విలువలకు ప్రాధాన్యం ఇస్తూ, కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ సమానంగా జీవించేలా కృషి చేయాలని, అంబేద్కర్ స్ఫూర్తిని ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. అనంతరం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఏప్రిల్ 14 నుండి 20 వరకు నిర్వహించనున్న అగ్నిమాపక వారోత్సవాల గోడపత్రికను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. అలాగే రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అరైవ్-అలైవ్" ( అర్రైవ్ అలైవ్)కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రహదారుల భద్రతపై ప్రత్యేకంగా ప్రతిజ్ఞ చేయించారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించడం, హెల్మెట్ మరియు సీట్‌బెల్ట్ వినియోగాన్ని తప్పనిసరిగా అనుసరించడం, మద్యపానం చేసి వాహనం నడపకపోవడం, వేగ నియంత్రణ పాటించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ప్రజల ప్రాణ రక్షణలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు సామూహికంగా కృషి చేయాలని అధికారులు పిలుపునిచ్చారు. అనంతరం కలెక్టర్ జడ్పీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జెడ్పీ సీఈఓ నాగలక్ష్మి, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి శ్రీలత, జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటరమణ, తూనికలు కొలతలు శాఖ అధికారి మనోహర్, వైద్యశాఖ అధికారి తుకారాం రాథోడ్, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సుజాత, జిల్లా అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు డాక్టర్ మద్దెల శివకుమార్, సబ్బారపు మధుసూదన్ రావు, పీక కృష్ణ, కుసపాటి శ్రీనివాస్, కోలపూరి ధర్మరాజు, సలింగటి శ్రీనివాస్, కమిటీ కో-కన్వీనర్లు, సభ్యులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సమానత్వ సమాజ నిర్మాణానికి అంబేద్కర్ ఆశయాలే మార్గదర్శకం...

**అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**



**ఖమ్మం జిల్లా, ఏప్రిల్ 14, నేటి మన దేశం,ప్రతినిధి** సమానత్వ సమాజ నిర్మాణానికి అంబేద్కర్ ఆశయాలే మార్గదర్శకమని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తెలిపారు. అదనపు కలెక్టర్, మంగళవారం స్థానిక శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం, హక్కుల పరిరక్షణకు ఆయన చూపిన దారి ప్రతి ఒక్కరికీ ఆదర్శమని తెలిపారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి వారు చేసిన కృషి అపారమని, సమాజంలో ప్రతి వ్యక్తి వారి ఆశయాలను ఆచరణలో పెట్టాలని సూచించారు. ప్రస్తుత కాలంలో సోషల్ మీడియా విస్తృతి పెరిగిన నేపథ్యంలో వ్యక్తులపై, అంబేద్కర్ వంటి మహనీయులపై కూడా నెగటివ్ ప్రచారం జరుగుతున్నది దురదృష్టకరమని అన్నారు. అంబేద్కర్ ఒక్కరే రాజ్యాంగాన్ని రచించలేదు కానీ డ్రాఫ్టింగ్ కమిటీకి అధ్యక్షుడిగా కీలక పాత్ర పోషించారని తెలిపారు. స్వాతంత్ర్య సమర కాలం నుంచే దేశం స్వాతంత్ర్యం తర్వాత ఎలా ముందుకు సాగాలి, సామాజిక, ఆర్థిక సమానత్వం ఎలా సాధించాలి అనే అంశాలపై విస్తృత చర్చలు జరిగాయని, వాటిలో అంబేద్కర్ పాల్గొని ప్రజాస్వామ్య పాలనకు దారి చూపారని అన్నారు. అంబేద్కర్ అణగారిన వర్గాల గొంతుకగా నిలిచారని, 1932 పూణా ఒప్పందం ద్వారా ఎస్సీ, ఎస్టీలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించేందుకు కృషి చేశారని పేర్కొన్నారు. కార్మిక శాఖ మంత్రిగా విశేష సేవలు అందించారని, గొప్ప ఆర్థికవేత్తగా కూడా గుర్తింపు పొందారని తెలిపారు. దేశ అభివృద్ధికి సాగునీటి ప్రాధాన్యతను చాలా ముందుగానే గుర్తించారని అన్నారు. "బోధించు -- సమీకరించు -- పోరాడు" అనే అంబేద్కర్ నినాదాన్ని ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని అన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం, రాజకీయ సాధికారత కొంత వరకు సాధ్యమవడం రాజ్యాంగ ఫలితమేనని, అయితే ఆర్థిక అసమానతలు తగ్గాల్సిన అవసరం ఉందన్నారు. నినాదాలతో కాదు, అమలు తోనే మార్పు సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. అంబేద్కర్ ప్రతిపాదించిన "భిన్నత్వంలో ఏకత్వం" భావనను భారతదేశం అనుసరిస్తోందని, ఆయనపై అనేక గ్రంథాలు అందుబాటులో ఉన్నందున ప్రతి ఒక్కరూ చదవాలని సూచించారు. స్వాతంత్ర్యం వచ్చి ఇన్ని సంవత్సరాలు అయినా గ్రామాల్లో వర్గాల వారీగా వేర్వేరు కాలనీలు ఉండటం సముచితం కాదని, దీనిపై సమాజం పునరాలోచన చేయాలని అన్నారు. విద్య, సామాజిక స్వాతంత్ర్యం, ఆర్థిక, రాజకీయ స్వేచ్ఛ సాధించినప్పుడే గౌరవం వస్తుందని తెలిపారు. అంబేద్కర్ తన జీవితంలో అనేక అవమానాలు ఎదుర్కొన్నప్పటికీ విద్యతో ఎదిగి ప్రపంచ వ్యాప్తంగా గౌరవం పొందారని గుర్తుచేశారు. మూఢనమ్మకాలను అప్పట్లోనే ఆయన తీవ్రంగా విమర్శించారని అన్నారు. ఈ ఏడాది స్టడీ సర్కిల్ ప్రారంభం కానుందని, దాన్ని పూర్తి స్థాయిలో వినియోగించు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారిణి జి. జ్యోతి, జయంతోత్సవ కమిటీ కన్వీనర్ లు బచ్చలకూరి వెంకటేశ్వర్లు, లింగాల రవికుమార్, అధ్యక్షులు తూరుగొంటి అంజయ్య, కొర్లపాటి చిరంజీవి, గౌరవ అధ్యక్షులు ముడుసు జాకబ్ ప్రతాప్, జముళ్ళమూడి దాస్ మహారాజ్, మోట పోతుల బాబురావు, నందిపాటి మనోహర్, గుండ్ల రవికుమార్, కొరిపల్లి శ్రీనివాస్, కో కన్వీనర్స్, గౌరవ సలహాదారులు, కమిటీ సభ్యులు, ఆర్కిటెక్చర్, న్యూరో సర్జన్, డాక్టర్లు, వివిధ కుల సంఘ నాయకులు, ప్రతినిధులు, న్యాయవాదులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, స్థానిక నాయకులు, గ్రామ ప్రజలు, సాంస్కృతిక సారథి కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ భారత రత్న, రాజ్యాంగ శిల్పి : డాక్టర్ రవి శేఖర్ రెడ్డి



**జూబ్లీహిల్స్ ఏప్రిల్ 14 (నేటి మనదేశమ్ ప్రతినిధి)** అసమానతలు లేని భారతీయ సమాజం కోసం పరితపించి భారత రాజ్యాంగ రూప కల్పన చేసిన బహుముఖ ప్రజ్ఞా శాలి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి .ఆర్ అంబేద్కర్ అని ఏఐసీసీ జాతీయ కో ఆర్డినేటర్ డాక్టర్ పి.వీ.రవి శేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం అంబేద్కర్ జయంతి ని పురస్కరించుకొని రహమత్ నగర్ డివిజన్ శ్రీరామ్ నగర్ చౌరస్తా లో స్థానిక దళిత సంక్షేమ సమితి ఆధ్వర్యములో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డాక్టర్ రవి శేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి అక్కడ ఏర్పాటు చేసిన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి ప్రసంగించారు. కార్యక్రమములో దళిత సంక్షేమ సమితి అధ్యక్ష, కార్యదర్శులు అనిల్ కుమార్, ప్రశాంత్ ,ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ భరత్, శేఖర్, బి.సి చైతన్య వేదిక నగర కార్యదర్శి టి.వినోద్ కుమార్ ,నాగరాజు , మైనార్టీ నాయకుడు ఇంతియాజ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు

# ప్రపంచ దార్శనికుడు,భారత దేశ కీర్తి పతాక

**-డా.'బాబా సాహెబ్ అంబేద్కర్'కి నివాళులు అర్పించిన బోరంచు శ్రీకాంత్ రెడ్డి.**



**అదిలాబాద్ ఏప్రిల్ 14 (నేటి మన దేశమ్ ప్రతినిధి.** భారతదేశాన్ని లౌకిక,గణతంత్ర, ప్రజాస్వామిక రాజ్యంగా తీర్చిదిద్దేందుకు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అనుసరించిన కార్యాచరణ మహోన్నతమైనదని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి అన్నారు. భారతరత్న డా॥ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని అంబెద్కర్ చౌరస్తాలో డిసిసి నరేష్ జాదవ్,మున్సిపల్ చైర్మన్ బండారి అనూష సతీష్ ,మాజీ డిసిసి అధ్యక్షులు సాజిద్ ఖాన్, మాజీ డీసీసీబీ బోజా రెడ్డి,లైబ్రరీ చైర్మన్ మల్లెపూల నర్సయ్య ,మాజీ మార్కెట్ చైర్మన్ సంజీవ్ రెడ్డి,కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ దేశానికే అత్యుత్తమైన రాజ్యాంగాన్ని అందించిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఒక విజనరీ లీడర్,సామాజిక న్యాయం కోసం అలుపెరగని పోరాటం చేసిన మహనీయుడని అన్నారు. తెలంగాణ ప్రజాప్రభుత్వం వెనకబడిన వర్గాల సంక్షేమనికి కట్టుబడి ఉండి వారి అభివృద్ధికి బాటలు వేస్తోందని అన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, చైర్మన్ పుల్కం రాజు నివాళులు**



**వేములవాడ, ఏప్రిల్ 14: నేటి మన దేశమ్ ప్రతినిధి** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు వేములవాడ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి ఆది శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశానికి అద్భుతమైన రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ బాబాసాహెబ్ చూపిన మార్గంలో నడిచినప్పుడే సమాజంలో సమానత్వం సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నరాల శేఖర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, కౌన్సిలర్లు తుమ్ మధు, కుమ్మరి శంకర్, కుమ్మరి శ్రీనివాస్, సిరిగిరి సంగీత శ్రీకాంత్, అన్నారం శ్రీనివాస్, కొండ శేఖర్, తోట రాజు, అంబేద్కర్ సంఘం నాయకులు, వివిధ పార్టీల నాయకులు, అధికారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని 'జై భీమ్' నినాదాలతో నివాళులు అర్పించారు.

# అంబేద్కర్ భవన్ లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు..



**నిర్మల్, ఏప్రిల్ 14 ( నేటి మనదేశమ్ ప్రతినిధి):** మంగళవారం పట్టణంలోని అంబేద్కర్ భవన్ లో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా, ముందుగా పంచశీల జెండా ఎగురవేశారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జ్యోతి ప్రజ్వలన గావించారు. పలువురు అధికారులు, సంఘాల నాయకులు మాట్లాడుతూ, అంబేద్కర్ గొప్పతనాన్ని వివరించారు. భారత రాజ్యాంగ రచనలో ఆయన పోషించిన పాత్రను గుర్తు చేశారు. ప్రపంచం గర్వించదగ్గ మేధావి అంబేద్కర్ అని కొనియాడారు. ప్రతి ఒక్కరు అంబేద్కర్ ను మార్గదర్శకంగా తీసుకొని మెరుగైన భారతదేశం నిర్మాణానికి తోడ్పాటు అందించాలని తెలిపారు. పలువురు విద్యార్థులు ప్రదర్శించిన సంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ జయంతి వేడుకల్లో ఆర్డీవో రత్నకళ్యాణి, ఎస్సీ, బిసి సంక్షేమ అధికారులు దయానంద్, శ్రీనివాస్, సిపిఓ జీవరత్నం, తహసిల్దార్ లు రాజు, ప్రభాకర్, ఇతర అధికారులు, పలువురు సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# దేశం గర్వించదగ్గ మేధావి అంబేద్కర్..

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



**నిర్మల్, ఏప్రిల్ 14 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** భారత రాజ్యాంగ రూపకర్త, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పిలుపునిచ్చారు. మంగళవారం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని నిర్మల్ పట్టణంలోని మినీ ట్యాంక్ బండ్ సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఆమె పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు పంచశీల జెండాను ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. అంబేద్కర్ ప్రపంచం గర్వించదగ్గ గొప్ప మేధావి అని కొనియాడారు. బడుగు, బలహీన వర్గాలు వివక్షకు గురవుతున్న కాలంలో, సమసమాజ స్థాపనే లక్ష్యంగా ఆయన అహర్నిశలు శ్రమించారని గుర్తుచేశారు. చిన్నతనం నుంచే ఎన్నో కష్టాలను ఎదుర్కొని, ఉన్నత విద్యను అభ్యసించి, దేశానికి పటిష్టమైన రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడని ప్రశంసించారు. ఆయన అడుగుజాడల్లో నడుస్తూ, సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలని సూచించారు. అనంతరం జయంతి వేడుకల్లో భాగంగా ప్రత్యేకంగా 'అరైవ్ అలైవ్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా కలెక్టర్ అధికారులతో కలిసి రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఎస్సీ సంక్షేమ శాఖాధికారి దయానంద్, సీపీఓ జీవరత్నం, డి ఈ ఓ భోజన్న, వివిధ సంఘాల నాయకులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలను ప్రతి పౌరుడు అనుసరించాలి : కొత్త వెంకటేష్



**జూబ్లీహిల్స్ ఏప్రిల్ 14 (నేటి మనదేశమ్ ప్రతినిధి)** భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ప్రతి పౌరుడు కొనసాగించాలని బోరబండ డివిజన్ బీజేపీ పార్టీ అధ్యక్షుడు కొత్త వెంకటేష్ పేర్కొన్నారు. మంగళవారం బోరబండ సైట్ 3 వికార్ సెక్షన్, మరియు మోతీ నగర్ కూడలిలో గల బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాలకు జయంతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ కు పూలమాలలు వేశారు. భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ప్రపంచ మేధావిగా గుర్తింపు పొందడం భారతీయులకు గర్వకారణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వినోద్, మధు, కుమార్, లాల్, అన్నపూర్ణ, షర్మిల, శరణ్ రెడ్డి భాస్కర్, మారేడు మోహన్, పాల్, సర్వ శ్రీనివాస్, దర్గా, అమరావతి, భాస్కర్, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆలోచనలు సమాజానికి మార్గదర్శకాలు

**- సీనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్ జాదవ్**



**వేములవాడ, ఏప్రిల్ 14: నేటి మన దేశమ్ ప్రతినిధి** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచనలు సమాజానికి మార్గదర్శకాలని వేములవాడ సీనియర్ సివిల్ జడ్జ్ అజయ్ కుమార్ జాదవ్ అన్నారు. మంగళవారం అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో కోర్టులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్ జాదవ్, జూనియర్ సివిల్ జడ్జి కె.జ్యోతిర్మ్మయి, డి.ఎస్.పి శ్రీనివాసులతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్ జాదవ్ మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు కల్పించడం, న్యాయం అందరికీ చేరేలా కృషి చేసిన మహానుభావుడు అంబేద్కర్ అని అన్నారు. న్యాయ వ్యవస్థలో పారదర్శకత, నిష్పక్షపాత భావం ఎంతో ముఖ్యమని, ప్రతి పౌరుడు చట్టాలను గౌరవించాల్సిన బాధ్యత ఉందని సూచించారు. జడ్జి కె. జ్యోతిర్మ్మయి మాట్లాడుతూ అంబేద్కర్ సిద్ధాంతాలను యువత ఆచరణలో పెట్టాలని, విద్య ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమవుతుందని అన్నారు. అనంతరం డిఎస్పి శ్రీనివాసులు మాట్లాడుతూ సామాజిక సమానత్వం, సోదరభావం పెంపొందించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం అధ్యక్షులు పిట్టల మనోహర్, ఉపాధ్యక్షులు గొంటి శంకర్, ప్రధాన కార్యదర్శి పుప్పాల భాను కృష్ణ, జాయింట్ సెక్రెటరీ కనికరపు శ్రీనివాస్, కోశాధికారి జెట్టి శేఖర్, క్రీడల కార్యదర్శి వంగల కర్ణ, మహిళా ప్రతినిధి తమిరి అన్నపూర్ణ, సీనియర్ ఈసీ సభ్యులు నామాల రాజశేఖర్ రెడ్డి, మారుమొకం అనిల్ కుమార్, జూనియర్ ఈసీ సభ్యులు ఉల్లందుల అనిల్, వడ్లకొండ శ్రీకాంత్, సబ్ కోర్ట్ ఏజీపీ బొడ్డు ప్రశాంత్ కుమార్, ఏపీపీ అవధూత రజనీకాంత్, సీనియర్ న్యాయవాదులు నాగుల సత్యనారాయణ, నేరెళ్ల తిరుమలగౌడ్, పొత్తూరు అనిల్ కుమార్, విద్యాసాగర్ రావు, గుడిసె సదానందం, పెంట రాజు, పర్లపెల్లి అంజయ్య, నక్క దివాకర్, మాదాసుదేవయ్య, గడ్డం సత్యనారాయణ రెడ్డి, కటకం జనార్ధన్, రేగుల రాజకుమార్ న్యాయవాదులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జాతి కోసం రాజకీయ నాయకులు మారమని అంబేద్కర్ సాక్షిగా “తెలుగు శక్తి” మనవి

- జాతిని తాకట్టు పెట్టి పదవులు తెచ్చుకునే నాయకులు కాదు..
- జాతి కోసం పదవులను తృణప్రాయంగా వదులుకునే నిజాయితీ గల నాయకులు కావాలి
- దళితుల హక్కుల కోసం పోరాడిన గొప్ప నాయకుడు
- అంటరానితనం నిర్మూలనకు మరియు సమానత్వం కోసం కృషి
- తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ (బివిఆర్)



**విశాఖపట్నం, ఏప్రిల్ 14 నేటి మనదేశమ్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఆ మహనీయుడి సేవలను స్మరించుకుంటూ తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ (బివిఆర్) మంగళవారం ఉదయం విశాఖపట్నంలో ఎల్ఐసి బిల్డింగ్ దగ్గర ఆయన విగ్రహానికి పూలుమాలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బివిఆర్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భారత రాజ్యాంగ శిల్పి, సంఘ సంస్కర్త మరియు దళితుల హక్కుల కోసం పోరాడిన గొప్ప నాయకుడు. మహర్ కుటుంబంలో జన్మించి, చిన్నతనంలో కుల వివక్షను ఎదుర్కొన్న ఆయన, అపారమైన మేధస్సుతో ఉన్నత విద్యను అభ్యసించారు. స్వతంత్ర భారతదేశపు మొదటి న్యాయశాఖ మంత్రిగా, అంటరాని తనం నిర్మూలనకు మరియు సమానత్వం కోసం కృషి చేశారు. జాతిని తాకట్టు పెట్టి పదవులు తెచ్చుకునే నాయకులు కాదు మనకు కావాల్సింది జాతి కోసం పదవులను తృణప్రాయంగా వదులుకునే నిజాయితీ గల నాయకులు కావాలి అని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోరుకునే వారని ఇప్పటికైనా జాతి కోసం రాజకీయ నాయకులు మారమని అంబేద్కర్ సాక్షిగా తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పప్పూరు నికుంజ్, ఫిలిం డైరెక్టర్ వి.వంశీ బాబు, ప్రొఫెసర్ పెంటకోట త్రినాధరావు, కంఠంనేని కృష్ణ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## వాడవాడలా పండుగలా జరిగిన అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు



**అనంతగిరి, ఏప్రిల్ 14 నేటి మనదేశమ్ :** మండలంలో నేటి ఏజెన్సీ ముఖద్వారం కాశీపట్నం పంచాయతీలో కాశీ పట్నం గ్రామంలో అంబేద్కర్,135జయంతి కార్య క్రమం లో బాగంగా అంబేద్కర్ విగ్రహానికి సచి వాలయ సిబ్బంది మరియు నాయకులు, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు, ఈకార్యక్రమంలో వ్యక్తులు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను మనం పాటించినప్పుడే వారికిచ్చే నిజమైన నివాళులు అని కొని యాడారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జనపరెడ్డి లక్ష్మి,సచివాలయ సిబ్బంది వెల్ఫేర్ ఆఫీసర్ నాయుడు, అనంతగిరి మండల తెలుగు దేశం పార్టీ ఉపాధ్యక్షుడు మజ్జి భీమ రాజు, క్లస్టర్ ఇన్ చార్జి బిడ్డా మహేష్, తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు గుజ్జెల సన్యాశి దేవుడు పంచాలసన్నిబాబు తదితరులు పాల్గొన్నారు,

## మండల కేంద్రం ఆవరణలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు



**కొయ్యూరు, ఏప్రిల్ 14 నేటి మనదేశమ్ :** మండల కేంద్రం ఆవరణలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జిసిసి చైర్మన్ ఎం వి వి ఎస్ ప్రసాద్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాతగా అందరికీ తెలిసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గొప్ప ఆర్థిక వేత కూడా అన్నారు. అలాంటి మహనీయుడు జయంతి వేడుకలను జరుపు కోవడం మనందరి అదృష్టం ఉన్నారు. సిపిఎం పార్టీ నాయకులు సూరిబాబు మాట్లాడుతూ, అణ గారిన, వర్గాల హక్కుల సాధన కోసం, జీవితాంతం పోరాడిన అంబేద్కర్, సామాజిక న్యాయం, సమానత్వం, స్వేచ్ఛ కోసం నిరంతరం కృషి చేశారని ఆయన కొని యాడారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పీట సింహాచలం, పలువు ఉపాధ్యాయులు, నర్సి పాపారావు, తెలుగుదేశం పార్టీ నాయకులు బకీర్ ఖాన్, బాసి, బూరుగులయ్య, తో పాటు పలువురు అధిక సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు.

## తెదేపా కార్యాలయంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు



**నరసన్నపేట, ఏప్రిల్ 14 నేటి మనదేశమ్ :** నరసన్నపేటలో మంగళవారం అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి కొనియాడారు. స్థానిక లక్ష్మీ టాకీస్ కూడలిలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. తెదేపా కార్యాలయంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు జరిగాయి. పెద్ద సంఖ్యలో తెదేపా కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## వినతుల పరిష్కారానికి కృషి



**విజయనగరం, ఏప్రిల్ 14 (నేటి మనదేశమ్) :** ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి కృషి చేస్తామని కమిషనర్ బాలస్వామి అన్నారు. సోమవారం నగర ప్రజలు నుంచి వినతులు స్వీకరించారు. టౌన్ ప్లానింగ్ విభాగానికి సంబంధించి, ఇంజినీరింగ్ విభాగానికి సంబంధించి వినతులు వచ్చాయి. వాటిని స్వీకరించిన కమిషనర్ సమస్యల పరిష్కారానికి తగు చొరవ చూపాలని ఆయా విభాగాల అధికారులకు ఆదేశించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ తాగునీటికి ఇబ్బంది లేకుండా అవసరమైన చర్యలను చేపడుతున్నామన్నారు. ప్రజలు కూడా తాగునీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు. ఎండలు తీవ్రతరమ వుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. పారిశుధ్య నిర్వహణ సక్రమంగా చేపట్టాలినగరంలో పారిశుధ్య పరంగా ఎటువంటి లోటుపాట్లు తలెత్తకుండా నిరంతర పర్యవేక్షణ ఉండాలని సిబ్బందికి, సచివాలయ కార్య దర్శులకు సహాయ కమిషనర్ కిల్లాన అప్పలరాజు సూచించారు. సోమవారం నగరంలోని పలు ప్రాంతాలలో పర్యటించారు. పారిశుధ్యపరంగా సిబ్బంది పనితీరును గమనించారు. హాజరు పట్టికను పరిశీలించారు.

## 49 కిలోల గంజాయి స్వాధీనం



**విజయనగరం, ఏప్రిల్ 14 (నేటి మనదేశమ్) : :** ఒడిశా నుంచి బెంగళూరుకు తరలిస్తున్న 49.14 కిలోల గంజాయిని వన్‌టౌన్, టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. నలుగురిని అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. ఈ మేరకు సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎస్పి ఎ.ఆర్.దామోదర్ వివరాలను వెల్లడిం చారు. ఆయన కథనం ప్రకారం..నగరంలోని గూడ్స్‌షెడ్ రోడ్డులో మహిళతో సహా నలుగురు వ్యక్తులు అనుమానా స్పదంగా సంచరిస్తున్నట్లుగా వన్‌టౌన్, టాస్క్‌ఫోర్సు పోలీసులకు సమాచారం అందింది. వెంటనే పోలీసులు రైడ్ చేసి, నిందితులను అదుపులోకి తీసుకొని, వారి బ్యాగులను తనిఖీ చేశారు. 40 ప్యాకెట్లలో 49.147 కిలోల గంజాయి గుర్తించారు. రెండు సెల్‌ఫోన్లు, రూ.650 నగదును సీజ్ చేశారు. నిందితులు కర్ణాటకకు చెందిన వరుణ్ కుమార్ మణి, నిషా బైరపురా హరీష్, ప్రదీప్ సురేష్, అభిలాష్ రవిరావుగా గుర్తించారు. ఇందులో వరుణ్‌కుమార్ మణి, నిషా బైరిపురా హరీష్ దంపతులు. ఒడిశాలోని రాయగడ నుంచి గంజాయి తీసుకొస్తూ పోలీసులకు పట్టుబడ్డారు. గంజాయిని సీజ్ చేయడంలో క్రియాశీలకంగా పని చేసిన వన్‌టౌన్ సిఐ ఆర్.వి.ఆర్.కె.చౌదరి, ప్రొబేషనరీ ఎస్ఐ జి. కమల భార్గవ్ , ఇతర పోలీసు అధికారులు, సిబ్బందిని ఎస్పి అభినందించారు.

## అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం



**నరసాపురం, ఏప్రిల్ 14 (నేటి మనదేశమ్) :** స్థానిక అగ్నిమాపక కేంద్రం ఆధ్వర్యంలో ఈనెల 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు అగ్నిమాపక వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు స్టేషన్ ఫైర్ ఆఫీసర్ కె.భాస్కర్ రామమ్ తెలిపారు. సోమవారం విలే కరులతో మాట్లాడుతూ వారం రోజుల పాటు ప్రజలకు అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు రూపొందించినట్లు వివరించారు. సురక్షిత పాఠశాలలు, సురక్షిత ఆసుపత్రులు, అగ్ని భద్రతపై స్పృహ ఉన్న సమాజం – మంటల నివారణకు కలిసి పనిచేస్తాయి అనే నినాదంతో ఈ కార్యక్రమాలు సాగుతాయని ఆయన పేర్కొన్నారు. వారోత్స వాల్లో భాగంగా పాఠ శాలలు, కళాశాలలు, సినిమా థియేటర్లు, పెట్రోల్ బంకులు, రద్దీగా ఉండే బహిరంగ ప్రదేశాల్లో ‘మాక్ డ్రిల్స్’ నిర్వహిస్తామని వెల్లడించారు. ప్రమాదవశాత్తూ మంటలు అంటుకున్నప్పుడు ప్రాణ, ఆస్తి నష్టాన్ని ఎలా నివారించాలి, గ్యాస్ లీకేజీ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అగ్నిమాపక యంత్రాలను ఎలా ఉపయోగిం చాలో ప్రజలకు ప్రత్యక్షంగా చూపిస్తామని భాస్కర్ రామమ్ చెప్పారు. ముఖ్యంగా వేసవి కాలంలో ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉండటం వల్ల అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువని, ప్రజలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. ఏదైనా ప్రమాదం సంభవించినప్పుడు ఏ మాత్రం ఆలస్యం చేయకుండా తక్షణమే అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించాలని సూచించారు.

## టిడ్కో గృహ రుణాలు రద్దు చేయాలని ధర్నా




**సామర్లకోట, ఏప్రిల్ 14 (నేటి మనదేశమ్) :** ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం టిట్కో గృహ రుణాలు రద్దు చేయాలని టిడ్కో గృహాల రుణాలు రద్దు చేయాలని స్థానిక తహశీల్దారు కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ పట్టణంలోని జగ్గమ్మగారి పేటలో 500 టిడ్కో గృహ సముదాయాలు ఉన్నాయని తెలిపారు. గత వైసిపి హయాంలో నిర్మించిన ఈ గృహాలు ఆనాడు లబ్ధిదారులకు ౦౦1గా నిర్మిస్తామని చెప్పి తరువాత దాన్ని ౦౦3గా మార్పు చేశారు. ఒక్కొక్క ప్లాట్‌కు రూ.7 లక్షల విలువ నిర్ణయిం చారు. దీనిలో రాష్ట్ర ప్రభుత్వం రూ.లక్షా 50 వేలు, కేంద్ర ప్రభుత్వం రూ.లక్షా 50 సబ్సిడీ మొత్తం రూ.3 లక్షలుగా నిర్ణయించారన్నారు. లబ్ధిదారుల నుంచి అడ్వాన్సుగా రూ.లక్ష తీసుకున్నారని ఇక మిగిలిన రూ.3 లక్షల రుణం ప్రతి నెలా బ్యాంకులో చెల్లించమని చెప్పారన్నారు. కానీ వాస్తవంలో చూస్తే నెలకు రూ.4000 చొప్పున 20 ఏళ్లు చెల్లించాలని చెప్తున్నారన్నారు. ఇలా చూస్తే ఈ మొత్తం సుమారు రూ.10 లక్షలు అవుతుందని, ప్రభుత్వం ఉచితంగా ఇవ్వాల్సిన ఇళ్లకు రూ.3 లక్షలు రుణం అని చెప్పి, రూ.10 లక్షలు వసూలు చేయడం వల్ల తీవ్రమైన రుణభారం అవుతుందని తెలిపారు. టిడ్కో లబ్ధిదారులకు డ్వాక్రా రుణాలు వచ్చిన సరే వారికి ఇవ్వ కుండా బ్యాంకులు జమ చేసుకుంటు న్నాయని, తల్లికి వందనం సొమ్ములు కూడా దీనికి జమ చేసుకుంటున్నారని, బంగారంపై తీసుకున్న రుణాల సొమ్మును కూడా జమ వేసుకుంటు న్నారని చెప్పారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల సొమ్మును లబ్ధిదారులకు చెందకుండా బ్యాంకులు ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీల మాదిరిగా దోచేస్తున్నాయన్నారు.

ఎన్నికల ప్రచార సమయంలో సిఎం చంద్రబాబు రుణాలు చెల్లించవద్దని, రుణాలు మాఫీ చేస్తామని హామీ ఇచ్చారని, కానీ ఇప్పటివరకు ఎటువంటి ప్రకటనా చేయలేదని చెప్పారు. కాబట్టి తక్షణమే ప్రజలకు రుణ భారంగా ఉన్న గృహ రుణాలను రద్దు చేసి, ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్ కె.పద్మజకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్.వరలక్ష్మి, కె.వెంకటలక్ష్మి, పి.లక్ష్మి, ఎన్.శాంత లీల, వై.శ్రీదేవి, డి.మహేశ్వరి, ఎ.దుర్గ లక్ష్మి, సిపిఎం నాయకులు కరణం గోవిందరాజు, బాలం సత్తిబాబు, కరణం సత్యనారాయణ, తుంపాల శ్రీను, కరణం ఏడుకొండలు, కరణం రామకృష్ణ, ప్రవీణ్, చరణ్ పాల్గొన్నారు.

## అగ్నిమాపక వాహనాన్ని ప్రారంభించిన మంత్రి బి.సి.జనార్ధన్ రెడ్డి



**బనగానపల్లె (నంద్యాల( ఏప్రిల్ 14 (నేటి మనదేశమ్) :** పట్టణంలోని అగ్నిమాపక కేంద్రంలో అగ్నిమాపక వాహనాన్ని రాష్ట్ర రోడ్లు భవనాలు పెట్టుబడులు మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బి.సి. జనార్ధన్ రెడ్డి మంగళ వారం ప్రారంభించారు. బనగానపల్లె నియోజక వర్గ ప్రజల రక్షణ కోసం అత్యాధునిక సాంకేతికతతో కూడిన కొత్త అగ్నిమాపక వాహనాన్ని జెండా ఊపి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ప్రారంభించారు.

విపత్తుల సమయంలో సత్వర స్పందన, ప్రజలకు రక్షణ కోసం, అగ్ని మాపక శాఖను బలోపేతం చేసేందుకు నూతన వాహనాలను ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ అధికారులు పాల్గొన్నారు.

## గిరిజనుల నిరసన



**శృంగవరపుకోట :** పంచాయతీ పరిధిలోని గిరిశిఖర గ్రామం రేగపుణ్యగిరికి రోడ్డు పనులు పూర్తిచేయాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యాన గిరిజనులు సోమవారం ఎంపిడిఒ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. తొలుత వంటావార్పు కార్యక్రమానికి సిద్ధమవగా, అనుమతులు తీసుకోలేదని పోలీసులు అంగీకరించలేదు. దీంతో గిరిజనులు నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గాడి అప్పారావు మాట్లాడుతూ ఆదివాసీల నివాస ప్రాంతానికి సుమారు రూ.4.50 కోట్లతో తారురోడ్డు మంజూరైనా, నిర్మాణ పనుల్లో అధికారులు, కాంట్రాక్టర్ జాప్యం వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. రోడ్డు నిర్మాణానికి ఆటంకాలను తొలగించి, ఆగిన రోడ్డు పనులు వేగవంతం చేయాలని పలు దఫాలుగా కలెక్టర్, ఎంపిడిఒలకు వినతులు అందజేసి, నిరసనలు చేపట్టామని తెలిపారు. గత వారం ధర్నా చేపడితే జిల్లా, మండల అధికారులు స్పందించి వారం రోజులు సమయం అడిగారని, శనివారం నుంచి పని ప్రారంభిస్తామని హామీ ఇచ్చి విస్మరించారని తెలిపారు. వెంటనే పనులు ప్రారంభించాలని, లేకుంటే ఇక్కడి నుంచి కదిలేది లేదని భీష్మించుకు కూర్చున్నారు. అనంతరం ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు నిరసన వద్దకు వచ్చారు. బుధవారం నుంచి పనులు ప్రారంభిస్తామని, భారీ వాహనాలను తెప్పించి తొందరగా పని అయ్యేటట్టు చూస్తామని హామీనిచ్చారు.

# ఒంటరి మహిళపై దాడి చేసి బంగారం దోపిడీ

మెరుపు వేగంతో స్పందించిన పోలీసులు
24 గంటల్లోనే నిందితుడిని పట్టుకున్న భిక్నూర్ పోలీసులు
దోపిడీకి గురైన 5 తులాల బంగారం రికవరీ నిందితుడు అరెస్ట్, రిమాండ్‌కు తరలింపు
పథకం వేసిన నేరం అయినా... పోలీసుల దృష్టి నుంచి తప్పించుకోలేరు
వివరాలు వెల్లడించిన కామారెడ్డి ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి




**కామారెడ్డి,ఏప్రిల్ 14.(నేటి మనదేశమ్ ప్రతినిధి)** 12.04.2026 రాత్రి సుమారు 8.30 గంటల సమయంలో భిక్నూర్ గ్రామం గాజులపేట గల్లీలో ఒంటరిగా నివసిస్తున్న ఉప్పరి లచ్చవ్వ ఇంటిలోకి గుర్తుతెలియని వ్యక్తి ప్రవేశించి, ఆమెపై రోకలి బండతో దాడి చేసి మెడలో ఉన్న బంగారు పూస్తేల తాడు మరియు గుండ్లను దోపిడీ చేసి పరారయ్యాడు. ఈ ఘటనపై బాధితురాలి కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు భిక్నూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు, ఏఎస్పీ చైతన్య రెడ్డి పర్యవేక్షణలో భిక్నూర్ పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి నిందితుడి కోసం గాలింపు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా సీసీటీవీ దృశ్యాలు మరియు అత్యాధునిక సాంకేతిక ఆధారాలను అత్యంత చాకచక్యంగా విశ్లేషించిన పోలీసులు, నేరం జరిగిన 24 గంటల లోపే నిందితుడు గజ్జ స్వామి (54)ని భిక్నూర్ చర్చ్ గేట్ వద్ద అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల విచారణలో నిందితుడు తాను చేసిన నేరాన్ని అంగీకరించగా, అతని వద్ద నుండి దోచుకున్న బంగారు ఆభరణాలు మరియు నేరానికి ఉపయోగించిన వస్తువులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

**కేసు వివరాల్లోకి వెళ్తే:**భిక్నూర్ గ్రామం గాజులపేట గల్లీకి చెందిన నిందితుడు గజ్జ స్వామి, అదే ప్రాంతంలో ఒంటరిగా నివసిస్తున్న ఉప్పరి లచ్చవ్వ కదలికలపై కొంతకాలంగా నిఘా పెట్టాడు. ఆమె ఒంటరిగా ఉండటం, పైగా ఒంటిపై బంగారం ధరించడాన్ని గమనించిన నిందితుడు, ఎలాగైనా ఆ సొత్తును దోచుకోవాలని పథకం రచించాడు. ఈ నెల 12వ తేదీ రాత్రి 8:30 గంటల సమయంలో, ఎవరూ గుర్తుపట్టకుండా ఉండేందుకు నిందితుడు ముందుగానే సిద్ధం చేసుకున్న మాస్క్ మరియు క్యాప్ ధరించి బాధితురాలి ఇంటిలోకి ప్రవేశించాడు. లోపలికి వెళ్లగానే ఎవరూ రాకుండా తలుపులు గడియపెట్టి, ఇంట్లో ఉన్న రోకలి బండతో బాధితురాలిపై విచక్షణారహితంగా దాడి చేశాడు. ఆమె తీవ్ర భయాందోళనకు గురైన సమయంలో, ఆమె మెడలో ఉన్న సుమారు 5 తులాల బంగారు ఆభరణాలను (పూస్తేల తాడు, గుండ్లు) బలవంతంగా లాక్కొని, బయట సిద్ధంగా ఉంచుకున్న తన బైక్‌పై వేగంగా పరారయ్యాడు. నిందితుడిని అరెస్ట్ చేసి, అనంతరం రిమాండ్‌కు తరలించడం జరిగింది.

**నిందితుడి వివరాలు:**గజ్జ స్వామి (54 సం॥), నివాసం: గాజులపేట గల్లీ, భిక్నూర్ గ్రామం.స్వాధీనం చేసుకున్న వస్తువుల వివరాలు: 1. 40 గ్రాముల బంగారు పూస్తేల తాడు 2. 10 గ్రాముల బంగారు గుండ్లు 3. నేరానికి ఉపయోగించిన బైక్ 4. మొబైల్ ఫోన్ 5. రోకలి బండ మరియు మాస్క్, క్యాప్. బిక్కనూరు పోలీసులు అత్యంత చాకచక్యంగా వ్యవహరించి, కేవలం 24 గంటల్లోనే కేసును ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేసిన సీఐ సంపత్ కుమార్,ఎస్ఐ అంజనేయులు మరియు వారి బృందాన్ని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారని కామారెడ్డి ఏఎస్పీ తెలిపారు.

# అంబేద్కర్ జయంతి సందర్భంగా ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం


ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



**కామారెడ్డి,ఏప్రిల్ 14.(నేటి మనదేశమ్ ప్రతినిధి)**ఇంటర్ నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవియఫ్) కామారెడ్డి జిల్లా విభాగం ఆధ్వర్యంలో, భారత రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా, తలసీమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరం జిల్లా కేంద్రంలోని కర్షక్ డిగ్రీ కళాశాలలో నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తలసీమియా వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న పిల్లలకు నిరంతర రక్తదానం ఎంతో అవసరమని, సమాజంలో ప్రతి ఒక్కరూ రక్తదానం పట్ల అవగాహన పెంచుకొని ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రక్తదానం చేసిన దాతలకు కలెక్టర్ స్వయంగా సర్టిఫికెట్‌లు హెల్మెట్లు అందజేశారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ విక్టర్,ఐవియఫ్ సభ్యులు, స్వచ్ఛంద సేవకులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.సమాజ సేవలో భాగంగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని కలెక్టర్ తెలిపారు.

# 100 సార్లు సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం

వేద పండితులు గంగవరం ఆంజనేయ శర్మ ఆధ్వర్యంలో




**కామారెడ్డి,ఏప్రిల్ 14.(నేటి మనదేశమ్ ప్రతినిధి)**కోడూరి ఆంజనేయ స్వామి క్షేత్రం కృష్ణమ్మ గుడి దగ్గర కామారెడ్డిలో తేదీ 19.04.26 ఆదివారం రోజున ఉదయం 8.00 గంటల నుండి వేద పండితులు బ్రహ్మశ్రీ గంగవరం ఆంజనేయ శర్మ వారి మార్గ దర్శనంలో భక్తులచే 100 సార్లు సామూహిక హనుమాన్ చాలీసా పారాయణ మహా యజ్ఞం నిర్వహించబడును. మధ్యాహ్నం 2.00 గంటలకు అన్న సమర్పణ కార్యక్రమం కలదు. కావున భక్తులందరూ సకాలంలో వచ్చేసి కార్యక్రమం విజయవంతం చేసి కోడూరి ఆంజనేయస్వామి కృపకు పాత్రులు కావాలని కోరినారు ఆలయ సేవకులు శ్రీ హనుమాన్ యోగా కేంద్రం మరియు భక్త బృందం.

# బంగారు మైసమ్మ దేవాలయం అభివృద్ధి కోసం కృషి చేద్దాం



**షాద్ నగర్ ఏప్రిల్14 (నేటి మనదేశమ్):** రాజాపూర్ మండల కేంద్రంలో ఉన్న బంగారు మైసమ్మ దేవాలయం అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరం సహకరించుకోవాలని పలువురు నాయకులు అభిప్రాయపడ్డారు. అదేవిధంగా భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించడం కోసం డబ్బాలు కూడా ఆర్థికంగా లాభాలు అర్జిస్తున్నారని, ఆలయ అభివృద్ధి కోసం టెండర్లు వెయ్యడం జరిగిందని పేర్కొన్నారు. టెండర్లో 85,000/- తక్కెనపల్లి వెంకటయ్య, అల్లె మల్లేష్ టెండర్ దక్కించుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాజాపూర్ గ్రామ సర్పంచ్ కావాలి రామకృష్ణ, కురువ కుల పెద్దలు, అల్లే తీర్పతయ్య, శ్రీకృష్ణ, బండ నర్సిములు, హన్మగాళ్ల బుగ్గయ్య, ఇబ్రహీంపల్లి ఉపసర్పంచ్ యాదగిరి, అల్లే యాదయ్య, తక్కెనపల్లి రాజు, అల్లే శ్రీనివాస్, గజ్జి మల్లయ్య, అల్లే మధుకుమార్, కడల రవి, కడల యాదయ్య, గజ్జి శ్రీశైలం, కడల రామకృష్ణ, గజ్జి నర్సిములు, అల్లే కృపెందర్, పాలుకొండ కుమార్, కడల బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# హుజూర్ నగర్‌లో ఘనంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

రాజ్యాంగ పితామహుడికి పూలమాలలు వేసి నివాళులర్పించిన టీజేఏ జిల్లా కమిటీ
అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి: టీజేఏ జిల్లా అధ్యక్షుడు షేక్ సైదా




**హుజూర్ నగర్ ఏప్రిల్ 14(నేటి మన దేశం ప్రతినిధి):**సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని తెలంగాణ జర్నలిస్ట్స్ అసోసియేషన్ (టిజేఏ) జిల్లా కమిటీ కార్యాలయంలో మంగళవారం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.టీజేఏ జిల్లా అధ్యక్షుడు షేక్ సైదా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు.?ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు షేక్ సైదా మాట్లాడుతూ భారతదేశానికి దిశానిర్దేశం చేసిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు.64 సబ్జెక్టులలో పాండిత్యం సంపాదించి,విదేశీ విశ్వవిద్యాలయం నుండి ఎకనామిక్స్‌లో పిహెచ్‌డి (పి హెచ్ డి) పొందిన తొలి భారతీయుడు అంబేద్కర్ అని గుర్తు చేశారు.లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లో 8 ఏళ్ల కోర్సును కేవలం 2 ఏళ్ల 3 నెలల్లోనే పూర్తి చేసి అద్భుతాన్ని సృష్టించారన్నారు.1927లో మహాద్ సత్యాగ్రహం ద్వారా దళితులకు నీటి హక్కు కోసం,హిందూ కోడ్ బిల్లు ద్వారా మహిళలకు ఆస్తి మరియు విడాకుల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం మరువలేనిది. దేశంలో కార్మికులకు ప్రస్తుతం ఉన్న 8 గంటల పని దినాన్ని నిర్ణయించడంలో అంబేద్కర్ కీలక పాత్ర పోషించారు.భారత రాజ్యాంగ డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్‌గా దేశానికి పటిష్టమైన రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు ఆయనేనని గుర్తుచేశారు.?హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ వద్ద 125 అడుగుల అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ఆయనకు దక్కిన గొప్ప గౌరవమని,ఇది అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో టీజేఏ సూర్యాపేట జిల్లా కమిటీ కోశాధికారి కొత్తపల్లి మధుసూదన్,ఎగ్జిక్యూటివ్ సభ్యులు కొల్లోజు నాగేంద్రాచారి,పెందుర్తి సతీష్,బయ్యారపు రవీంద్ర,రాకేష్,ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ కమిషనరేట్‌లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు

ఘనంగా నివాళులర్పించిన పోలీస్ కమిషనర్




**కరీంనగర్, ఏప్రిల్ 14: నేటి మన దేశమ్ ప్రతినిధి** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌లో నేడు వేడుకలను ఘనంగా నిర్వహించారు.కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం కమిషనరేట్ కార్యాలయంలో డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూఆధునిక భారతదేశ నిర్మాణంలో అంబేద్కర్ చేసిన కృషి అనన్యసామాన్యమని కొనియాడారు. సమానత్వం, న్యాయం మరియు సౌభాతృత్వం ప్రాతిపదికన సమాజాన్ని స్థాపించడానికి ఆయన చేసిన నిరంతర పోరాటం అందరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా, పోలీస్ యంత్రాంగం ఎల్లప్పుడూ రాజ్యాంగ విలువలను కాపాడాలని సి.పి. గౌష్ ఆలం స్పష్టం చేశారు. ప్రతి పౌరుడికి, ముఖ్యంగా అణగారిన వర్గాలకు హక్కులు అందేలా చూడటం మన బాధ్యత అని అన్నారు. ప్రజా సేవకులు అంబేద్కర్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని చిత్తశుద్ధితో, సామాజిక స్పృహతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కమిషనరేట్‌కు చెందిన అడిషనల్ డీసీపీ వెంకటరమణ, రిజర్వు ఇన్‌స్పెక్టర్లు రజినీకాంత్, జానిమియా, కిరణ్ కుమార్, ఇన్స్పెక్టర్ సరిలాల్ సబ్ ఇన్‌స్పెక్టర్లు మరియు కమిషనరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా హాస్పిటల్ లో పండ్లు.. పలహాలు పంచిన.... దిశ. ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ సభ్యులు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: ఏప్రిల్ 14: బూర్గంపహాడ్ (నేటి మన దేశమ్ ప్రతినిధి)**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బుడంపాడు మండల కేంద్రంలో దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ జాతీయ చైర్మన్ బివి రాజు మరియు కళ్యాణి సూచనల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు పూజల లక్ష్మి ఆదేశాల మేరకు ఉపాధ్యక్షురాలు సుజాత ఆధ్వర్యంలో ఈరోజు అంబేద్కర్ జయంతి సందర్భంగా బూర్గంపహాడ్ మండలంలో గవర్నమెంట్ హాస్పిటల్ లో చికిత్స కోసం వచ్చిన వారికి మరియు గర్భిణీ స్త్రీలకు ఫ్రూట్స్ మరియు బ్రేడ్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్యశాల సూపర్డెంట్ ముక్కోటేశ్వరరావు వారి బృందం మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షురాలు కందుల సుజాత పినపాక నియోజకవర్గం అధ్యక్షురాలు హలావత్ శారద బూర్గంపహాడ్ మండలం అధ్యక్షురాలు చెల్లి గంజి మంగ మరియు పినపాక నియోజకవర్గం ఎగ్జిక్యూటివ్ నెంబర్ ముదిగొండ వరలక్ష్మి మరియు జయమ్మ తదితర సభ్యులు పాల్గొన్నారు

# అసమానతలు లేని సమాజం కోసం పోరాటం చేసిన నాయకుడు బి ఆర్ అంబేద్కర్

విజయ్ సాగర్ బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు



**నారాయణపేట ఏప్రిల్14 (నేటి మన దేశమ్ ప్రతినిధి)** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 135 వ జన్మదిన సందర్భంగా ఈరోజు అంబేద్కర్ చౌరస్తా లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పట్టణ అధ్యక్షులు విజయ సాగర్ పూలమాలలు వేసి నివాళులర్పిస్తూ పట్టణ అధ్యక్షుడు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బడుగు బలహీనలా ఆశయాల కోసం, దళిత బహుజన వర్గాల అభివృద్ధి కోసం అసమానతలు లేని సమాజం కోసం నిత్యం పరితపించిన వ్యక్తి భారత రాజ్యాంగ నిర్మాణంలో కీలక పాత్ర వహించిన వ్యక్తి, అంటరానితనాన్నిపై అలుపెరగని పోరాటం చేసిన వ్యక్తి భారతరత్న అవార్డు గ్రహీత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు వందనాలు అంటూ మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో 3వార్డ్ కౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మ,7 వర్డ్ కౌన్సిలర్ నాడేపల్లి భరత్ ముసటి జ్యోతి, తిరుపతమ్మ, ప్రతాప్ రెడ్డి శేఖర్ రెడ్డి, కన్నా జగదీష్, పల్లా వెంకట్ రాములు, బుల్లెట్ రాజు, రామ్ రెడ్డి మంజీరా ఆనంద్ మరియు పార్టీ ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగింది.

# అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి



**కామారెడ్డి,ఏప్రిల్ 14.(నేటి మనదేశమ్ ప్రతినిధి)**భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ప్రతి పౌరుడు కొనసాగించాలని రాష్ట్ర ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు పున్న రాజేశ్వర్, కామారెడ్డి జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గజ్జల బిక్షపతి లు పేర్కొన్నారు. మంగళవారం కామారెడ్డి జిల్లా ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద జయంతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ కు పూలమాలలు వేశారు. భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ప్రపంచ మేధావిగా గుర్తింపు పొందడం భారతీయులకు గర్వకారణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం జిల్లా ప్రతినిధులు మోడీగామ మహేష్, ఉస్మానియా యూనివర్సిటీ, చెన్నయ్య సుశీల్ కుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు

## రాజ్యసభ సభ్యునిగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డి కి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ శుభాకాంక్షలు తెలిపారు



**కామారెడ్డి,ఏప్రిల్ 14.(నేటి మనదేశమ్ ప్రతినిధి)**రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ గారి నివాసంలో రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల రాజ్యసభ సభ్యునిగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డి కి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# అంబేద్కర్ కు ఘనంగా నివాళులు అర్పించిన చిట్టెం అభిజేయ్ రెడ్డి



**నారాయణపేట ఏప్రిల్ 14(నేటి మన దేశమ్ ప్రతినిధి)** డా అంబేద్కర్ జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన పీసీసీ మెంబెర్ చిట్టెం అభిజయ్ రెడ్డి మరియు మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి మొదట పట్టణంలోని సీవీర్ భవన్ లో అంబేద్కర్ ఫోటో కి పూలమాల వేసి నివాళులు అర్పించారు. తర్వాత పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి, అలాగే భైరంకొండ గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి అనంతరం ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అడుగు జాడల్లో నడుస్తూ ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ హన్మంతు ఆర్ టీ ఏ మెంబెర్ పోషల్ రాజేష్, కౌన్సిలర్లు గొల్ల రవి, రాజేష్ ఘట్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సలీం, నాయకులు మనోహర్ గౌడ్, బండి శివరాం రెడ్డి, శరణప్ప, సతీష్ గౌడ్, రాజేశ్వర్ గౌడ్, బోయ రమేష్, సరాఫ్ నాగరాజ్, వినోద్, అశోక్, రమేష్, అఖిలేష్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, మనోజ్, రవి కుమార్ గౌడ్, శివ, రాకేష్, వినయ్, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు రవి గౌడ్, సీతారాం రెడ్డి, పవన్, మాజిద్, అనిల్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియమాలపై అవగాహనతోనే ప్రాణ రక్షణ..

## - డీజీపీ శివధర్ రెడ్డి



**నిర్మల్, ఏప్రిల్ 14 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** నిర్మల్ జిల్లా సోన్ మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ శివధర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిళలతో కలిసి పాల్గొన్నారు. డీజీపీకి గుస్సాడీ నృత్యాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డీజీపీ శివధర్ రెడ్డి మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా 'అరైవ్ అలైవ్' కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ట్రాఫిక్ నియమాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ప్రతి ఒక్కరూ హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగాన్ని తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించడం వల్ల జరిగే ప్రమాదాలు కుటుంబాలను తీవ్రంగా దెబ్బతీస్తాయని పేర్కొన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్, మైనర్ డ్రైవింగ్ వంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రోత్సహించరాదని హెచ్చరించారు. రాష్ట్రంలో అధిక శాతం మరణాలు రోడ్డు ప్రమాదాల వల్లనే జరుగుతున్నాయని, ఇది ఆందోళనకరమని అన్నారు. ప్రతి గ్రామంలో రోడ్డు భద్రత కమిటీలు ఏర్పాటు చేసి, అవగాహన పెంపొందించాలని సూచించారు.

**ఎల్లప్పుడూ రోడ్డు భద్రతపై చైతన్యం కల్పించాలి..** జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లాలో అన్ని గ్రామాల్లో 'అరైవ్ అలైవ్' కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. బాధ్యతాయుతంగా ట్రాఫిక్ నియమాలు పాటిస్తే ప్రమాదాలను తగ్గించవచ్చని అన్నారు. వారోత్సవాలకే పరిమితం కాకుండా ఎల్లప్పుడూ రోడ్డు భద్రతపై చైతన్యం కల్పించాలని పిలుపునిచ్చారు. తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వకుండా జాగ్రత్త పడాలని సూచించారు.

**జీవితం కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత..**ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, గ్రామస్థులు ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంచుకోవడమే కాకుండా, ఇతరులకు కూడా తెలియజేయాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, జీవితం అమూల్యమని దానిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. సురక్షితంగా ఇళ్లకు చేరుకోవడమే 'అరైవ్ అలైవ్' కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు. రోడ్డు భద్రత వారోత్సవాల గోడప్రతులను ఆవిష్కరించారు. అనంతరం అంబేద్కర్ జయంతి సందర్భంగా గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి డీజీపీ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓ సుశాంత్ సుఖదేవ్ బోబడే, అదనపు ఎస్పీలు రాజేష్ మీనా, సాయికిరణ్, డిపిఓ శ్రీనివాస్, డిఎంహెచ్వో రాజేందర్, ఎంవిఐ మహేందర్, సర్పంచ్ వనజ, అధికారులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలంలో ఘనంగా అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ.


**సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (ప్రతినిధి, ఏప్రిల్ 14, (నేటి మనదేశమ్),**మారుమూల గ్రామాలు మరియు పట్టణ ప్రాంతాల లో నివసిస్తున్న ప్రజలు వేసవికాలాన్ని దృష్టిలో పెట్టుకొని అగ్ని ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు పహిస్తే ఎటువంటి ఆస్తి నష్టం కానీ ప్రాణ నష్టం కానీ సంభవించకుండా సురక్షితంగా ఉండవచ్చునని భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట అన్నారు. మంగళవారం తన ఛాంబర్ లో దేశవ్యాప్తంగా నేటి నుండి (ఏప్రిల్ 14) 20వ తేదీ వరకు నిర్వహించనున్న అగ్నిమాపక వారోత్సవాలను పురస్కరించుకుని వారోత్సవాలకు సంబంధించిన వాల్ పోస్టర్లను అగ్నిమాపక సిబ్బందితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హోటళ్ళు, హాస్పిటల్, పాఠశాలలు, పల్లె ప్రాంతాలలో గడ్డివాముల దగ్గర, తాటాకు ఇండ్లలో, వంట ఇంట్లో అజాగ్రత్త వలన వేసవి కాలంలో అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అగ్ని ప్రమాదాల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఈ వారోత్సవాలు దోహ దపడతాయని పేర్కొన్నారు. అగ్నిమాపక శాఖ సిబ్బంది ప్రాణాలకు తెగించి సేవలు అందించడం అభినందనీయమని అన్నారు. వారోత్సవాలు సందర్భంగా పలు ప్రముఖ కూడళ్లలో మరియు పల్లె ప్రాంతాలలోని సంతలలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు ప్రత్యేకంగా ప్రాక్టికల్ గా తెలియజేయాలని అలాగే అగ్ని ప్రమాదం జరిగినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరంగా అర్థమయ్యే రీతిలో తెలపాలని అన్నారు. ప్రజలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకొని అగ్ని ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలని ఆయన అన్నారు. వారోత్సవాల్లో భాగంగా వారం రోజులపాటు పట్టణం లోని వివిధ ప్రాంతాల్లో అగ్ని ప్రమాదాల నివారణపై ప్రదర్శనలు, అవగాహన సదస్సులు అగ్నిమాపక శాఖ వారు నిర్వహిస్తారని ప్రజలు ఆ ప్రదర్శనలను తిలకించి అగ్ని ప్రమాదం జరిగిన సందర్భంలో తీసుకోవలసిన జాగ్రత్తలు పూర్తిస్థాయిలో అవగాహన చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం అగ్నిమాపక కేంద్రం ఇన్చార్జి ఫైర్ ఆఫీసర్ ఎండి.సాధిక్ అగ్నిమాపక సిబ్బంది రమేష్ , కుమార్, వెంకట్రామిరెడ్డి, హరీష్, ప్రకాష్ , నవీన్ , కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మానవ హక్కుల కోసం పోరాడిన మహనీయుడు

## బిఆర్ అంబేద్కర్ : వెల్దండ వెంకటేష్



**జూబ్లీహిల్స్ ఏప్రిల్ 14 (నేటి మనదేశమ్ ప్రతినిధి)** సమానత్వం, సామాజిక న్యాయం, మానవ హక్కుల కోసం అహర్నిశలు పోరాడిన మహనీయుడు డాక్టర్ బాబాసాహేబ్ అంబేద్కర్ అని జూబ్లీహిల్స్ డివిజన్ మాజీ కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్ పేర్కొన్నారు. మంగళవారం భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్నడాక్టర్ బాబాసాహేబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా జూబ్లీహిల్స్ డివిజన్‌లో అయన విగ్రహానికి పులమల్లలు వేసి గణ నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ..సమానత్వం, సామాజిక న్యాయం, మానవ హక్కుల కోసం అహర్నిశలు పోరాడిన మహనీయుడు డాక్టర్ బాబాసాహేబ్ అంబేద్కర్ సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

## అంబేద్కర్ చౌరస్తాలో రహదారి భద్రతపై ప్రతిజ్ఞ



**నారాయణపేట ఏప్రిల్ 14(నేటి మన దేశమ్ ప్రతినిధి)** అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ చౌరస్తా లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమం లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక అరైవ్ అలివి కార్యక్రమంలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ డాక్టర్ వినీత్ సమక్షంలో రహదారి భద్రతా ప్రతిజ్ఞ చేయడం జరిగింది.రోడ్డు భద్రతా నియమాలను పాటించడం, ఇతరులకు తెలియజేయడం, తోటి రోడ్డు వినియోగదారులను గౌరవించడం, ప్రమాదాలను నివారించడం డిఫెన్స్ డ్రైవింగ్ చేయడం వంటి అంశాలపై ప్రతిజ్ఞ చేయబడింది.ప్రతి పౌరుడు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించి, రోడ్డు భద్రతకు సహకరించాలని కలెక్టర్, ఎస్పీ లు సూచించారు.

ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో రహదారి భద్రతపై అవగాహన పెంపొందించడమే ప్రధాన లక్ష్యమని తెలియజేశారు

**రహదారి భద్రతా ప్రతిజ్ఞ** నేను భారతదేశ పౌరుడిగా, మోటారు వాహనముల చట్టంలో పొందుపరిచిన రోడ్డు నియమ నిబంధనలను పాటిస్తానని, ఇతరులకు తెలియజేస్తానని, తోటి రోడ్డు వినియోగదారులను గౌరవిస్తానని, రోడ్డు ప్రమాదములు జరుగకుండా నా కర్తవ్యాలను శ్రద్ధతో, అంతఃకరణశుద్ధితో నిర్వహిస్తానని, రోడ్డుపై ప్రయాణించినపుడు ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘన గాని, ప్రేరేపించడం గాని లేకుండా ప్రజలందరూ మన రోడ్లపై సురక్షితంగా ప్రయాణం చేయడానికి సహకరిస్తానని దైవసాక్షిగా ప్రమాణం చేస్తున్నాను అని ప్రజలు, విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీఎస్పీ నల్లపు లింగయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ కొండ శ్వేత, సత్య యాదవ్, సీ ఐ శివ శంకర్, ఆర్ టీ ఓ మేఘా గాంధీ, ఎస్ఐ లు వెంకటేశ్వర్లు, పురుషోత్తం, కృష్ణ చైతన్య, పోలీసులు, విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కాకర్ల ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ కొండ శ్వేత సత్య యాదవ్



**నారాయణపేట ఏప్రిల్ 14 (నేటి మన దేశమ్ ప్రతినిధి)** అయ్యప్ప స్వామి జన్మదిన వేడుకల సందర్భంగా మంగళవారంఅఖిల బారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి మరియు కాకర్ల సురేష్ వెల్ఫేర్ ట్రస్ట్ జిల్లా అధ్యక్షులు కాకర్ల భీమయ్య ఆధ్వర్యంలో పాత బస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేసిన చలి వెంద్రాన్ని మున్సిపల్ చేర్ పర్సన్ కొండా శ్వేత సత్యయాదవ్ ప్రారంబించారు ఈసందర్బంగా ఆమె మాట్లాడుతు గత 18సంవత్సరాలనుండి చలివెంద్రాన్ని ఏర్పాటు చేసి వేసవి కాలంలో ప్రజల దాహర్తిని తీర్చడంతో కాకర్ల భీమయ్య సేవలు అభినంద నీయం అని సమాజంలో మనిషిగా జన్మించినందుకు సాటి మానవులకు తనవంతుగా సేవా చేసినప్పుడే పేరు ప్రఖ్యతులతో పాటు గుర్తింపు లభిస్తుందని వేసవి కాలంలో ప్రజల దాహర్తిని తీర్చేందుకు కాకర్ల బీమాయ్యాల స్వచ్చందంగా ముందుకు రావాలని అన్నారు ఈకార్యక్రమంలో రాష్ట్ర బిజెపి నాయకులు నాగు రావ్ నామజీ మున్సిపల్ వైస్ చే ర్మన్ మంజుల జి ఆర్ రెడ్డి కౌన్స లర్ కాకర్ల నారాయణమ్మ,గందే చంద్రకాంత్ ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు సరాఫ్ నాగరాజు ఉట్కూరు మాజీ సర్పంచ్ బాస్కర్ మాజీ మార్కెట్ కమిటీ చేర్మెన్ మోసట్ జ్యోతి రాజు బి అర్ యస్ పట్టణ అధ్యక్షులు విజయసాగర్ ప్రతాప్ రెడ్డి రాఘు వేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## చరిత్ర పూటల్లో శాశ్వత విజేత అంబేద్కర్.

### మణుగూరు ప్రజాభవన్ లో మండల అధ్యక్షుడు పీరినాకి నవీన్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతి వేడుకలు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: ఏప్రిల్ 14: పినపాక నియోజకవర్గం ( నేటి మన దేశమ్ ప్రతినిధి)**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం మణుగూరు ప్రజా భవన్ లో పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదేశాలను మణుగూరు మండల అధ్యక్షుడు పీరినాకి నవీన్ అధ్యక్షతన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది అనంతరం మహనీయుడి చిత్రపటంతో ప్రజా భవనం నుంచి డీజేతో అంబేద్కర్ విగ్రహం వరకు ఊరేగింపుగా వచ్చి మహనీయుడి విగ్రహానికి పూలమాల ఘన నివాళులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు పీరినాకి నవీన్ మాట్లాడుతూ...అవమానాలను ధిక్కరించిఅణగారిన వర్గాల ప్రజల కోసంఅంటరానితనానికి వ్యతిరేకంగా కూలనిర్మూలనకై మూతికి ముంతనడుముకి తాటాకు కట్టిఏలన చేసిన అగ్రవర్ణ భావజాలంపై ఎక్కుపెట్టిన బాణం వలే అక్షరాలపై పట్టును సాధించి దేశమే గర్వించదగ్గ మహోన్నతమైన వ్యక్తినిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన సంఘ సంస్కర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి నేడు.తరతరాల చీకటిని తరిమి వెలుతురై ఉదయించిన అఖండ అక్షర జ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్..స్వతంత్రంగా జీవించే అవకాశం ఉండీ..బానిస భావాలు కలిగిన వ్యక్తి కన్నా స్వతంత్రభావాలున్న బానిస వెయ్యి రెట్లు మేలు. - అంబేద్కర్." భారత దేశానికి..! కూల నిర్మూలనకై..! ఉద్యమ బాటలు వేసిన.. ధృవతార అంబేద్కర్...న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా, సామాజిక సంస్కర్తగా, రాజ్యాంగ నిర్మాతగా భారతీయుల గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోయే మహనీయుడు డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్.అంటరానితనాన్ని వ్యతిరేకిస్తూ.. దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు అంబేద్కర్.దేశంలో అన్ని మతాలు, తెగలు, దళితులు, గిరిజనులు, వెనుకబడిన కులాలు తదితర వర్గాలకు సమ న్యాయం జరిగేలా, వారి హక్కులకు భంగం వాటిల్లకుండా ఉండేందుకు, సర్వసత్తాక సౌర్వభౌమాధికారాన్ని దక్కించుకొనేందుకు వీలుగా రాజ్యంగాన్ని రూపొందించిన రూప శిల్పి అంబేద్కర్.భారత రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరునికి సమాన హక్కులు, అవకాశాలు, ఓటు హక్కు కల్పించిసామాజిక అసమానతలకై రిజర్వేషన్లు కల్పించి అంటరాని సమాజాన్ని రూపుమాపాలని కుల నిర్మూలనకై పరితపించిన యోధుడు అంబేద్కర్.సామాజిక సాంస్కృతిక పరివర్తన పోరాటాలకు స్ఫూర్తినిస్తూ మన ఆశయాలను వాస్తవ చరణాలుగా మార్చుకునే శక్తిని అందిస్తూ నిరంతర స్ఫూర్తి ప్రదాతగా నిలవడమే అంబేద్కర్ కు మనం ఇచ్చే నిజమైన నివాళి...!అంబేద్కర్ జయంతి సందర్భంగాసకల అసమానతలకు సమాది కట్టేందుకుభారత రాజ్యాంగం సక్రమంగా అమలు అయ్యే విధంగాభారత రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు ప్రతిజ్ఞ చేద్దాం.. అని మండల అధ్యక్షుడు పీరినాకి నవీన్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో చింతల కృష్ణ. రవి, నానాజీ గోల్డ్ రవి సీతయ్య గొల్లపల్లి నరేష్ కుమార్, చెరుకుపల్లి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు

## వైద్య శ్రీ హర్షితకు ఘన సన్మానం



**కామారెడ్డి,ఏప్రిల్ 14.(నేటి మనదేశమ్ ప్రతినిధి)** కామారెడ్డి అడ్వకేట్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు కామారెడ్డి జిల్లా కాచాపూర్ గ్రామానికి చెందిన న్యాయవాది, మాజీ అధ్యక్షులు లక్ష్మణ్ రావు కూతురు శ్రీ హర్షితను ఘనంగా సన్మానించారు. ఇంటర్మీడియట్ నారాయణ కాలేజీ లో ఎంపీసీ కోర్సులో మొదటి సంవత్సరం లో 470 మార్కులకు గాను 464 మార్కులు వచ్చి కాలేజీలోనే మొదటి స్థానంలో నిలిచింది. న్యాయవాదులందరూ అభినందించారు. రాబోవు రోజుల్లో మరి ఇంకా ఎన్నో విజయాలు సాధించి ఉన్నత శిఖరాలను అవరోధించాలని న్యాయవాదులు అన్నారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు బత్తుల నారాయణ,జగన్నాథం శంకర్ రెడ్డి,సూర్యప్రసాద్, మాజీ అధ్యక్షుడు అతిమాముల శ్రీధర్, మురళి, భార్గవ్, మాణిక్ రావు, లక్ష్మణరావు, విట్టల్ రావు తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ కు నివాళులు అర్పించిన టిపిసిసి సభ్యులు చిట్టెం.అభిజయ్ రెడ్డి



**నారాయణపేట ఏప్రిల్ 14(నేటి మన దేశమ్ ప్రతినిధి)** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని నారాయణపేట జిల్లా కేంద్రంలోని సివిఆర్ భవన్‌లో మరియు అంబేద్కర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో టిపిసిసి సభ్యులు చిట్టెం. అభిజయ్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా చిట్టెం.అభిజయ్ రెడ్డి మాట్లాడుతూ,డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించి ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించిన మహనీయుడని పేర్కొన్నారు.సమాజంలోని అణగారిన వర్గాల కోసం ఆయన చేసిన పోరాటం చిరస్మరణీయమని తెలిపారు.అంబేద్కర్ ఆలోచనలు నేటికీ ఎంతో స్ఫూర్తిదయాకమని, అంబేద్కర్ చూపిన సమానత్వం,సామాజిక న్యాయం వంటి విలువలు నేటి సమాజంలో స్థిరపడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు.యువత ఆయన చూపిన మార్గంలో నడిచి సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కేవలం ఒక వర్గానికి మాత్రమే చెందిన నాయకుడు కాదని,యావత్ భారతదేశానికి గర్వకారణమని పేర్కొన్నారు.ప్రపంచంలోనే అత్యుత్తమమైన రాజ్యాంగాన్ని మనకు అందించి, అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన వేసిన పునాది అపారమని తెలిపారు.అట్టడుగు వర్గాలకు రాజకీయ అధికారం దక్కాలన్న అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నో దళిత, వెనుకబడిన వర్గాల నాయకులను దేశ అత్యున్నత పదవుల్లో నిలబెట్టిందని తెలిపారు.ప్రస్తుతం రాజ్యాంగ విలువలు సవాళ్లను ఎదుర్కొంటున్న తరుణంలో,అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కాపాడుతూ దేశ సమగ్రతను రక్షించే బాధ్యత కాంగ్రెస్ పార్టీ భుజానికెత్తుకుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ శివారెడ్డి,వైస్ చైర్మన్ కోణంగేరి హన్మంతు,పట్టణ అధ్యక్షులు ఎండి.సలీం,అంబెడ్కర్ జాతర జిల్లా అధ్యక్షులు, మున్సిపల్ కౌన్సిలర్ యు.మహేష్,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కోట్ల. మధుసూదన్ రెడ్డి,సీనియర్ నాయకులు మనోహర్ గౌడ్,సరాఫ్ నాగరాజు,సతీష్ గౌడ్ బండి.శివరాం రెడ్డి,పళ్ళ అనిల్,ఆర్టివో బోర్డు జిల్లా డైరెక్టర్ పోషల్ రాజేష్,మార్కెట్ డైరెక్టర్ బోయ.శరణప్ప,మున్సిపల్ కౌన్సిలర్లు రాజేష్ ఘాట్,గొల్లరవి,కుర్వ మనోజ్,వెంకటేష్ గౌడ్,మసి పవన్, సిద్ధన్ లక్ష్మణ్,అఖిల్ రెడ్డి,మాజీద్ పాషా,అలెనూర్ వినోద్,బోయ రమేష్,మహిళా నాయకులు ఈశ్వరమ్మ,వెంకటేష్,న్యాయవాదులు రాజేశ్వర్ గౌడ్,శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫస్టియర్లో ప్రతిభ చాటిన మాజీ సర్పంచ్ రాములు నాయక్ కూతురు చరణ్య

### బైపీసీలో 440 కి గాను 332 మార్కులు

### వర్షం వ్యక్తం చేస్తున్న దేవుని గుట్ట తండా వాసులు



**షాద్ నగర్ ఏప్రిల్14 (నేటి మనదేశమ్):** ఇటీవల వెలువడిన ఇంటర్ ప్రథమ సంవత్సర ఫలితాల్లో దేవునిగుట్ట తండా మాజీ సర్పంచ్ రాముల నాయక్ యాదమ్మ కూతురు బైపిసి విభాగంలో 440 కి గాను 432 మార్కుల సాధించినట్లు తెలిపారు. హైదరాబాద్లోని హయత్ నగర్ లో ఉన్న శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో విద్యాభ్యసిస్తుందని, పట్టుదలతో తన కూతురు మంచి ర్యాంకు సాధించినందుకు తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తమ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రాములు కుమార్తె కేతావత్ చరణ్య 440 కి గాను 432 మార్కుల సాధించి గ్రామానికి మంచి పేరు తీసుకువచ్చారని గ్రామం చెందిన పలువురు తండావాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## అన్నదానం



**కోరుట్ల ఏప్రిల్ 14(నేటి మన దేశమ్ ప్రతినిధి):** భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతి సందర్భంగా జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద సీనియర్ జర్నలిస్ట్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు బలిజ రాజారెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అన్నదాన కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగారావు, రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు, మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్, వైస్ చైర్మన్ సాహిద్ ,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అన్నం లావణ్య అనిల్, విగ్రహ కమిటీ అధ్యక్షుడు ఉయ్యాల నరసయ్య, కార్యదర్శి చిట్యాల లచ్చయ్య, కోశాధికారి పసుల చిన్నయ్య, డివిజన్ అధ్యక్షుడు ఉయ్యాల శోభన్, పలువురు కౌన్సిలర్లు మాజీ కౌన్సిలర్లు అంబేద్కర్ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published and Owned by K.S. Rangasayi and published from # 5-5-426, M.J. Road, Hyderabad and Printed at SKYLINE PRESS, # D.No. 5-5-426, M.J. Road, Hyderabad - 500 001 . Ph: 24734846, 9701891645, E-mail: netimanadesam96@gmail.com